ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 12.10.2025 | సంపుటి :12 సంచిక : 82 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## 14న తెలంగాణ బంద్

- పిలుపునిచ్చిన బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య
- బీసీ సంఘాల మద్దతుతో నిర్వహిస్తామని వెల్లడి
- రాజకీయ పార్టీలు, కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి



హైదరాబాద్(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు

మిగతా 2లో..

## పసిడి పైపైకి..

- అంతకంతకూ పెరుగుతున్న బంగారం ధరలు
- అదే బాటలో వెండి కూడా..



2లో..

## బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు

# హైకోర్టు స్టేపై సుప్రీంలో సవాల్



## బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చితీరుతాం

- రాకుండా బీజేపీ,బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బనకచర్ల జీవోలు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

12లో..

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

- ఈ మేరకు పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి
- రేపు ధర్మాసనాన్ని ఆశ్రయించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం






హైదరాబాద్(జనంసాక్షి):బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కి వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్‌తో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అభిషేక్ మను సింగ్వి తో పాటు సిద్ధార్థ దవే.. రిజర్వేషన్ల పై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్ లతో వాదనలు వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు

మిగతా 2లో..

## తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్



- నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్(జనంసాక్షి):టీస్క్వేర్‌నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మిగతా 2లో..

## ఐపీఎస్ అధికారి ఆత్మహత్య కులదురహంకారానికి నిదర్శనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

2లో..

## న్యాయనిపుణుల సలహాతో స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు

- హైకోర్టు స్టే నేపథ్యంలో ఎస్ఈసీ చర్యలు




హైదరాబాద్(జనంసాక్షి):స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు ఇటీవల స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేదని ఉత్తర్వుల్లో ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జీవో 9, 41పై మాత్రమే మధ్యంతర స్టే

మిగతా 2లో..

## 16న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం

- నీటిపారుదల ప్రాజెక్టులు, బీసీ రిజర్వేషన్లు, పలు అంశాలపై చర్చించే అవకాశం
- నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్ర మంత్రిమండలి ఈనెల 16న సమావేశంకానుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్వహించాలని గతంలో కేబినెట్ నిర్ణయించింది. అయితే వరదలు, బీసీ రిజర్వేషన్ల హడావిడి తదితర కారణాలతో కొంతకాలంగా ఈ సమావేశాలు జరగలేదు. కాగా ఈనెల 16న కేబినెట్ సమావేశం జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ప్రారంభించడంపై చర్చించే అవకాశం ఉంది. దీనితో పాటు వివిధ ప్రాజెక్టుల అంచనాలు పెంచడం, మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులు, తమ్మిడిహట్టి వద్ద నిర్మాణం, సమ్మక్క-సారక్క ఆనకట్ట, దేవాదుల ఆరో ప్యాకేజీ వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. కేబినెట్‌కు సమర్పించే

మిగతా 2లో..

## హనీ ట్రాప్..

## భారత సైనిక రహస్యాలు పాక్‌కు చేరవేసిన మంగత్ సింగ్



రాజస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ ఏజెంట్ అరెస్టు..

జైపూర్(జనంసాక్షి):వలపు వలలో పడి రాజస్థాన్‌కు చెందిన మంగత్ సింగ్ అనే వ్యక్తి పాక్ మహిళకు భారత రక్షణశాఖ రహస్యాలను చేరవేశాడు. చివరికి రాజస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులకు చిక్కి జైలుపాలయ్యాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పాకిస్థాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలతో రాజస్థాన్ ఇంటెలిజెన్స్ శుక్రవారం అల్వార్‌కు చెందిన మంగత్ సింగ్‌ని అరెస్టు చేసింది. రెండేళ్ల క్రితం సోషల్ మీడియాలో పాక్‌కు చెందిన ఇషాశర్మతో

మిగతా 2లో..



## కాళేశ్వరం కూలిన సంగతేంది?

ప్రాజెక్టు అందుబాటులో లేకున్నా రికార్డుస్థాయిలో ధాన్యం ఉత్పత్తి

- హరీశ్ అబద్దాల ప్రచారంమానుకోవాలి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం: మంత్రి ఉత్తమ్

హనుమకొండ(జనంసాక్షి):తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ

మిగతా 2లో..


## బనకచర్లతో ప్రమాదం

ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఇక ఎడారే

కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా పట్టని సీఎం : హరీశ్

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడనుకున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం

మిగతా 2లో..



## మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తి హర్షనీయం



ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉంది: కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి):వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ

మిగతా 2లో..

'గో బ్యాక్ టు ఇండియా' వేధింపులు..

## ఐర్లాండ్‌లో భారతీయ యువతిపై జాత్యాహంకార దాడి



డబ్లిన్(జనంసాక్షి):ఐర్లాండ్‌రాజధాని డబ్లిన్ ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ఒక భారతీయ మహిళపై జాత్యహంకార దాడి సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది.ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న "గో బ్యాక్ టు ఇండియా" వేధింపులు, జాతి వివక్షకు అద్దం పట్టిన ఈ ఘటన సంచలనంగా మారింది.అక్టోబర్ 8న జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది.ఐర్లాండ్ రాజధాని

మిగతా 2లో..

## తమిళనాడు నిర్లక్ష్యం వల్లే..

## దగ్గు మందు మరణాలు

- కేంద్ర ప్రభుత్వవర్గాల గుర్తింపు
- ఆ దగ్గు మందు మా దగ్గరకు రాలేదు
- స్పష్టం చేసిన అమెరికా ఎఫ్‌డీఏ



న్యూఢిల్లీ(జనంసాక్షి):రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోక పోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని పేర్కొన్నాయి. దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని

మిగతా 2లో..

## దిగుమతులు కాదు.. ఎగుమతి చేసేలా పండించాలి

- రైతులు వాణిజ్య పంటలకు ప్రాధాన్యమివ్వాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే..

మిగతా 2లో..

అడవి పందుల సమస్య ఉందా?..

## అయితే వాటిని చంపి తినండి

బాధితులకు కేరళ మంత్రి ఉచిత సలహా

తిరువనంతపురం(జనంసాక్షి):అడవి పందులు దాడులు చేస్తే వాటిని కాల్చుకుని తినండి. ఇక సమస్యే ఉండదని కేరళ మంత్రి ప్రజలకు ఉచిత సలహా పడేశారు. తమ సమస్యను పరిష్కారించాలని కోరుతూ వచ్చిన ప్రజలకు కేరళ మంత్రి ఇచ్చిన సూచనతో వారు కంగుతిన్నారు. శనివారం పాలమేల్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఓ కార్యక్రమానికి కేరళ వ్యవసాయ మంత్రి

మిగతా 9లో..

## అట్టుడుకుతున్న పాకిస్తాన్

మిలిటెంట్ గ్రూప్ మిలియన్ మార్చ్ ఉద్రిక్తం

లాహోర్ అల్లర్లలో 11 మంది మృతి

9లో..

## అన్నంతపని చేసిన ట్రంప్

జిన్‌పింగ్‌పై ఆగ్రహంతో చైనాపై 100 % సుంకాలు



వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం చైనాపై అదనంగా 100 శాతం సుంకాన్ని ప్రకటించారు. జిన్‌పింగ్‌తో శిఖరాగ్ర సమావేశాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు. త్వరలో దక్షిణ కొరియా పర్యటనలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ కానున్న తరుణంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు ఖనిజాల ఎగుమతులపై చైనా పలు ఆంక్షలు విధించడంపై ట్రంప్ మండిపడ్డారు. ఇటువంటి సమయంలో జిన్‌పింగ్‌తో భేటీకి తగిన కారణం కనిపించడం లేదని పేర్కొన్నారు. దీనికి ప్రతిచర్యగా చైనా ఉత్పత్తులపై మళ్లీ భారీగా సుంకాలు తప్పవని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.'చైనాలో విచిత్రమైన విషయాలు చోటుచేసుకుంటున్నాయి. అరుదైన ఖనిజాలపై పలు ఆంక్షలు విధించాలనుకుంటున్నారు. దీనిపై ప్రపంచం మొత్తానికి లేఖలు పంపుతున్నారు. అందరికీ శత్రువులుగా మారుతున్నారు. చైనాతో తాము కొంతకాలంగా తాము మంచి సంబంధాలే కొనసాగించినప్పటికీ.. ఇటీవలి కాలంలో వారి చర్యలు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. అందుకే దక్షిణ కొరియా పర్యటనలో జిన్‌పింగ్‌తో సమావేశం కావడానికి కారణాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలోనే అమెరికా దిగుమతి చేసుకునే చైనా ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధించాలనుకుంటున్నాం' అంటూ అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా

మిగతా 9లో..

# భారత సైనిక రహస్యాలు పాక్‌కు చేరవేసిన మంగత్ సింగ్

మంగత్ సింగ్‌కు పరిచయం ఏర్పడింది. దీంతో ఆమె కోసం సైన్యం, రక్షణ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించి తెలియజేసేవాడు. అల్వార్ కంటోన్మెంట్ ఏరియా, ఇతర రక్షణరంగ వ్యూహాత్మక కేంద్రాలపై పాక్‌కు అతడు సమాచారం ఇచ్చినట్లు దర్యాప్తులో గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. దీనిపై సెంట్రల్ ఎంక్వైరీసెంటర్‌లో వివిధ నిఘాసంస్థలు విచారణ జరుపుతున్నాయన్నారు. ఇదేవిధంగా మంగళవారం రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు చెందిన మహేంద్ర ప్రసాద్ అనే వ్యక్తిని సీఐడీ (భద్రత) నిఘా విభాగం అరెస్టు చేసింది. చందన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లోని డీఆర్‌డీఓ గెస్ట్ హౌస్ మేనేజర్‌గా పనిచేసే మహేంద్ర పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ (ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్) కోసం గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పాక్‌కు గూఢచర్యం చేసేవారు దేశంలో ఏ మూలన ఉన్నా.. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి నిఘా సంస్థలు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నాయని సీఐడీ అధికారులు పేర్కొన్నారు.

# అఫ్గాన్ మంత్రి మీడియా సమావేశం వివాదాస్పదం

- మహిళా జర్నలిస్టులకు అందని ఆహ్వానం
- తమకు సంబంధం లేదన్న కేంద్రం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అఫ్ఘానిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ముత్తకీ పాల్గొన్న ప్రెస్ మీట్‌కు మహిళా జర్న లిస్టులను అనుమతించకపోవ డంపై వివాదం రేగుతోంది. ఈ వివాదంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ పత్రికాసమావేశం నిర్వహణలో తమ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేసింది. పత్రికా సమావేశానికి సంబంధించి అహ్వానాలు ముంబైలోని అఫ్ఘాన్ కాన్సుల్ జనరల్‌లో గల కొందరు ఎంపిక చేసిన జర్నలిస్టులకు అందాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఎంబసీ పరిసరాలు భారత ప్రభుత్వ పరిధిలోకి రావని కూడా స్పష్టం చేసింది. అఫ్ఘాన్ మంత్రి ప్రెస్ మీట్‌లో మహిళా జర్నలిస్టులు ఎవరూ కానరాలేదు. పత్రికా సమావేశానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు మహిళలను కూడా అడ్డుకున్నట్టు వార్తలు వచ్చాయి. దీంతో, సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా జర్నలిస్టులందరూ గౌరవప్రదమైన డ్రెస్ కోడ్‌నే అనుసరించినా వివక్ష ఎందుకని కొందరు నెట్టింట ప్రశ్నించారు. తాలిబాన్‌ల పాలనలో అఫ్ఘాన్ మహిళలు తీవ్ర అణచివేత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగంలో మహిళలపై అక్కడ తీవ్ర ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలు సంక్షోభస్థాయికి చేరుకున్నాయని పేర్కొంది.

# ఐర్లాండ్‌లో భారతీయ యువతిపై జాత్యాహంకార దాడి

డబ్లిన్‌లో బాధితురాలు స్వాతి వర్మ మొత్తం సంఘటనవీడియోనుసోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. తనకెదురైన చేదు అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న స్వాతి ఈఘటన తనను చాలా బాధపెట్టిందని, వ్యక్తిగతం ఇది కలవర పెట్టిందని విచారం వ్యక్తం చేసింది. జిమ్ నుంచి ఇంటికి నడిచి వెడుతుండగా గుర్తు తెలియని మహిళ జాత్యహంకార వ్యాఖ్యలు చేసిందనీ, ఆధునిక సమాజంలో కూడా వలసదారులు వివక్ష, తిరస్కరణను ఎదుర్కొం టున్నారని ఈ వీడియోలో స్వాతి ఆవేదన వ్యక్తం చేసింది.సాయంత్రం 9 గంటల ప్రాంతంలో, తాను జిమ్ సెషన్ తర్వాత ఇంటికి వెళుతుండగా, నేను నివసించే ప్రదేశానికి కొన్ని అడుగుల దూరంలో, రోడ్డు అవతలి వైపున డబ్లిన్ సిటీ యూనివర్సిటీ బ్యాడ్జ్ ధరించినఉన్న ఒక మహిళ ఈమెను సమీపించింది. 'నువ్వు ఐర్లాండ్‌కు ఎందుకు వచ్చావు? ఇక్కడ ఏం చేస్తున్నావు? నువ్వు ఇండియా తిరిగి వెళ్లిపో" అంటూ నానా యాగీ చేసింది.అంతేకాదు "నీకు వర్క్ వీసా ఉందా?" సొంత ఇల్లు ఉందా? అంటూ నోటికొచ్చినట్టు మాట్లాడింది. అయితే తాను ఇక్కడ ఉచితంగా ఉండటం లేదనీ, టాక్స్‌లు కడుతూ ఇక్కడి దేశ ఆర్థిక వ్యవస్థకు తన వంతు సహకారం అందిస్తున్నాను అంటూ గట్టిగానే బదులిచ్చింది. అయినా సరే వెంటనే ఇండియాకు తిరిగి వెళ్లిపో అంటూ రెచ్చిపోయింది. ఈ సంఘటనతో ఆశ్చర్యపోయానని భయంగా ఉందని, అసలేందో జరిగిందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని స్వాతి పోస్ట్ చేసింది.అయితే జాత్యహం కారం, బెదిరింపు , ద్వేషం ఇప్పటికీ మన వీధుల్లో స్వేచ్ఛగా సంచరిస్తున్నా యి. అందుకే తనలా ఎవరికీ జరగకూడదనే ఉద్దేశంతో దీన్ని రికార్డ్ చేసి, మీతో షేర్ చేసుకుంటున్నాని తెలిపింది. బహుశా ఆమె ఆమె మానసిక ఆరో గ్యం సరిగ్గా ఉన్నట్టు లేదు. దయచేసి ఎవరైనా ఆమెకు హెల్ప్ చేయండి. అం దుకే సం దీన్ని ఇక్కడ పోస్ట్ చేస్తున్నాను అని కూడా వివరించింది. ఈ వీడి యో వైరల్‌గా మారింది. స్వాతి ధైర్యాన్ని మెచ్చుకుంటూనే, జాగ్రత్తగా ఉండమని సూచించారు.

### బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు..

# హైకోర్టు స్టేపై సుప్రీంలో సవాల్



కోసం సుప్రీం కోర్టుకు వెళ్లాలని నిర్ణయిచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా మందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రలు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్



హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ట్ఫీ ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

# ఐపీఎస్ అధికారి ఆత్మహత్య కులదురహంకారానికి నిదర్శనం

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్ర్భాంతి

**హైదరాబాద్(జనంసాక్షి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. అణచివేతకు గురైన వర్గాల పట్ల చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. అణగారిన వర్గాలపై ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇది ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఘటనపై దేశంతోపాటు ప్రజలంతా ఆలోచించాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# 14న తెలంగాణ బంద్

మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# న్యాయనిపుణుల సలహాతో స్థానిక ఎన్నికలపై ముందుకు..

ఇచ్చినట్లు పేర్కొంది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ క్రమంలో న్యాయ నిపుణులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) చర్చలు చేపట్టింది. వారి సూచన మేరకు తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

# 16న రాష్ట్ర మంత్రిమండలి సమావేశం

అవకాశాలపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో చర్చించారు. గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం, టీ-ఫైబర్ విస్తరణ, మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీకి సంబంధించిన అంశాలు మంత్రివర్గ భేటీలో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తి హర్షనీయం

హయాంలో 2023లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభమైతే.. వరంగల్ ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని వివరించారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో టెక్స్‌టైల్ పార్కును స్థాపించినట్లు కేటీఆర్ చెప్పారు.

# బనకచర్లతో ప్రమాదం

బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

# పసిడి పైపైకి..

### మరింత పెరిగిన బంగారం ధరలు
### అదే బాటలో వెండి కూడా..

**హైదరాబాద్(జనంసాక్షి):**బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 24, 260కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 13, 900కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 24, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 14, 050కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా పరుగులు తీస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే ఈ రోజు కిలో వెండి ఏకంగా 3000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది. ఈ ఏడాది చివరి నాటికి కిలో వెండి ధర రెండు లక్షల రూపాయలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సిల్వర్ వేగం చూస్తుంటే అంత సమయం పట్టేలా కనిపించడం లేదు



# కాళేశ్వరం కూలిన సంగతేంది?

హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద తట్టెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# తమిళనాడు నిర్లక్ష్యం వల్లే..

ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయలేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం డైఇథైలిన్ ÷-లగైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూరితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం. ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి. ఆ ఫార్మా సంస్థలో ఏ ప్రభుత్వ ఏజెన్సీ ఆడిట్ నిర్వహించ లేదని తెలుస్తోంది. అలాగే ఔషధ తయారీ సంస్థగా ఈ కంపెనీ కేంద్ర పోర్టల్‌లో రిజిస్టర్ కాలేదని గుర్తించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చే గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాక్టీస్ సర్టిఫికేట్ లేకుండానే దశాబ్దాల పాటు ఫార్మా సంస్థ నడిచేందుకు తమిళనాడు ప్రభుత్వం అనుమతివ్వడాన్ని దర్యాప్తు సంస్థ ప్రశ్నించింది. విచారణలో భాగంగా కేంద్ర బృందానికి రాష్ట్ర అధికారులు సహకరించడం లేదని, ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించింది. కాగా, డ్రగ్స్ తయారీ యూనిట్లను తనిఖీ చేయడంలో కేంద్రం విఫలమైందని ఇప్పటికే తమిళనాడు విమర్శించింది. ఈ అంశంపై తమిళనాడు ఆరోగ్యశాఖ మంత్రి సుబ్రమణియన్ మాట్లాడుతూ.. మరింత హాని జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని చెప్పారు. ఇక, కంపెనీ యజమానిని రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

### ఆ దగ్గు మందు మా దగ్గరకు రాలేదు

**వాషింగ్టన్(జనంసాక్షి):**భారతదేశంలో పలువురు చిన్నారుల మరణాలకు కారణమైన దగ్గు సిరప్ అమెరికాకు రాలేదని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ధృవీకరించింది.భారత్‌లో ఒక దగ్గు మందు కారణంగా పలువురు చిన్నారులు మరణించినట్లు వస్తున్న ఆరోపణల గురించి తమకు తెలిసిందని అమెరికా పేర్కొంది. ఈ ఉత్పత్తులు భారతదేశం నుండి మరే ఇతర దేశానికి ఎగుమతి కాలేదని ఎఫ్‌డీఏ పేర్కొంది. విషపూరిత మందులు అమెరికాలో ప్రవేశించకుండా చూసే విషయంలో తాము అప్రమత్తంగా ఉన్నామని ఎఫ్‌డీఏ పేర్కొంది. అలాగే అమెరికా మార్కెట్ చేస్తున్న మందులు సురక్షితంగా, అత్యున్నత నాణ్యతతో ఉండేలా నిర్ధారించుకోవాలని తయారీదారులను ఎఫ్‌డీఏ కోరింది. భారతదేశంలో విక్రయిస్తున్న కొన్ని రకాల దగ్గు, జలుబు మందులలో విషపూరితమైన డైథిలిన్ గ్లైకాల్, ఇథిలిన్ గ్లైకాల్ ఉందనే వార్తల నివేదికల గురించి తమకు తెలిసిందని యూఎస్ ఎఫ్‌డీఏ తెలిపింది. మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో 14 మంది చిన్నారుల మరణానికి కారణమైన దగ్గు మందులపై చర్చించేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఆరోగ్యశాఖ అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఈ తరహా దగ్గు మందుల నియంత్రణ చర్యలను బలోపేతం చేయడం, దేశంలో ఔషధ ఉత్పత్తుల భద్రత, నాణ్యతను నిర్ధారించడంపై చర్చించారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారాలో 14 మంది చిన్నారులు కోల్డ్‌రిఫ్ దగ్గు సిరప్ తీసుకున్న తర్వాత మూత్రపిండాల వైఫల్యం కారణంగా మరణించారు. ఔషధ నమూనాలలో 48.6 శాతం డైథిలిన్ గ్లైకాల్ ఉందని, ఇది అత్యంత విషపూరిత పదార్థమని అధికారులు తెలిపారు.

# దిగుమతులు కాదు.. ఎగుమతి చేసేలా పండించాలి

తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నాడు జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, దేశం లోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. దీంతో ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### సీఎం రేవంత్‌రెడ్డికి చిన్నారెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్(జనంసాక్షి):**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి.. సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. "రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి" అని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు.

# టీ జంక్షన్ సమీపంలో మహిళపై దారుణం

- చెట్టుకు కట్టేసి లైంగికదాడి
- అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తరలింపు
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మెదక్ డీఎస్పీ, రూరల్ సీఐ



**కొల్చారం (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి శివారులో శనివారం ఘోర సంఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఓ మహిళను చెట్టుకు కట్టేసి అత్యాచారానికి పాల్పడిన ఘటన స్థానికులను కలవరపరిచింది. గ్రామస్తులు, కొల్చారం పోలీసుల సమాచారం ప్రకారం ౹ మెదక్ మండలం జానకంపల్లి పంచాయతీ పరిధిలోని సంగాయిగూడ తండాకు చెందిన గిరిజన మహిళ శనివారం మధ్యాహ్నం పొత్తంశెట్టిపల్లి టీ జంక్షన్ నుండి ఏడుపాయల దిశగా వెళ్తుండగా ఈ దారుణానికి గురైంది. టీ జంక్షన్ వద్ద గాలి అనిల్‌కుమార్‌కు చెందిన ఖాళీ స్థలం వెనుక చెట్లకు కట్టేసి దుండగులు అత్యాచారం చేసి అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. విషయం తెలిసిన వెంటనే కొల్చారం ఎస్ఐ మహ్మద్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో ఉన్న బాధిత మహిళను మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జ్, కొల్చారం ఎస్ఐ మహ్మద్ మోహినుద్దీన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆధారాలను సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దుండగుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు

- ధన్ ధాన్య కృషి యోజన అమలు
- కరీంనగర్ డెయిరీకి కేంద్రం నుండి అన్నివిధాలా సహకారం
- రూ.90.70 కోట్లతో ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని తెలిపారు. దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభ పరిణామమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42 వేల కోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. దీంతోపాటు ప్రధానమంత్రి ధన ధాన్య క్రుషి యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్ వద్ద వీక్షించారు. అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్ధిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. "దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీంను అమలు చేయడం ఆనందంగా ఉంది. తెలంగాణలో 4 జిల్లాల్లో(గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూలు, జనగాం) నేటి నుండి అమలు ఏటా 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు చేస్తమని" చెప్పారు. 600 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు ప్రభుత్వంలోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని, కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని, మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందించేలా చూడాలని కోరారు.

# బహిర్భూమికి వెళ్లి.. బావిలో పడి..

**ఇద్దరు చిన్నారులు మృతి**



**కొత్తగూడ అక్టోబర్ 11 (జనంసాక్షి) :** మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య-స్వాతి దంపతుల కుమారుడు రితిక్(10), నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్(09) అమ్మమ్మ ఇంటికి రావడం జరిగింది.కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు.వీరు ఇద్దరు చిన్నారులు ఇంటివద్ద ఉన్నారు. ఇంటికి దగ్గరలో ఉన్న వ్యవసాయబావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవ శాత్తు బావిలో పడి మృతి చెందారు.బావి వద్ద చెప్పులు, బట్టలు ఉండడంతో పోలీస్ లకు సమాచారం అందిన వెంటనే స్థానిక ఎస్సై రాజ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహాయం తో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. గజ ఈత వ్యక్తుల సహాయంతో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది.ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# ఇసుక రవాణా విషయంలో ఫారెస్ట్, ట్రాక్టర్ యాజమాన్ల మధ్య ఘర్షణ

- పోలీస్ స్టేషన్‌కు ట్రాక్టర్ల తరలింపు
- జాడ లేని మైనింగ్ శాఖ అధికారులు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (జనంసాక్షి) :** ఇసుక రవాణా విషయంలో ఫారెస్ట్, ట్రాక్టర్ యజమానుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇసుక తన పరిధిలో నుంచి అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆటో శాఖ అధికారులు ట్రాక్టర్లను ఆడుకున్నారు. దీంతో ట్రాక్టర్ యజమానులు అధికారుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒక దశలో ఇరువార్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కొత్త సార్సాల గ్రామ శివారులో గల వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి బాబు పాటేకర్ ఆధ్వర్యంలో అటల్ శాఖ సిబ్బంది ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఘర్షణ చోటు చేసుకోవడంతో ఇస్గం పోలీసులు అక్కడి చేరుకొని , ఇరువర్గాలను శాంతింపజేసి ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ఎఫ్ ఆర్ ఓ అనిల్ కుమార్ రావడంతో 6 ఇసుక ట్రాక్టర్లను డివిజన్ అటవీశాఖ కార్యానికి తరలించారు. కాగజ్ నగర్ డివిజన్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ మైనింగ్ శాఖ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. అసలు జిల్లాలో మైనింగ్ శాఖ అధికారులు ఉన్నారా..? లేరా..? అన్న సందేహం జనాల్లో కలుగుతుంది. అడపా.. దడపా పోలీస్, రెవెన్యూ అధికారులు మాత్రమే ఒకటి రెండు ఇసుక అక్రమ చేస్తున్న ట్రాక్టర్ లను పట్టుకొని జరిమానాలు విధిస్తున్నారు. మరి ఇప్పటికైనా సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటే ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ఇలాంటి గొడవలు, ఘర్షణలకు తావు ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఉప ముఖ్యమంత్రిని కలిసిన నవీన్ యాదవ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు ఉప ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగరవేయాలని ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

# తనపై కేసుల చిట్టా బయటపెట్టిన రాజాసింగ్

- ఎందుకు కేసులు పెట్టారో చెప్పాలని డిజిపికి లేఖ

**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లో తన మీద పోలీసులు నమోదు చేసిన కేసుల వివరాలను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బయటపెట్టారు. అక్రమ కేసు లను నమోదు చేయడానికి గల కారణం ఏంటో చెప్పాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఓ హిందూ సభలో తాను మాట్లాడిన మాట లను పోలీసులు వక్రీకరించి కేసు నమోదు చేసారని ఫిర్యాదు చేశారు. హైదాబాద్ సిటీకి సంబంధం లేకుండా కేసు ఎలా పెడతారని లేఖలో ప్రశ్నించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ ఫిర్యాదుపై రాష్ట్ర పోలీసులు తీసుకునే యాక్షన్‌పై ఉత్కంఠ నెలకొంది. రాజాసిం గ్‌పై నమోదైన పోలీస్ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్, కాలా పత్తర్, నాంపల్లి, శాలిబండ, సంతోష్ నగర్, భవానీ నగర్, కామా టిపుర, హబీబ్ నగర్, అంబర్‌పేట్, బోర బొండ, హుస్సేనీ ఆలం, మాదన్న పేట, గోల్కొండ, ఫలక్‌నుమా, అత్తాపూర్, కుల్సుంపుర, పహాడీ షరీఫ్, నాంపల్లి, గుడి మల్కాపూర్, బేగంపేట, తలాబ్ కట్ట, బేగం బజార్, చంద్రాయణగుట్ట, మదన పేట పోలీస్ స్టేషన్ 2వ ఫిర్యాదు, బస్వక ళ్యాణ్ కర్ణాటక పోలీస్ స్టేషన్, మలక్‌పేట, తాండూర్, బీదర్ కర్ణాటక, ముషీరాబాద్, బంజారాహిల్స్, బహదూర్‌పుర.. ఇలా మొత్తం 31 పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

# కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ)ను కట్టుదిట్టంగా ఎన్నికల అధికారులు అమలు చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆస్తులపై 1431, వ్యక్తిగత ఆస్తులపై ఉన్న 745 మొత్తం 2,176 రాజకీయ పార్టీల ప్రచార పోస్టర్స్, వాల్ రైటింగ్, బ్యానర్స్ ఎన్నికల అధికారులు తొలగించారు. ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలపై ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు.

# హైకోర్టు స్టేపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

- అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాల సంయుక్త సమావేశంలో జాజుల, కోదండరాం, విహెచ్ వెల్లడి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ రాష్ట్రంలో జరిగే బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి అఖిలపక్షం జై కొట్టింది. హైకోర్టు ఇచ్చిన స్టే పై సుప్రీంకోర్టుకు వెళ్లాలని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని అఖిలపక్షంతో సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించవద్దని అఖిలపక్ష సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. హైదరాబాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కళింగ భవన్ లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే పరిష్కార మార్గాలు భవిష్యత్ కార్యాచరణ పై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో వి.హనుమంతరావు, అద్దంకి దయాకర్, ఈరావత్ అనిల్ (కాంగ్రెస్), కోదండరాం (టీజేఎస్), నెల్లికంటి సత్యం (ఎమ్మెల్సీ సిపిఐ), ఆనంద్ కుమార్ గౌడ్ (బిజెపి), బండారు రవి కుమార్ (సిపిఎం), గోవర్ధన్ (సిపిఐ ఎంఎల్) హాజరయ్యారు.

ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ 50 శాతం అనేది రాజ్యాంగం లో లేదు కోర్టులు కూడా చెప్పలేదని, ప్రత్యేక పరిస్థితుల్లో 50 శాతం దాటవచ్చని కోర్టులు కూడా చెప్పాయని, లీగల్ పోరాటం కొనసాగాలని, కార్యాచరణ కూడా రెడీ చేయాలని తెలిపారు. బీసీ ల్లో అన్ని రంగాల్లో అసమానతలు ఉన్నాయని, రిజర్వేషన్లు ప్రయత్నం నిరంతరం కొనసాగించాలని, అవకాశవాదం పక్కన పెట్టాలని అన్ని పార్టీ లను కోరాలని సూచించారు.

జాజుల మాట్లాడుతూ బీసీ ల సమస్య తప్ప చాలా సమస్యలు ను బీసీ ప్రధాని పరిష్కారం చేశారని, ప్రధాని అపాయింట్ మెంట్ ఇప్పించేందుకు ఎంపీ లక్ష్మణ్ చొరవ తీసుకోవాలని కోరారు. సీఎంతో అన్ని పార్టీ లు బీసీ సంఘాలు వచ్చి కలుస్తాయని, బీసీ సమాజం రోడ్ల మీద కు వస్తే పరిస్థితి వేరే ఉంటుందని, కులాల వారిగా విడిపోతే రాష్ట్రంలో చాలా సమస్యలు వస్తాయని, వెంటనే అల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ఇపుడు పోరాటం చేయాల్సిన టైం వచ్చిందన్నారు. కోర్టులో కేస్ లు వేసిన వ్యక్తులు చాలా చిన్న వాళ్ళు అని, ఓసీ, ఎస్సి ఎస్టి లు కూడా బీసీ రిజర్వేషన్లు కు మద్దతు పలికారని, జెఏసి ఏర్పాటు చేయాలని, ఐక్యం గా బంద్ చేయాలి, బంద్ పై ఎకపక్ష నిర్ణయాలు వద్దని, ఎంబిసి లకు ఇప్పటికి గుర్తింపు లేదని తెలిపారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 11(జనంసాక్షి) :** నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్ఎస్ తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై వెంటనే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు విషయంలో హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన నిర్వహించి, శాసనసభలో ఏకగ్రీవంగా బిల్లును రూపొందించి కేంద్రానికి పంపిస్తే, ఆరు నెలలైనా రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, గతంలో కొన్ని తీర్పులలో సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం రాష్ట్రపతి అయినా సరే మూడు నెలల్లోగా తేల్చాలి, లేదా వెనక్కి పంపించాలని, కానీ ఇది జరగలేదని పేర్కొన్నారు. మూడు నెలలు పూర్తయినందున చట్టంగా తీసుకోవచ్చని సుప్రీంకోర్టు చెప్పినందున 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసుకునే అవకాశం ఉందని, అలా సాధ్యం కాకపోతే, మొత్తం బీసీల రిజర్వేషన్స్ మీద కేంద్ర ప్రభుత్వంతో పోరాడి బిల్లును అమలు చేసే విధంగా 9వ షెడ్యూల్లో చేర్చే విధంగా పోరాటం సాగించాలని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా చేయాల్సిన ప్రయత్నం చేస్తూనే, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాధించడం కోసం ఉద్యమాన్ని కొనసాగించాలని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని రూపొందించాలని, అఖిలపక్షం తీసుకున్న ఉద్యమానికి సీపీఎం పూర్తిగా మద్దతిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎంపీలు, ఇద్దరు మంత్రులు, మరికొందరు ఎమ్మెల్యేలు ఉన్నారు. వీళ్ళందరూ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్‌కు అనుకూలంగా మాట్లాడుతూ, కేంద్రంలో మాత్రం వ్యతిరేకంగా ఉంటున్నదని, కేంద్రంమీద మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయించాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, ఆ పార్టీ ఎంపీలు, మంత్రుల మీద ఉందని, అమలు జరగకపోతే వారే బాధ్యత వహించి రాజీనామాలు చేయాలని, బీజేపీ మనువాద పార్టీ, రిజర్వేషన్లకు వ్యతిరేకమైన పార్టీ. బీజేపీ ఇదే వైఖరి కొనసాగిస్తే రాష్ట్రంలో జూబ్లిహిల్స్, స్థానిక సంస్థల ఎన్నికలే కాదు, ఏ ఎన్నికలు జరిగినా బీజేపీకి ఓట్లు వేయకుండా సామాజిక తరగతులన్ని తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

# నాగటి నారాయణ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి




**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 11(జనం సాక్షి):** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఎస్ టి ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు కామ్రేడ్ నాగటి నారాయణ తృతీయ వర్ధంతిని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల నాయకులు కార్యకర్తలు సభ్యులు నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం పెద్ద వీరవల్లి గ్రామంలో ఒక నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి రాష్ట్ర జాతీయ నాయకులుగా ఎదిగి ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల పరిష్కారంలో అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో హక్కులను సాధించి పెట్టిన మహానాయకుడు నాగటి నారాయణ అని అన్నారు. నిరంకుశ నియంతృత్వ పరిపాలకులను అధికారులను ఎదిరించిన దిక్కారస్వరం వారి గుండెల్లో గుగులు పుట్టించి నిద్రపోయినా సాహసి పోరాట ఉద్యమ కారుడు నాగటి నారాయణ అని అన్నారు. ఆశ్రమ గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరి పిల్లలకు నాసిరకం భోజనం పెడుతున్న అధికారులను ఎదిరించినందుకు గుండాల దండకారణ్యాలకు బదిలీ చేస్తే దానిని ఎదిరించి బదిలీని రద్దు చేయించి పేద పిల్లలకు రుచికరమైన పౌష్టికరమైన ఆహారాన్ని అందించడానికి ప్రారంభమైన తన పోరాట జీవితం రాష్ట్ర జాతీయ నాయకులుగా ఎదగడానికి తోడ్పడిందన్నారు. 2012 సెప్టెంబర్ 6 నుండి 13 వరకు చావు నోట్లో తలపెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉపాధ్యాయుల వెట్టి చాకిరీ అయిన అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసేవరకు పోరాడని అన్నారు. ఐక్య ఉద్యమాలు నిర్మించి సార్వత్రిక సమ్మె చేసి నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించడంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. తొమ్మిదవ పిఆర్సి లో ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన వేతనాలు ఉండాలని పిఆర్సి కమిటీకి సిఫార్సు చేసి రెండు మూడు స్టేజీలు ముందుకు జరిపి ఈరోజు సమాజంలో ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన వేతనాలు ఉండటానికి కృషి చేశారని అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి నియంత లాంటి ముఖ్యమంత్రులు కళ్ళెర్ర చేసి బెదిరించిన బెదరకుండా నిలబడిన ధైర్యశాలి అని అన్నారు. ఉపాధ్యాయ , విద్యారంగ సమస్యల పరిష్కారంలో తుదకంటూ పోరాటం చేసిన ఉద్యమకారుడు, త్యాగశీలి నేటి తరానికి ఆదర్శం అన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి , సీపీఎస్ రద్దయ్యేవరకు వారి స్ఫూర్తితో ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శులు డి హుస్సేన్ , పి మంజుల, బి హరి నాయక్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి సంజీవ మహబాద్ , కురవి మండలాల బాధ్యులు ఎం కుమార్ , కె రాజశేఖర్ , ఎం ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, రాంజీ, భరత్, సోమేశ్వర్, బాబు, హెూంజీ, రాజు, అష్మత్ పాషా, రాంబాబు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాదమే మనిషికి ఆరో ప్రాణం




రమణీయమైన శైలికి వేగ ప్రవణతతో కూడిన పదాలను జోడించి సమపాళ్లలో సన్నివేశాన్ని కవితాత్మకంగా పరిపుష్టం చేసి తెలుగు రచనకు అపార గౌరవాన్ని ఆపాదించిన మహాకవి డా. సి నారాయణరెడ్డి. అప్పటికే ఉన్న అనేక ప్రక్రియలలో రచనలు చేసి, తానే కొన్ని ప్రక్రియలను స్వయంగా సృష్టించిన సినారె నవనవోన్మేషమైన తాత్విక సంయోజనా నిపుణతను కనబరిచారు. విస్తృత కవిత్వ సృజనానుభవం, విశ్లేషణాత్మక వివేచన కలిగిన రవి లాంటి కవి. కవితాత్మకంగా చెప్పడంలోనే కవి అసాధారణమైన శక్తి ఇమిడి ఉంటుందని నిరూపించిన సాహిత్యకారుడు. సాహిత్యంతో ఒనగూడే సార్థకత ఏమిటో తెలుసుకుని నిర్మాణశ్రద్ధను తన చివరి రచన వరకు కనబరిచారు. కవి హృదయం లోతును అచ్చంగా తన కావ్యాలెన్నింటిలోనో ఆయన ఆవిష్కరించారు. పాఠకుడు నావేనని భావించే కవిత్వాంశాలతో తడి తపనలను కవిత్వంగా రంగరించి ఆర్ద్రతానుభూతులను బలంగా వెల్లడించగలిగేలా చేశారు. అన్ని కోణాలను స్పృశిస్తూ కవితా యాత్రను కొనసాగిస్తూ కవిగా వెలకట్టలేని కాంట్రిబ్యూషన్ ఇచ్చి ప్రధాన సాహిత్య స్రవంతిలో తన బలీయమైన ముద్రను వేసి వెళ్లారు.

కరీంనగర్ జిల్లా హనుమాజీపేటలో బుచ్చమ్మ, సింగిరెడ్డి మల్లారెడ్డి దంపతులకు 29 జూలై 1931న నారాయణరెడ్డి జన్మించారు. అక్షరాలను ఖాన్గీ బడిలో నేర్చుకొని సిరిసిల్లలో ప్రాథమిక, కరీంనగర్‌లో హైస్కూల్ విద్యను అభ్యసించారు. హైద్రాబాద్‌కు చేరుకొని చాదర్‌ఘాట్ కళాశాలలో ఇంటర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బీఏ, ఎంఏ చదివారు. చిన్ననాటి నుండే చైతన్య స్ఫూర్తిని పెంపొందించుకొని పాఠశాల విద్యార్థిగా నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సత్యాగ్రహ పోరాటంలో పాలు పంచుకున్నారు. సీతాపహరణం, భక్త ప్రహ్లాద, రఘుదేవ రాజకీయం వంటి నాటకాలను, ఛందోబద్ధమైన పద్యాలను విద్యార్థి దశలోనే రాసి ఆనాటి పత్రికలలో ప్రచురించి ఎందరో ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. 1950 నాటికే ఆయన ఎంతో సాహిత్య పరిణతను సాధించారు. 1952 ప్రాంతంలో హైద్రాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఏ విద్యార్థిగా ఉన్నప్పుడు అక్కడి దక్కన్ రేడియోతో ఏర్పడిన అనుబంధంతో క్రమంగా నవ్వని పువ్వు, అజంతా సుందరి, రామప్ప వంటి ఎన్నో గేయ నాటికలు, సంగీత రూపకాలు రాసి సుప్రసిద్ధులయ్యారు. రామప్ప సంగీత రూపకం 12 భాషాలలోకి అనువాదమై ఆకాశవాణి జాతీయ బహుమతిని పొందింది. బీఏ చివరి సంవత్సరం చదువుతూనే 1952లో తెలంగాణ రచయితల సంఘం స్థాపన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో ఆధునికాంధ్ర కవిత్వము-సంప్రదాయములు- ప్రయోగములు అన్న అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సినారె సాహితీ ప్రస్థానానికి కీలక మలుపుగా మారింది. సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్, నిజాం, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలల్లో తెలుగు ఆచార్యులుగా పని చేసి ఎంతో రాణించారు. సినీ గీత రచయితగా 1961లో ప్రారంభమైన సినారె పాటల ప్రయాణానికి గులేబకావళి కథ సినిమాలోని నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని ఆరంభ గీతం కాగా 1990 వరకు సుమారు 3వేల పాటలను అప్రతిహతంగా రాశారు. కర్పూర వసంతరాయులు, నాగార్జునసాగరం, జలపాతం, విశ్వనాథ నాయుడు, ఋతుచక్రం, జాతిరత్నం, మా ఊరు మాట్లాడింది, అక్షరాల గవాక్షాలు, తేజస్సు నా తపస్సు, మనిషీ-చిలక, మార్పు నా తీర్పు, మంటలు-మానవుడు, మధ్యతరగతి మందహాసం, నిరంతరం, గాంధీయం, మీరాబాయి, నా చూపు రేపటి వైపు, నా రణం మరణం పైనే వంటి ఎన్నెన్నో రచనలతో కవితా జైత్ర యాత్ర కొనసాగింది. ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం దాకా సాగిన మానవ విజయ ప్రస్థానాన్ని తెలుపుతూ సినారె రాసిన దీర్ఘ కవిత విశ్వంభరకు భారతీయ సాహిత్యపు అత్యున్నతమైన జ్ఞానపీఠ పురస్కారం దక్కింది. తెలుగు సాహిత్యంలోని పద్యం, గేయం, వచనం, నాటికలు, గజళ్లు, అనువాదాలు, ముక్తకాలు, బుర్రకథ, యాత్రా రచన వంటి అనేక ప్రక్రియలలో సమకాలీన, వర్తమాన కవులతో పోటీ పడుతూ రచన వ్యాసంగాన్ని అజేయంగా సాగించారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక, తెలుగు విశ్వవిద్యాలయాల ఉప కులపతిగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, భాషా సాంస్కృతిక సలహాదారులుగా, రాజ్యసభ సభ్యులుగా పదవులు పొంది తమ పరిపాలన దక్షతను కనబరిచారు. నాటి ఆంధ్ర సారస్వత పరిషత్తుకు, నేటి తెలంగాణ సారస్వత పరిషత్తుకు అధ్యక్షులుగా వ్యవహరించారు. పదవుల్లో రాణిస్తూనే కవితా రచనను కొనసాగించారు.

కావ్యానికి వస్తుబలం అత్యంత పోషకమని ప్రగాఢంగా నమ్మివస్తు మూలకాలు కాని రచనలు ఎదురొడ్డి కాలగతిలో నిలబడలేవన్నది మొదటి నుండి నారాయణరెడ్డి నిశ్చితాభిప్రాయం. భావాలను, భావ చిత్రాలను గుదిగుచ్చితే కావ్యంగా అది గుర్తింపుకు రాదంటారు. అనేక కావ్యాలు మరుగున పడడానికి కథనమే మిగిలి కవిత్వం లేకపోవడం కారణమైందని గమనించి విశ్వంభర వంటి మానవ జీవన వికాస క్రమాన్ని వర్ణించి, వివరించే కావ్యాన్ని ఆయన రాశారు. విశ్వంభరలో నేను మనిషికి మానవ జాతికి, నెత్తిమీద నీలితెర నక్షత్ర కాంతికి, కాళ్ల కింద ధూళిపొర భూమి ఆవిర్భావానికి ప్రతీకలుగా ప్రతిబింబింపజేసి కావ్య నిర్మాణ శిల్ప సహితంగా అందించారు. ఆశ్చర్యం పాదులో ఆలోచనలు మెలిచి తీగ సాగితే అది కవిత్వమై విచ్చుకుని విప్పారింది. మనిషి జీవితం అనుభవాంకితమంటూ సుఖాన్ని, దుఃఖాన్ని బేరీజు వేసుకొని సాధన క్రమాన్ని వశపరచుకుంటూ జీవితం కొనసాగుతుందంటారు. ఆదిమ దశ నుండి ఆధునిక దశ వరకు మనిషి చేసిన మహాప్రయాణాన్ని చావు పుట్టుకల ఇరుగట్లను, నడిమి కాలపు జీవితాన్ని విశ్వంభరలో విపులీకరిస్తారు. నిత్య ప్రస్థానం తప్పుతుందా మృత్యుతీరం చేరేదాకా అంటూనే సాగిపోతాడు కాంతిలహరిలా, చైతన్య కేతనుడు మానవుడు అంటూ ఎడతెగని ఆత్మ విశ్వాసం ప్రకటిస్తారు నారాయణరెడ్డి.

దృశ్యాదృశ్య రచనా పాటవంలో, గంభీర భావాలను పలికించడంలో, గేయ రచనా కౌశల్యంలో సిద్ధహస్తులు నారాయణరెడ్డి. నవ్వని పువ్వు, అజంతా సుందరి, వెన్నెలవాడ వంటి సంగీత నాటికా సంపుటులలో, రామప్ప, తరతరాల తెలుగు వెలుగు వంటి సంగీత రూపకాలు, ఊర్మిళ, దీపలీల వంటి వచన నాటికలు, నాగార్జున సాగరం, కర్పూర వసంతరాయలు వంటి కావ్యాలలో ఆయన రచనా ప్రతిభ సచిత్రమై కన్పిస్తుంది. కాళిదాసు పునరాగమనము, మీరా వంటి నాటికలు ఎందరినో అలరించాయి. రాజకీయ, కళా, సాంఘిక, మానవతా, వైయక్తిక సమస్యలను ఎన్నింటినో ఖండ కావ్యాలుగా రాసి మెప్పించారు. జానపద, శిష్ట సాహిత్యాల మేళవింపుగా ఎన్నో గేయాలను రాశారు. దీర్ఘ సమాసాలతో కూడి అతి ప్రౌఢమైన పాటలను కూడా జనరంజకం చేసిన నారాయణరెడ్డి గేయాలలో ఉర్దూ గజల్ పద్ధతిని కూడా ప్రవేశపెట్టారు. అక్షరాలా పర్వతాలు పొంగించే ఆవేశము భాష అన్న నారాయణరెడ్డి తన రచనలలో అన్యదేశ్యాలను సందర్భశుద్ధితో ఉపయోగించారు. ఖరాబు, సలాము, పైరవీ, సిఫారసు, లోటా వంటి పదాలకు సమానార్థకాలు తెలుగులో ఉన్నా వినే వారి కోసం వాటిని గీతాలలో ఒదిగేలా కూర్చారు. ఆంగ్ల పదాలను అనువదీకరించి వాడి భాషా శాస్త్రాలతో తనకున్న సుస్పష్ట పరిచయాన్ని ఎన్నో రచనలలో నారాయణరెడ్డి తేటతెల్లం చేశారు. %=వన్ఃఖుజావ%ను ఎర్రటేపు, %ాతీఎ ర్‌తీశీఅ్ర% అంటే ఘన భుజుడు వంటి భాషానుకరణాలు చేశారు. వేదు నిజము, మధుర స్మృతులు, ఇద్దరమ్ కు రెండురమ్, ఆ- కృతులు, అయ్యో రామ - చిల్కా వంటి అనుకరణలు, సుందరమైన విరుపులను ప్రయోగించారు. తెలంగాణ మాండలికాలను మా ఊరు మాట్లాడింది వంటి ఎన్నో రచనల్లో, సినీ గీతాల్లో స్వేచ్ఛగా ప్రయోగించారు. ఏకవీర, అక్బర్ సలీమ్ అనార్కలీ సినిమాలలోని ఆయన సంభాషణలు ఉదాత్త స్థాయిని అందుకున్నాయి. మలేభాషా పదజాలము - కొన్ని విశేషాలు అన్న వ్యాసం నారాయణరెడ్డి భాషా శాస్త్ర పరిజ్ఞానానికి మచ్చుతునక. సంప్రదాయాన్ని విడవకుండా శిల్పాన్ని పాటిస్తూ నూత్న ప్రయోగాలను చేసిన కవి. శబ్దార్థములకు, ధ్వనికి, భావ వ్యక్తీకరణకు, అలంకారాదులకు, రసానుగుణ పద ప్రయోగానికి సమ ప్రాధాన్యమిచ్చారు నారాయణరెడ్డి. నిసర్గ సుందరంగా ప్రతిభావ్యుత్పత్తులను ప్రవహింపజేశారు. ఉపమ, రూపక, క్రమాలంకారాలను అద్భుతంగా వాడి ఉక్తి వైచిత్రిని తెలుగు సాహిత్యానికి అందించారు. ఉర్దూ గజల్లలో అంత్యప్రాసలు, నూతన ఉపమానాలను ఆకళింప చేసుకొని ఎన్నో ఉదాత్తమైన ప్రయోగాలతో తెలుగు గజల్లను అందించారు. శాస్త్రీయ సన్నివేశాలను ఉపయోగించుకొని రస పోషణ చేసి మెప్పించారు. రాజకీయ రంగ మార్తాండులు మాత్రం రోజూరోజూ రాశులే కాక రంగులు మారుస్తున్నారు, వీళ్లది నిత్య సంక్రమణం వంటి హాస్యంతో కూడిన చురకలనూ అంటించారు. సామాజిక స్పృహకు, మానవతావాదాన్ని జోడించి సాహిత్యాన్ని అందించిన నారాయణరెడ్డి నైతిక దృక్పథము, దేశభక్తి, జాతీయత అనేక చోట్ల వ్యక్తమవుతుంది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంపై తన దృక్పథాన్ని ఎన్నో గేయాలలో స్పష్టం చేశారు. మంటలూ - మానవుడూ, మనిషీ - చిలక వంటి సంపుటులు మానవ వ్యక్తిత్వాలకు ప్రతీకలు. కలం సాక్షిగా , సమూహం వైపు, ఏవీ ఆ జీవ నిధులు, వాక్కుకు వయసు లేదు, ఆరోహణ, జలపాతం, దివ్వెల మువ్వలు, మార్పు నా తీర్పు, తేజస్సు నా తపస్సు, ఇంటి పేరు చైతన్యం, మృత్యువు నుంచి వంటి ఎన్నెన్నో కావ్యాలలో ఆయన అన్ని వర్ణాలను జీర్ణించుకుని సూర్యుని వలె ఏకవర్ణం చిమ్మిన కవి పుంగవునిగా కన్పిస్తారు. తన చివరి కవిత ఉరికే రోజులులలో కూడా కాలంతో పోటీ పడమన్న కవి నారాయణరెడ్డి. ఆశావాదం మానవునికి ఆరవ ప్రాణమన్న ఆయన విశ్వశాంతిని ఆకాంక్షించిన ఆధునిక యుగపు మహాకవి.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను సినారె పొందారు. మీరట్, నాగార్జున, కాకతీయ, సార్వత్రిక విశ్వవిద్యాలయాల గౌరవ డాక్టరేట్లు, సోవియెట్ లాండ్ నెహ్రూ అవార్డు, రాజ్యలక్ష్మి అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ ఫెలో పురస్కారం వంటి ఎన్నెన్నో అవార్డులను స్వీకరించారు. 86 సంవత్సరాల్లో 86 రచనలు చేసిన విశిష్టత అయనకు దక్కింది. ఎంతో మంది ఔత్సాహికులను సాహిత్య రంగంలో విశేషంగా ప్రోత్సహించి ఆశీర్వదించిన సినారె తాను మరణించే వరకు ఏడు దశాబ్దాల పాటు తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను దీపింపజేస్తూ నిరంతర జ్ఞానానుభవంతో రచనలు చేశారు. 12 జూన్ 2017న సినారె కన్నుమూశారు.

తెలంగాణ పల్లెసీమలో పుట్టి జానపదుల జీవన సరళి మధ్య పెరిగి నిరంతర కృషితో ఎదిగి జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న కవితా కర్పూర వసంతరాయులు నారాయణరెడ్డి. సినారెగా తెలుగు సాహితీ లోకానికి లోకం పిలుచుకునే మహోన్నత కవి. తెలుగు సాహిత్య స్రవంతిలో తన బలీయమైన ముద్రను వేసి వెళ్లిన మహాకవి.

డా. తిరునగరి శ్రీనివాస్
9441464764

# తెలంగాణ సాయుధ పోరాటంలో కక్కిరేణి

తెలంగాణ నేల చరిత్ర రక్తసిక్త పోరాటాల సౌరభంతో నిండినది. ఇక్కడి ప్రతి మట్టి కణం స్వాతంత్ర్య స్ఫూర్తిని శ్వాసించింది. పరాయి పాలనకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవ జెండాను ఎగరేసేందుకు ఈ గడ్డ అహరహం తపించింది. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం దొరల పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్య జనం పిడికిలెత్తి నిలిచారు. తలుపు కొడితే పిల్లి కూడా పులిలా తిరగబడినట్లు, గడ్డిపోచలు గడ్డపారలై ఎదురు తిరిగినట్లు, ఈ నేల సామాన్యులు రాజరికాలను ఎదిరించి ప్రశ్నించిన వీరత్వ గాథలకు ఆలవాలం. ఏ ఊరిలో అడుగు పెట్టినా, ఉద్యమాల చరిత్ర సామాన్య జనం నోటి నుంచి పుటలు పుటలుగా వినిపిస్తుంది. తెలంగాణ సాయుధ పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అనేకమంది వీరులు ఇంకా చరిత్ర పుటల్లో నమోదు కాలేదు. అటువంటి వీర గాథల నేల కక్కిరేణి.

నల్గొండ జిల్లా నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలంలో మారుమూల గ్రామంగా కనిపించే కక్కిరేణి, చైతన్య శీలమైన చరిత్ర కలిగిన ఊరు. ఈ గ్రామం రాజకీయ నాయకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, విశ్వవిద్యాలయ ఉప కులపతుల వంటి గొప్ప వ్యక్తులను అందించిన నేల. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చరిత్రలో నమోదు కాని వీరులను ఇచ్చిన గడ్డ ఇది. నిజాం నిరంకుశ పాలనలో గ్రామాల్లో దొరల, జాగీర్దార్ల ఏలుబడిలో సామాన్యులు అనుభవించిన కష్టాలు అసంఖ్యాకం. దొరల భూముల్లో జీతగాళ్లుగా కష్టపడినా, నెలకు కుండెడు వడ్లు కూడా జీతంగా ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకునే దుర్గతి ఉండేది. వెట్టి చేయనివారిని కొట్టి చంపే అమానవీయత ఊరూరా కనిపించేది. కక్కిరేణి దీనికి మినహాయింపు కాదు. ఇక్కడ కూడా దొరలు, పోలీస్ పటేల్‌ల పెత్తనంలో ప్రజలు నలిగిపోయేవారు. గ్రామ కరణం ఎదురైతే, చెప్పులు చేతపట్టుకుని గడగడలాడుతూ నడవాల్సిన దుస్థితి ఉండేది.

ఎన్నారం గ్రామంలో మిలిటరీ క్యాంపులు ఏర్పాటయ్యాయి. గ్రామస్థాయిలో సంగెం వెంకట నరసయ్య, భాష బోయిన లక్ష్మీనరసు, బుర్ర యాదగిరి నాయకత్వం వహించారు. వీరు కమ్యూనిస్టు సంఘంలో క్రియాశీల సభ్యులై, జీతగాళ్లకు జీతాలు పెంచాలని ఉద్యమం నిర్వహించారు. కమ్యూనిస్టుల ఒత్తిడికి భూస్వాములు తలొగ్గి, నెలకు తూమెడు జీతం, పెండ్లి అయినవారికి మూడు కుండల జీతం ఇవ్వడానికి అంగీకరించారు. దొరను చూస్తే తలవంచే స్థితి నుంచి, దొరను ఎదిరించి జీతాలు పెంచుకునే స్థాయికి ఎదగడం ఆ రోజుల్లో గొప్ప విజయమే.

కమ్యూనిస్టులకు సహకరిస్తున్నారనే అక్కసుతో, రజాకార్లు, నిజాం పోలీసులు అనేకమందిని చిత్రహింసలకు గురిచేశారు. గుత్తుపలు, బరిసెలు, వడిసేలతో కమ్యూనిస్టులను ఊరికి రానీయకుండా చేయాలని, గ్రామంలోని పెద్దమనుషులు, గుండాలు, దొంగల పేరుతో విషప్రచారం చేసి దాడులు చేసే ప్రయత్నాలు జరిగాయి. రజాకార్లు వీపులపై బండలు పెట్టి, ఎండలో వంగోబెట్టి శిక్షించిన అమానవీయ సంఘటనలు అనేకం జరిగాయి. అయినా, కమ్యూనిస్టు పార్టీలో కొనసాగి, నిజాం పరిపాలనకు చరమగీతం పాడేందుకు పోరాడిన యోధులు జైలు శిక్షలను కూడా అనుభవించారు. వీరిలో కక్కిరేణికి చెందిన కట్ట వెంకట రాములు, కన్నెబోయిన నరసింహ వంటివారు క్రియాశీలకంగా పనిచేశారు. గ్రామంలో గుప్పల సంఘాలు ఏర్పాటు చేశారు. సాగర్ల ధర్మయ్య అర్ధరాత్రి లేదా జనసంచారం లేని వేళల్లో కక్కిరేణి, అక్కినెపల్లి గ్రామాల మధ్య రహస్య ప్రాంతంలో కమ్యూనిస్టు నేతల కోసం సద్దులు మోశారు.

1948 సెప్టెంబర్‌లో హైదరాబాద్ రాష్ట్రం భారత్‌లో విలీనమైన సమయంలో జరిగిన సంఘర్షణలు నేటికీ వృద్ధుల నోట చర్చనీయాంశం. అక్కనపల్లికి చెందిన బషీరుద్దీన్ అనే రజాకారుల అనుయాయి వందల ఎకరాల భూమిని కలిగి ఉండేవాడు. హైదరాబాద్ విలీన సమయంలో ఆ ఆస్తులను వదిలి పాకిస్తాన్‌కు పారిపోయాడు. ఆ సమయంలో కమ్యూనిస్టులు ఆ భూములను పేదలకు పంచే ప్రయత్నం చేశారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు జైలు శిక్షలు అనుభవించి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొన్ని దశాబ్దాల వరకు బతికారు. అయినా, వీరిని ఏ ప్రభుత్వం గుర్తించలేదు. సాయుధ పోరాట యోధులకు ఇచ్చిన పెన్షన్ సౌకర్యం వీరికి దక్కలేదు. వీరి పోరాటం చరిత్రలో కూడా ప్రస్తావించబడలేదు. కక్కిరేణి గ్రామ చరిత్ర ఒక్కటే కాదు, ఊరూరా ఆనాటి తరం కథలను కదిలిస్తే, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర వెలుగులోకి వస్తుంది.

- సాగర్ల సత్తయ్య
7989117415

# బాలిక రక్షణ చట్టలు అవగాహన అవశ్యం




అక్టోబర్ 11అంతర్జాతీయ బాలికది నోత్సవం సందర్భంగా బాలిక దినోత్సవం జరపడం పరిపాటి గా మారింది. అయితే వారికి చట్టం కల్పించిన హక్కు లపై పెద్దఎత్తున ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించాలి. మహిళల సంరక్షణకుపార్లమెంట్ చేసిన చట్టాలు కొన్నిటిని పరిశీలిద్దాం. వ్యభిచార నిరోధ క చట్టం 1956, మహిళల అస భ్య ప్రదర్శన నిరోధక చట్టం 1986, మహిళలను కించపరిచే విధంగా అడ్వర్టై జ్మెంట్లు, బొమ్మలు రాతలు నగ్న చిత్రాలు మొద లైనవి ఈ చట్టం ద్వారానిరోధిం చారు. సతి నిరోధక చట్టం 1987, వరకట్న నిషేధ చట్టం 1961, వివాహానికి ముందు కానీ వివాహం తర్వాత కానీ మరెప్పుడైనా కానీ వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది, గర్భ నిరోధక చట్టం 1971 ముస్లిం వివాహాల రద్దు చట్టం, 1939 తన వివాహాన్ని రద్దు చేసుకునే హక్కుని ముస్లిం స్త్రీలకు ఈ చట్టం అవకాశం కల్పిస్తుంది. విడాకులు పొందిన ముస్లిం మహిళా రక్షణ చట్టం 1939 భర్త నుంచి విడాకులు పొందిన ముస్లిం స్త్రీలకు కాపాడేం ు ఈ చట్టం చేశారు. కుటుంబ న్యాయస్థానాల చట్టం 1984 కుటుంబ తగాదాలను త్వరితగ తినపరిష్కరించేందుకున్యాయ స్థానాలను ఏర్పాటు చేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం మహిళా చట్టం ద్వారా రాజ్యం స్త్రీలకు ఉచిత న్యాయ సలహా అందిస్తుంది. హిందువు వివాహ చట్టం 1955 ప్రకారం హిందూ మహిళ వివాహ విడాకుల విషయం లో పురుషులతో సమాన హక్కులు కలిగి ఉన్నాయి. ఈ చట్టం ఏకపత్ని విధానం కొన్ని సందర్భాల్లో స్త్రీ తన భర్త నుంచి విడాకులు పొందేహక్కు కల్పిస్తుంది. కనీస వేతన చట్టం 1948 ప్రకారం లింగ వివక్ష ఆధారంగా స్త్రీలకు కనీస వేతనాన్ని పురుషులతో సమానంగా ఇవ్వాలి.గనుల చట్టం 1952 ప్రకారం గనుల్లో, ఫ్యాక్టరీలో గనుల్లో పనిచేసే స్త్రీలలో సాయంత్రం ఏడుగంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య పని చేయించరాదు. హిందూ వారసత్వ చట్టం 1956 ను 2005లో సవరించారు. ఈ చట్టం ప్రకారం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుష లతో సమాన హక్కు ఉంటుం ది. క్రైస్తవ వివాహాలకు విడా కులకు సంబంధించిన అంశా లను 1872 ప్రకారం నిర్ణయిం చారు. సమాన వేతన చట్టం 1976 ప్రకారం స్త్రీపురుషుల సమాన వేతనాన్ని ఇవ్వాలి. మాతృత్వ ప్రయోజనాల చట్టం 1961 ప్రకారం పని చేసే మహిళలకు ప్రసూతి ముందు ప్రసూతిఅనంతరంకొన్నిప్రత్యేక ప్రయోజనాలు కల్పించాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. గృహ హింస నిరోధక చట్టం 2005 ప్రకారం ఎవరైనా కుటుంబ సభ్యులు స్త్రీల పట్ల లైంగిక వేధింపులు శారీరక మానసిక మాటల ద్వారా వేధిస్తే ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. క్రింద పేర్కొన్న చట్టాలలో స్త్రీల సంర క్షణకు సంబంధించిన నిబంధ నలు ఉన్నాయి. రాష్ట్రఉద్యోగు ల భీమాచట్టం1948, ప్లాంటేష న్ లేబర్ యాక్ట్ 1951, కట్టు బానిసత్వ నిరోధక చట్టం 1976, భారత విడాకుల చట్టం 1989 ,జాతీయ మహిళా కమి షన్ చట్టం 1990 పని ప్రదేశా ల్లో లైంగిక వేధింపుల చట్టం 2013, ప్రైవేటు ప్రభుత్వ సం ఘటిత అసంఘటిత రంగా లలో పనిచేస్తున్న మహిళలకు లైంగిక వేధింపుల నుంచి స్త్రీల కు ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది 2012లో వచ్చిన చట్టం 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ లైంగిక వేధింప ల నుంచి 18 ఏళ్లలో పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది 12 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలికలపై అత్యాచారానికి పాల్పడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు. వారిపై అత్యాచారం పాల్పడ్డ దోషు లకు మరణశిక్ష విధిస్తారు. అత్యాచారానికి పాల్పడిన వారికి జీవిత ఖైదుగా 10 సంవత్సరాల నుండి ఎడు సంవత్సరాల కు కఠినంగా శిక్షిస్తారు పదహారేళ్లలోపు బాలికపై అత్యాచారం జరిపితే కనీసం 10 నుంచి 20 సంవ త్సరాల వరకు జైలు జీవితం అనుభవించవలసి ఉంటుంది అత్యాచార కేసుల వేగవంతం గా పూర్తిచేయడానికిప్రభుత్వం రెండు నెలల కాల పరిమితిని విధించింది. అయితే ఈ చట్టం లో ప్రధానమైన లోపం లైంగి కంగా గురైన స్త్రీ ఫిర్యాదు చేయడానికి ముందుకు రావ ట్లేదు దీనివల్ల నిందితులు చట్టం నుంచి తప్పించుకు తిరుగుతున్నారు.భారతదేశం లాంటి దేశంలో గిరిజన ప్రాంతా ల్లో మారుమూల ప్రాంతాల్లో జరిగే సంఘటనలు బాహ్య ప్రపంచానికి తెలియటం లేదు. షీ టీం మొదలగు వాటి ద్వారా పోలీసు వారు మరింత చైత న్యం తేవాలి ముఖ్యంగా పశుపవర్తనకు ప్రేరేపించే వెబ్ సిరీస్ లు యూట్యూబ్ ఛాన ల్స్ పత్రికలు టీవీలను అట్లాం టి ప్రకటనలు ఇచ్చే కంపెనీలపై నిషేధం విధించాలి. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు మానవుడు పశు సంస్కృతికి లోబడిపోయినట్లుగా అనిపి స్తుంది. మనిషికి నైతికత హృదయ సంస్కారం ఇంటి నుండే మొదలవ్వాలి. స్త్రీ లేకుండే సృష్టి లేదు అందుచేత స్త్రీల రక్షణ దేశ రక్షణ సమాజ రక్షణ అనే భావన విస్తృతం అవ్వాలి చట్టాలు కన్నా మనిషి మంచి చెడుల విచక్షనే సమా జాన్ని రక్షిస్తుంది.పుత్రుడు ఎంతో పుత్రిక అంతే అనే భావం ఇంటి నుండే మొదలు అవ్వాలి. రాష్ట్రమహిళ, జాతీయ మహిళ, మానవ హక్కుల కమిషన్‌లు బాలిక హక్కు లకు భంగం కలిగితే తక్షణ స్పందన రక్షణ అవసరం.



ఉమాశేషారావు వైద్య
ఎం.ఏ బి.ఇ డి ఎల్.ఎల్.బి
కామారెడ్డి

# ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ సరికొత్త అడుగు




ప్రపంచంలో అగ్ర ఆర్థిక శక్తిగా ఎదగాలనే మనదేశ లక్ష్యంలో ఇప్పుడు ఒక కీలకమైన అడుగు పడింది. అదే విదేశీ ద్రవ్య పరిష్కార విధానం (ఫారిన్ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్%-% ఎఫ్‌సీఎస్‌ఎస్). దీనిని గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ అంటే గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీలో ప్రారంభించడం ఈ లక్ష్య సాధనలో భాగం. దేశంలో మొట్టమొదటి, ఏకైక అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రమైన ఇక్కడ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అక్టోబర్ 7, 2025 నాడు ఎఫ్‌సీఎస్‌ఎస్‌ను ప్రారంభించారు. ఇది కేవలం సాంప్రదాయ పద్ధతి స్థానంలో కొత్త టెక్నాలజీ తీసుకురావడం మాత్రమే కాదు, ప్రపంచ దేశాల మధ్య కరెన్సీ మార్చుకునే పద్ధతిలో మనదేశం తెచ్చిన ఒక వ్యవస్థాగత మార్పు. ఈ విధాన ముఖ్య లక్ష్యం విదేశీ లావాదేవీల్లోని అనవసరమైన ఆలస్యాన్ని, అధిక ఖర్చును, ఆ ప్రక్రియలో ఉన్న ప్రమాదాన్ని పూర్తిగా తొలగించడమే. ఎఫ్‌సీఎస్‌ఎస్ విజయవంతమైతే మన గిఫ్ట్ సిటీ అంతర్జాతీయంగా పేరుగాంచిన లండన్, న్యూయార్క్, సింగపూర్ వంటి అగ్ర ఆర్థిక కేంద్రాలకు సమానంగా ఎదగగలుగుతుంది. ముఖ్యంగా మన దేశీయ బ్యాంకులు ఇకపై విదేశీ కరెన్సీ చెల్లింపుల కోసం ఇతర దేశాల కరస్పాండెంట్ బ్యాంకుల సేవలకు, వాటి పని వేళలకు ఎక్కువగా ఎదురుచూడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది.

**ఎఫ్‌సీఎస్‌ఎస్ ఆవశ్యకత:**

ఎఫ్‌సీఎస్‌ఎస్ ఆవశ్యకతను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే, దాని రాకముందు విదేశీ లావాదేవీలు ఎలా జరిగేవో పరిశీలించాలి. సాంప్రదాయ పద్ధతిని ఒక చిన్న ఉదాహరణతో అర్థం చేసుకుందాం. గిఫ్ట్ సిటీలోని ఒక బ్యాంకు (దీనిని ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ యూనిట్ - ఐబియు అంటారు) అమెరికన్ డాలర్లలో ఒక లావాదేవీ చేస్తే, ఆ డబ్బు నేరుగా చేరేది కాదు. ఆ లావాదేవీ పూర్తి కావడానికి డబ్బు అమెరికా, యూరప్‌లోని కరస్పాండెంట్ బ్యాంకులు సహా అనేక మధ్యవర్తి బ్యాంకుల సంక్లిష్టమైన గొలుసు గుండా ప్రయాణించాల్సి వచ్చేది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు 36 నుండి 48 గంటల సుదీర్ఘ సమయం పట్టేది. ఈ సుదీర్ఘ నిరీక్షణ కాలం అనేక తీవ్రమైన సమస్యలకు దారితీసేది. మొదటి సమస్య రిస్క్. ఈ సమయంలో మధ్యలో ఉన్న ఏదైనా ఒక బ్యాంకు దివాళా తీసినా లేదా డబ్బు చెల్లించడంలో విఫలమైనా మొత్తం లావాదేవీ ఆగిపోయే ప్రమాదం ఉండేది. రెండోది నిధులు వృథా అవడం. బ్యాంకులు ఎప్పుడూ విదేశీ ఖాతాలలో పెద్ద మొత్తంలో డబ్బును నిల్వ చేసి ఉంచాలి. సిద్ధంగా ఉంచిన ఈ డబ్బు, తమ దేశీయ అవసరాలకో లేదా ఇతర పెట్టుబడులకో ఉపయోగపడేది కాదు. మూడవ సమస్య ఖర్చు పెరగడం. ప్రతి మధ్యవర్తి బ్యాంకు తమ సేవలకు తప్పకుండా ఫీజులు వసూలు చేయడంతో, చివరకు లావాదేవీ చేసే వారికి అయ్యే ఖర్చు బాగా పెరిగిపోయేది.

ఎఫ్‌సీఎస్‌ఎస్ తెచ్చే మూడు ముఖ్యమైన సంస్కరణలు:

ఎఫ్‌సీఎస్‌ఎస్ ఈ సమస్యలన్నింటికీ మూడు కీలకమైన పరిష్కారాలను చూపించింది. అవి ఏమిటో చూద్దాం.

**1. తక్షణమే నిధులు చేరడం ద్వారా సామర్థ్యం పెంపు:**

ఎఫ్‌సీఎస్‌ఎస్ ద్వారా విదేశీ కరెన్సీ లావాదేవీలు 'రియల్ టైమ్'లో అంటే తక్షణమే పరిష్కారం అవుతాయి. దీన్ని సాకారం చేయడానికి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ (ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ- ఐఎఫ్ఎస్సిఎ ) ఒక ప్రత్యేకమైన 'స్థానిక సెటిల్‌మెంట్ బ్యాంకు'ని ఏర్పాటు చేసింది. గిఫ్ట్ సిటీలోని అన్ని బ్యాంకులు ఈ స్థానిక బ్యాంకులో విదేశీ కరెన్సీకి సంబంధి ంచిన ఖాతాలను తెరుస్తాయి. దీనివల్ల ఒక బ్యాంకు నుంచి మరొక బ్యాంకుకు డాలర్లు పంపాల్సి వస్తే, ఆ డబ్బు అంతర్జాతీయ మార్గాల గుండా ప్రయాణించకుండా, కేవలం ఈ స్థానిక ఖాతాల మధ్యే క్షణాల్లో మార్పిడి జరుగుతుంది. దీనివల్ల బ్యాంకులు తమ నిధులు ఎప్పుడు, ఎంత అందుబాటులో ఉంటాయో అనే దానిపై ఖచ్చితమైన అంచనా వేయగలుగుతాయి. ప్రస్తుతం అమెరికన్ డాలర్స్ మాత్రమే ఈ పద్ధతిలో మార్పిడి చేస్తున్నారు. త్వరలోనే ఇతర ప్రముఖ అంతర్జాతీయ కరెన్సీలను కూడా ఈ విధానంలో చేరుస్తారు.

**2. ఆర్థిక ప్రమాద నివారణ, ద్రవ్య లభ్యత మెరుగుదల:**

ఈ నూతన పద్ధతిలో సెటిల్‌మెంట్ ప్రమాదం పూర్తిగా తొలగిపోతుంది. ఎందుకంటే డబ్బు పంపడం, స్వీకరించడం అనే లావాదేవీలోని రెండు భాగాలు ఒకేచోట ఒకే సమయంలో పూర్తి అవుతాయి. దీనివల్ల మధ్యలో ఆగిపోయే అవకాశమే ఉండదు. అంతేకాకుండా, బ్యాంకులు తమ లావాదేవీల కోసం విదేశీ బ్యాంకుల్లో పెద్ద మొత్తంలో నిధులు వృథాగా నిల్వ చేయాల్సిన అవసరం ఉండదు. విముక్తి పొందిన ఈ నిధులు దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలలో పెట్టుబడిగా మారడానికి అవకాశం కల్పిస్తాయి. ఇది బ్యాంకుల వద్ద డబ్బు అందుబాటును అంటే ద్రవ్య లభ్యతను బలోపేతం చేస్తుంది.

**3. చట్టబద్ధత - విశ్వాసం:**

ఈ విధానం అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాల ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో, భారతదేశంలోని చెల్లింపుల పరిష్కార వ్యవస్థల చట్టం 2007 కింద పనిచేస్తుంది. ఈ చట్టబద్ధమైన, కట్టుదిట్టమైన వ్యవస్థ విదేశీ సంస్థలకు ఒక పెద్ద భద్రత ఇస్తుంది. ఇది చట్టపరమైన స్పష్టతను, ప్రమాద నివారణను, పూర్తి పారదర్శకతను అందిస్తుంది. దీనివల్ల విదేశీ పెట్టుబడిదారులు, పెద్ద అంతర్జాతీయ బ్యాంకులు ఎటువంటి సందేహం లేకుండా మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి, గిఫ్ట్ సిటీలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి మరింత ఎక్కువగా ముందుకు వస్తారు.

భారత ఆర్థిక భవిష్యత్తుకు కీలకమైన వ్యూహాత్మక అడుగు:

ఎఫ్‌సీఎస్‌ఎస్ ప్రారంభం గిఫ్ట్ సిటీని ప్రపంచ ఆర్థిక రంగంలో కీలకమైన కేంద్రంగా నిలపడానికి భారతదేశం తీసుకున్న చారిత్రాత్మక, వ్యూహాత్మక అడుగు. వేగవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నమ్మకమైన లావాదేవీల పరిష్కార వేదికగా గిఫ్ట్ సిటీని చూసి అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఆర్థిక సంస్థలు తమ గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటారు. దీని ద్వారా మన దేశం ప్రపంచ నిధుల కేంద్రంగా మారుతుంది. అలాగే అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలలో ఆలస్యం, ఖర్చులు తగ్గడం వలన భారతీయ వ్యాపారాలు ప్రపంచవ్యాప్తంగా మరింత పోటీ పడగలుగుతాయి. ఇది దేశీయ ఎగుమతులు, దిగుమతులను పెంచి మొత్తం మీద దేశ ఆర్థిక వృద్ధికి బాగా సహాయపడుతుంది. ఎఫ్‌సీఎస్‌ఎస్ అనేది కేవలం టెక్నాలజీ వ్యవస్థ మాత్రమే కాదు. ఇది ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించే దేశాల సరసన మన దేశం మరింత స్థిరంగా, విశ్వాసంతో నిలబడగలుగుతుందని చాటే ఒక గట్టి ప్రకటన.



జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# అంతరాష్ట్ర దొంగ నోట్ల తయారీ ముఠా అరెస్ట్

- చలామణి చేస్తున్న 12 మంది సభ్యుల ముఠా గుట్టు రట్టు
- 8 మంది అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు
- రెండు 500 రూపాయల నకిలీ నోట్లతో పెద్ద నకిలీ నోట్ల తయారీ
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** దొంగ నోట్లు తయారు చేస్తూ చలామణి చేస్తున్నముఠాను కామారెడ్డి పోలీసులు పట్టుకున్నారు. తీగ లాగితే డొంక కదిలినట్లయింది. 500 రూపాయల నకిలీ నోటుతో మద్యం షాపులో మద్యం కొనుగోలు చేయగా ఆ వ్యక్తిని పూర్తి స్థాయిలో విచారించగా అసలు గుట్టు రట్టయింది. ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించిన వివరాలు.. గత నెల 28న ఉదయం 11 గంటలకు మేకల అఖిల్ వైన్స్ క్యాషియర్ కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఫిర్యాదు చేశారు. తాను 23-09-2025 రోజు తాను వైన్స్ లో ఉండగా కౌంటర్ మీద ఉన్న చందు వద్దకు ఒక వ్యక్తి వచ్చి రెండు 500 రూపాయాల నోట్లు ఇచ్చి ఐకానిక్ విస్కీ ఫుల్ బాటిల్ కొనుగోలు చేసి అతనికి రావలసిన చిల్లర డబ్బులు తీసుకొని వెళ్ళిపోయాడు. అనుమానం వచ్చి ఆ 500 రూపాయలు నోట్లను పరిశీలించి మేఖల అఖిల్‌తో కలిసి నోట్లు ఇచ్చిన వ్యక్తి వద్దకు వెళ్ళి ఈ నోట్లు ఎక్కడివి అని అడగగా అతని పేరు సిద్ధ గౌడ్ అని తెలిపి నాకు ఇవి తన సాలరీ డబ్బులు అని చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయాడని తెలిపారు. ఈ నోట్లు మందంగా ఉండి, కలర్ ఎక్కువగా ఉన్నవని దొంగ నోట్లుగా అగుపిస్తున్నావని కామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలిపారు. కామారెడ్డి జిల్లా యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఏఎస్పీ బీ. చైతన్య రెడ్డి పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్, పోలీసు సారద్యంలో ఎనిమిది బృందాలు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సౌరవ్ దేను హరి నారాయణ భగత్ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కామారెడ్డి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం బీహార్ కు చెందిన రషీద్‌ను పట్టుకోవడానికి సీసిఎస్ ఇన్స్పెక్టర్, ఎస్సై రాజులు తమ బృందం తో బీహార్ కు వెళ్లి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బీహార్‌లో రషీద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుకున్నానని, తనకు కలర్, కెమికల్ మిక్సింగ్ వాటి మీద మంచి అవగాహన ఉండడంతో ఫేక్ కరెన్సీ నోట్లు తయారుచేసి డబ్బులు అక్రమంగా సంపాదించాలనే ఉద్దేశంతో నందు లాల్ జంగ్ దే చట్టరామ్, సౌరవ్ దే, హరి నారాయణ భగత్, పండిత్ ఏ శరతక్ జా, కరెన్సీ కాట్ని ఏ లఖన్ కుమార్ దుబే, దివాకర్ చౌదరి ఏ బ్రిజేష్ కుమార్, సత్య దేవ్ యాదవ్ శివ శర్మ ఏ ప్రమోద్ కాత్రేలు అందరు ఒక గ్రూపుగా ఏర్పడి ఫేక్ కరెన్సీనీ తయారుచేయాలని పథకం వేసుకొని వారు అనుకున్న విదముగానే నందులాల్ జంగ్ దే చత్రం ముగ్గురం కలిసి బిక్రమ్ గంజిలోని వివిధ షాపులలో నకిలీ నోట్లు తయారు చేయడానికి కావాలసినటువంటి కంప్యూటర్ ఇతర సామాన్లు కలర్స్, ఇంకు ప్రింటర్స్, కట్టర్స్, లామినేటర్స్, టోనర్స్, కలర్ ప్రింటర్ ఇంకా అందుకు సంబంధించిన పేపర్ లను ఇంకా ఇతర సామగ్రిలను కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకోవడములో చాకచక్యంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, సీఐ సంతోష్, ఎస్సైలు రాజు, కామారెడ్డి, రాజశేకర్, అనిల్, సిబ్బంది నర్సింగ్ రావు, రంగా రావు, శ్రీనివాస్ మహేందర్ రెడ్డి, రాజావీర్, కిషన్, గణపతి, సంపత్, మైసయ్య, రవి, శ్రీనివాస్, శ్రవణ కుమార్, చేతన్, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంత్, విశ్వనాథ్, మధు, లింగం, ఇర్ఫాన్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## బండ్లగూడ జాగీర్‌లో 3712 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా



**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలో శనివారం రెండు పార్కులను హైడ్రా కాపాడింది. శనివారం పద్మశ్రీ హిల్స్ కాలనీలోని 2600 గజాల పార్కు స్థలాన్ని కాపాడింది. 1983లో 10 ఎకరాల విస్తీర్ణంలో 230 ప్లాట్లతో లే ఔట్ వేయగా.. ఇందులో 2600ల గజాల స్థలాన్ని పార్కుకోసం కేటాయించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ అధికారులు ఈ పార్కు చుట్టూ ప్రహరీ నిర్మించి అభివృద్ధి చేయడానికి ప్రయత్నించగా.. పక్కనే ల్యాండ్ ఉన్న వారు ఈ స్థలం తనదంటూ అడ్డుకోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. పద్మశ్రీనగర్ కాలనీ నివాసితులు హైడ్రాకు ఇదే విషయాన్ని ఫిర్యాదు చేయగా స్థానికి రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కుకు కేటాయించిన స్థలంగా హైడ్రా నిర్ధారించింది. శనివారం పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. ఈ కాలనీకి ఆనుకుని ఉన్న పీఎన్‌టీ కాలనీలోని డి బ్లాక్‌లో మరో 1112 గజాల పార్కు స్థలానికి కబ్జా చెర నుంచి శనివారం విముక్తి కల్పించింది. ఇలా మొత్తం 3712 గజాల పార్కు స్థలాలను కాపాడి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. గతంలో కూడా పీ అండ్ టీ కాలనీలోని సి, బి బ్లాకుల్లో ఉన్న 4400ల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా కాపాడిన విషయం తెలిసిందే.

## ఐటీసీ గోదాంలో చోరీ ఇద్దరి అరెస్టు




**తూప్రాన్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** మనోహర్ మండలం ఐటిసి కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తూ దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు నారెస్టు చేసినట్లు మనోహర బాదు ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు. జల్సాలకు అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చడానికి మార్గం లేక పనిచేస్తున్న సంస్థ లోనే భద్రత సిబ్బంది కళ్ళు గప్పి చోరీ చేసిన ఇద్దరు నిందితులను మనోహరాబాద్ పోలీసులు అరెస్టు చేసారు. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం మనోహరాబాద్ మండల కేంద్రం లో గల ఐటీసీ గోదాంలో రవాణా సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్, మహేష్ లు వ్యసనాలకు అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చడానికి దొంగతనం చేయాలని ప్లాన్ చేసి ఐటీసీ గోదాం నుండి వివిధ ప్రాంతాలకు రవాణా అయ్యే వాహనాలనుండి భద్రత సిబ్బంది కళ్ళు గప్పి సిగరెట్ డబ్బాలను దొంగలించి విక్రయించి సొమ్ము చేసుకునే వారు. గత నెల లో 10లక్షల విలువ గల సిగరెట్ బాక్సలను దొంగలించి విక్రయానికి తరలిస్తున్న క్రమంలో మనోహరాబాద్ పోలీసులు నిర్వహించిన తనిఖీలలో ఇద్దరు నిందితులు పట్టుబడగా వారిని విచారించగ ఐటీసీ గోదాంకు చెందిన సిగరెట్ బాక్స్ లు దొంగలించినట్లు ఒప్పుకున్నారు. అదే విధంగా గతం లో సైతం ఇలాంటి సిగరెట్ బాక్స్ చోరీ చేసి విక్రహించినట్లు ఒప్పుకున్నారు. వారినుండి 8 లక్షల నగదు, 10 లక్షల విలువ గల సిగరెట్ బాక్స్ లను, మూడు రవాణా వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వీరు ఇప్పటివరకు 33 లక్షల విలువ గల సిగరెట్ లను చోరీ చేసినట్లు నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకుంటాం

- డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై. మోహన్ బాబు




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై. మోహన్ బాబు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ (సిఈపి) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో ప్రతి కార్మికుడి భద్రత పట్ల యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల ను చాలావరకు నివారించవచ్చు అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు. అనంతరం కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ఎస్ ప్రొఫెషనల్స్ (సిఈపి) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ నాడు చిన్న వాట్సాప్ గ్రూప్‌గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోభిందో ఆపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్ అండ్ బీ సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యువల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్, కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ (సిఈపి) సభ్యులు ఏ. సూర్య ప్రకాష్, ఈ. తిరుపతి, పి. రామకృష్ణ, చంద్రకాంత్, జి. జగదీష్, ఏ. మురళీకృష్ణ, హరిబుకీయ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## న్యాల్‌కల్‌లో బీజేపీ రాస్తారోకో

- అడ్డుకున్న హద్నూర్ పోలీసులు



**న్యాల్‌కల్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల (బీసీ)కు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని, ప్రభుత్వ పాలన కారణంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయని, బీసీల ఓట్లను రాబట్టుకునేందుకు 42శాతం బీసీ రిజర్వేషన్ అంటూ.. కేవలం డ్రామా కొనసాగించిందని మండల భాజపా శ్రేణులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. జిల్లా పార్టీ ఆదేశం మేరకు శనివారం మండల పార్టీ అధ్యక్షుడు గంగ్వార్ మల్లేష్ ఆధ్వర్యంలో న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వ పాలనకు నిరసిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానిక ప్రజానీకం సరైన రీతిలో సమాధానం ఇచ్చి తీరుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ పేర్కొన్నారు. రోడ్డుపై బైఠాయించిన పార్టీ శ్రేణులను స్థానిక ఎస్సై సుజిత్, పోలీస్ సిబ్బంది చేరుకొని నిరసన కారులను అడ్డుకొని తరలించి వేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు శ్రీధర్, రాహుల్, భీమన్న, ఓంకార్, మధు సూదన్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీకాంత్, వీరారెడ్డి, మహేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు



**చేర్యాల, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతకంగా న్యాయమూర్తిపై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావోలు తీవ్రంగా ఖండించారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయమూర్తులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, భారత రాజ్యాంగానికి, న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటు వంటి దుశ్చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలపక్షం నాయకులు గూడెపు సుదర్శన్, ఆత్మకూరి హరికృష్ణ, ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌను సందర్శించిన అదనపు కలెక్టర్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివిప్యాట్లు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు అదనపు కలెక్టర్ తో పాటు తహశీల్దార్ రాములు ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి అరెస్ట్

- రూ.10 లక్షలు డిమాండ్ చేసి రూ.5 లక్షలు ఒప్పందం
- రూ.4 లక్షలు ఇచ్చి , మరింత ఒత్తిడి చేయడంతో విసుకు చెందిన బాధితుడు
- నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు






**రాజేంద్రనగర్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** భవన నిర్మాణ యజమానిని బెదిరించి రూ.10 లక్షలు డిమాండ్ చేసిన మాజీ కార్పొరేటర్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి, బాధితుడు నానాజీరావు తెలిపిన వివరాల ప్రకారం హైదర్ షాకోట్‌లో 210 గజాల స్థలం గల, లెక్చరర్‌గా పనిచేస్తున్న నానాజీరావు తన ఇంటి నిర్మాణానికి అనుమతులు లేకుండా సెల్లార్ పనులు ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి "10 లక్షలు ఇవ్వాలి, లేకపోతే నిర్మాణ పనులు ఆగిపోతాయి" అంటూ బెదిరించాడు. బాధితుడు ఈ ఒత్తిడిని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆశ్రయించగా, ఆయన మాజీ డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డికి పరిష్కరించమని సూచించారు. అనంతరం రాజేందర్ రెడ్డి నివాసంలో శ్రీనాథ్ రెడ్డి, సందీప్‌కుమార్ కలిసి రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో బాధితుడు రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని రూ.3 లక్షలు నగదు, రూ.1 లక్ష ఆన్లైన్ ద్వారా చెల్లించాడు. కానీ మాజీ డిప్యూటీ మేయర్ ఈ వ్యవహారంలో నేరుగా లేరని, మీ సమస్య పరిష్కరించుకోమని అన్నాడని ఆయన తెలిపారు. మరికొద్ది రోజుల తర్వాత మరిన్ని డబ్బులు ఇవ్వాలని నిత్యం ఒత్తిడి చేయడంతో విసుగెత్తిపోయిన నానాజీరావు వద్ద 45 నిముషాల ఆడియో రికార్డ్, ఆన్లైన్ ట్రాన్సాక్షన్ రికార్డులు ఆధారంగా నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనాథ్ రెడ్డి, సందీప్‌కుమార్ ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి, ఎస్ఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.

### టిపిఓ మాజీ కార్పొరేటర్ కుమ్మక్కు స్పష్టం అవుతుంది

భవన నిర్మాణానికి సంబంధించిన పనుల్లో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి తో కుమ్మక్కయ్యాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుడు తెలిపిన నానాజీ వివరాల ప్రకారయనిర్మాణ అనుమతుల విషయమై టిపిఓ రాకేశ్ సింగ్‌ను కలిసినప్పుడు, ఆయన మొదట మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డిని కలవమని సూచించాడట. దీనితో ఇరువురి మధ్య అనుసంధానం స్పష్టమైందని నానాజీ పేర్కొన్నారు. ఇది మాత్రమే కాకుండా, నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో టిపిఓ ఆదేశాల మేరకు పనిముట్లను పలు మార్లు శ్రీనాథ్ రెడ్డి కారులో తరలించారని,ఆ చర్యల్లో టిపిఓ కీలక పాత్ర పోషించాడని బాధితుడు వెల్లడించాడు. మరోవైపు హైదర్‌షాకోట్ అంబేద్కర్ భవనం నిర్మాణ ఇన్‌చార్జి బాబ్జి, బాధితుడు నానాజీని భవన నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. అలాగే, మాజీ కార్పొరేటర్ వర్గానికి ఇప్పటికే రూ. 5 లక్షలు ఇచ్చారని, అయితే తమకు ఎందుకు ఇవ్వలేదని బాబ్జి ఒత్తిడి తీసుకువచ్చాడని నానాజీ మీడియా ముందు కన్నీరు మున్నీరయ్యారు. "మీడియా మొత్తం చూసుకుంటాం, డబ్బులు పెద్ద మొత్తంలో ఇవ్వండి యథేచ్ఛగా అదనపు అంతస్తులు నిర్మించుకోండి. ఎవరైనా మీడియా వస్తే వారికి రెండు మూడు వేల రూపాయలు ఇవ్వండి చాలు" ఈ విధంగా మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి ప్రవర్తించిన తీరు.

## డాక్టర్ నోముల వెంకటేశ్వర్లుకు గౌరవ సత్కారం




**హయత్‌నగర్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకల-2025 సందర్భంగా తెలంగాణ సైకాలజిస్టుల సంఘం ఆధ్వర్యం లో హెలెన్ కెల్లర్ యు.జి, పి.జి. కాలేజ్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్, హైదరాబాద్‌లో మానసిక ఆరోగ్య అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 1000 మంది విద్యార్థులు, దివ్యాంగులు సహా పాల్గొన్నారు."మానసిక ఆరోగ్యం లేకుండా శారీరక ఆరోగ్యం అసంపూర్ణం" అనే నినాదంతో మానసిక శ్రేయస్సు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్, సీనియర్ సైకాలజిస్టు, తెలంగాణ సైకాలజిస్టుల సంఘం వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నోముల వెంకటేశ్వర్ల ను మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సత్కరించి, మెమెంటో అందజేశారు. ఆయన ఉపన్యాసాలు, కౌన్సెలింగ్ సెంటర్లు, టీవీ, రేడియో ప్రసారాలు, సర్వేలు, మానసిక ఆరోగ్య పుస్తకాలు, వ్యాసాల రచన, ఉచిత పుస్తక పంపిణీ వంటి సేవల ద్వారా మానసిక ఆరోగ్య రంగంలో చేస్తున్న విశిష్ట కృషికి ఈ గౌరవం లభించిందని అన్నారు. తెలంగాణ సైకాలజిస్టుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రామచంద్రం మాట్లాడుతూ డాక్టర్ నోముల వెంకటేశ్వర్లు మానసిక ఆరోగ్య అవగాహనను, విద్యా రంగం, కౌన్సెలింగ్, ప్రజా సంఘటనల ద్వారా ప్రచారం చేయడం ప్రేరణాత్మకం అని అన్నారు. సమాజంలో మానసిక శ్రేయస్సు, సమగ్రతను పెంపొందించడం లో ఆయన నిరంతర ప్రయత్నాలు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ ఆత్మను ప్రతిబింబిస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ సైకాలజిస్టుల సంఘం, హెలెన్ కెల్లర్ కాలేజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ సహకారంతో నిర్వహించారు.

# అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలి

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన ద్వారా అన్నదాతలు ఆర్థికంగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనకు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికవడంతో శనివారం ఢిల్లీలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా,గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, రైతులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేల సారవంతతను బట్టి రైతులు విభిన్న పంటలు వేసేలా ప్రోత్సహించడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పాదకత పెంచడం, అధిక దిగుబడులు సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. వ్యవసాయ శాఖతోపాటు మత్స్య,పశు సంవర్ధక, ఉద్యానవన, నీటిపారుదల, బ్యాంకింగ్, తదితర 11 శాఖల సమన్వయంతో ఈ పథకాన్ని జిల్లాలో ముందుకు తీసుకు పోవడం జరుగుతుందన్నారు. పీఎండిడికేయూ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు,గోదాముల నిర్మాణానికి సైతం అవకాశం ఉందన్నారు. గోదాములు నిర్మించడానికి నాబార్డ్ ద్వారా 50% సబ్సిడీ రుణాలు వస్తున్నందున గ్రామ, మండల స్థాయిలో కూడా ఔత్సాహికులు గోదాములు నిర్మించుకునేలా




సంబంధిత అధికారులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేసే విషయంలో బ్యాంకర్లు ముందుండాలని, వ్యవసాయ రంగంలో జిల్లా ప్రగతి సాధించేందుకు దోహదపడాలని కోరారు. రైతులు సాయిల్ హెల్త్ కార్డును తీసుకొని వాటికి అనుగుణంగా ఎలాంటి పంటలు వేయాలో వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఒకే పంటపై దృష్టి సారించకుండా విభిన్న పంటలు సాగు చేస్తున్నప్పుడు ఉత్పాదకత పెరిగి ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో జూరాల, నెట్టెంపాడు, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా మరికొన్ని ప్యాకేజీ పనులు త్వరలోనే పూర్తి చేసి అదనంగా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రైతులకు ఈ ఏడాది రూ.500 కోట్లకు పైగా వ్యవసాయ రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రుణాల విషయంలోనూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 50 ఎకరాల్లో వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 20 నుంచి 30 మంది రైతులను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మిగతా రైతులకు స్ఫూర్తినివ్వాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకోసారి పథకం అమలు తీరుపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి దేశంలోనే జోగులాంబ గద్వాల జిల్లా మంచి ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఇన్చార్జి డిఏఓ జగ్గు నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రేగోడు, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగోడు ఎస్సై పోచయ్య అన్నారు ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రమైన రేగోడు లోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద సైబర్ నేరాలపై ప్రజలకు స్థానిక ఎస్సై పోచయ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్‌ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మొబైల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్‌నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, ఇతర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# 'కాగ్నోస్పేస్'తో విద్యా రంగంలో నూతన శకం

**సంగారెడ్డి టౌన్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** విజన్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వినోద్ ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులు కాగ్నోస్పేస్ నూతన విద్యా విధానానికి సంబంధించిన ల్యాబ్ ను సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని విజన్ స్కూల్ లో ఘనంగా ప్రారంభించారు. పుస్తకాల్లోని పాఠాలను బట్టీ పట్టే విధానానికి కాలం చెల్లింది. విద్యార్థులు ప్రతి అంశాన్ని స్వయంగా ప్రయోగాలు చేస్తూ, అనుభవం ద్వారా నేర్చుకునే సరికొత్త పద్ధతికి బిట్స్-పిలానీ పూర్వ విద్యార్థులు శ్రీకారం చుట్టారు. 'కాగ్నోస్పేస్' పేరుతో వీరు రూపొందించిన వినూత్న విద్యావిధానం దేశవ్యాప్తంగా వందకు పైగా పాఠశాలల్లో విజయవంతంగా అమలవుతూ సత్ఫలితాలనిస్తోంది. కాగ్నోస్పేస్ అనేది కేవలం చదువు చెప్పే విధానం కాదు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని వెలికితీసే ఒక వేదిక. విద్యార్థులను చదువులో భాగస్వాములను చేస్తూ, వారిలో నేర్చుకోవాలనే ఆసక్తిని



పెంచడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇందులో సైన్స్, మ్యాథ్స్, రోబోటిక్స్, ఇంజినీరింగ్, టెక్నాలజీ, (ఎస్‌టిఇఎమ్), లైఫ్ స్కిల్స్ వంటి కీలక కఠినమైన సబ్జెక్టులను కూడా ఆటపాటలతో, ప్రయోగాల రూపంలో నేర్పిస్తారు. కంప్యూటర్ పాఠాలు, పుస్తకాలు, ప్రయోగ పరికరాలు అన్నింటినీ తో బోధన సాగిస్తారు. దీనివల్ల విద్యార్థులకు ప్రతి విషయంపై స్పష్టమైన, లోతైన అవగాహన కలుగుతుంది. తమ అనుభవాన్ని పంచుకుంటూ 'కాగ్నోస్పేస్ సెషన్లలో మా పిల్లలు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా పాల్గొంటున్నారని అన్నారు. ఈప్రారంభోత్సవం లో ఇష్టా గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ కార్తీ, విజన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వినోద్, ఇష్టా జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. రవికిరణ్ రెడ్డి , విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం బిట్స్ పిలాని పూర్వ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి

- **టీటీయు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్**

**సంగారెడ్డి, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** ఇన్ సర్వీస్‌లోని ఉపాధ్యాయులకు టెట్ నుండి పూర్తిగా మినాయింపు ఇవ్వాలని టి.టి.యు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో టిటియు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణకు ఐదేళ్లకు మించి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలో తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్డ్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ ఒకటో తేదీన తీర్పు ఇచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులపై ఈ ప్రభావం చూపుతోందని ఆయన అన్నారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీర్పును పునః సమీక్షించాలని కోరారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం రివ్యూ పిటిషన్




వేసి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని టిటియు సంగారెడ్డి జిల్లా పక్షాన కోరుతున్నామన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్ మాట్లాడుతూ ఆగస్టు 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ ను తప్పనిసరి చేస్తూ విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23లో స్పష్టత ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని, గత 15 సంవత్సరాలుగా ఎన్సీటీఈ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టం2009 అమలుకు పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరమని చెప్పలేదన్నారు. పైగా 2010కి ముందు నియామకమైన వారికి టెట్టు మీనాయింపు ఇచ్చినట్లు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించారని అందుకే సీనియర్ టీచర్లు ఇప్పటివరకు టెట్ పాస్ కావాలనే ఆలోచన చేయలేదని అన్నారు. జిల్లా ముఖ్యసలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దేశంలోని ఉపాధ్యాయులందరికీ ఆందోళన కలిగించే విధంగా ఉన్నందున సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని టిటియు తెలంగాణ టీచర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా పక్షాన కోరుతున్నామన్నారు. సహధ్యక్షులు శంకర్, బట్టు నర్సింహారాజు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సౌజన్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎహెస్ ఈ హెచ్ ఎస్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించాలని కోరారు.సమావేశంలో జిల్లా కార్యదర్శులు రాములు, కోటేశ్వర్, మహిళా కార్యదర్శి సుమాలిని,తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

- **డిఎస్పీ ఎన్ లింగయ్య**



**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని నారాయణపేట డిఎస్పీ ఎన్ లింగయ్య ఆదేశించారు. నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్‌ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై ముందస్తు భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

- **కలెక్టర్ పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నదని అందుకే వెనుకబడిన జిల్లాలను ఎంపిక చేసి శనివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారని అన్నారు. ఈ పథకాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీ. కె. అరుణ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో నారాయణ పేట మండలం జాజాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరు కాగా, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకం ఎంతో గొప్ప కార్యక్రమం అని, దేశంలోని 100 జిల్లాలను ఎంచుకోగా అందులో నారాయణపేట జిల్లా ఈ పథకం కింద ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి శుభ పరిణామం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద ఎంపికైన నాలుగు జిల్లాలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే మూడు జిల్లాలు నాగర్‌కర్నూల్, గద్వాల, నారాయణపేట ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం కింద మన నారాయణ పేట ఎంపిక కావడం ఈ ప్రాంత అభివృద్ధికి నాంది అన్నారు. పీఎం ధన్-ధాన్య కృషి యోజన పథకాన్ని శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని, జిల్లాలో ఈ పథకానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తామని, పథకం జిల్లాలో లాంచ్ అయిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, మాజీ ఎంపిటిసి ఆర్ .ప్రభాకర్ ,బీజేపీ ముఖ్య నేతలు నాగురావు నామాజీ, రతంగ్ పాండ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ప్రధాన కారదర్శులు తిరుపతి, లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, సిద్ధి వెంకట్ రాములు, బిజెపి నగర,మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, బిజెపి వివిధ మోర్చాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రణాళికాబద్ధంగా డీసీసీ అధ్యక్షుని ఎన్నిక

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎంపిక ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నట్లు పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్సీ నారాయణ స్వామి అన్నారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు ఎమ్మెల్సీ నారాయణ స్వామి శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సివిఆర్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్, మండల మరియు సీనియర్ నాయకులతో డీసీసీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా




క్షేత్ర స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని దాని ఆధారంగా కొత్త డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయిలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకొని ఈనెల 22న ఏఐసీసీకి నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు.జిల్లాలో మూడు రోజులపాటు తాను ఉండి కార్యకర్తల అభిప్రాయాలను స్వయంగా సేకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, మండల అధ్యక్షులు నరహరి, వీరన్న,ఆనంద్ గౌడ్, గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ లు బండి. వేణుగోపాల్, సుధాకర్, సరఫ్ నాగరాజు, విద్యా సాగర్,పోషల్ రాజేష్, రవీందర్,సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్,నాగేశ్వర్ రెడ్డి, గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్, కోట్ల మధుసూదన్ రెడ్డి, ప్రసన్న రెడ్డి, మహిమూద్ ఖురేషి, లిఖి రఘు,తదితరులు పాల్గొన్నారు.

# కందకం రోడ్డు పూర్తి చేయని గత ప్రభుత్వం

- **రూ. 15 కోట్లు ఖర్చు చేసినప్పటికీ పూర్తికాని పనులు**
- **కందకం రోడ్డుపై అధికారులతో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల,జగ్గారెడ్డి సమీక్ష**

**సదాశివపేట, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** గత 11 సంవత్సరాలుగా రూ. 15 కోట్లు ఖర్చు చేసి ఇప్పటికీ గత ప్రభుత్వం పనులు పూర్తి చేయలేకపోయారని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలోని కందకం రోడ్డు పనులపై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులతో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డి లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కందకం రోడ్డు పనులకు రూ. 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు తానే పూర్తి చేయాల్సి వస్తుంది అన్నారు. 11 సంవత్సరాల లో రూ.15 కోట్లు ఖర్చు చేసి ఇప్పటికీ పనులు పూర్తి




చేయలేకపోయారని అన్నారు. కందకం రోడ్డు ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయితే ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారని అధికారులను ప్రశ్నించారు. కందకం రోడ్డు పొడవు 2.5 కల్వర్టులతో సహా దాదాపు పని పూర్తయిందని, ఈశ్వర్ మందిర్ వద్ద 7 ఇండ్ల తొలగింపులో సమస్య ఉందని, అప్పటి ప్రభుత్వంలో బాధితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటే వారు ఒప్పుకోలేదని, దానికి బదులుగా ఇంటి స్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తారని జగ్గారెడ్డి తెలిపిన అధికారులు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ 2014లో తాను తెచ్చిన రూ. 20 కోట్ల జీవోకు 11 సంవత్సరాల తర్వాత మళ్లీ తానే ఇప్పుడు రివ్యూ చేయాల్సి వస్తుందంటే సదాశివపేట ప్రజలు ఆలోచించాలని అన్నారు. తన హయాంలో సదాశివపేటకు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిలను తీసుకువచ్చా అని, అది జగ్గారెడ్డి కెపాసిటీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఏడి, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పట్లూరి నాగరాజ్ గౌడ్,మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్,నాయకులు కోడూరి శరత్, రాయపాడు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకన్న, బిట్ల ప్రేమ్, మైనార్టీ నాయకులు చోటు బాయ్, సజీ, కలీం, సాబేర్, వాజీద్,లతీఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- **ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**
- **చర్లకోల లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

**జడ్చర్ల, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కిష్టారం గ్రామం నుండి అంబటాపూర్ వెళ్లే దారిలో ఉన్న పోతిరెడ్డి చెరువు అలుగు వరద ఉధృతిలో గురువారం గల్లంతయి మరణించిన బాలయ్య రాములమ్మ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శనివారం కిష్టారం (అంబటాపూర్) గ్రామానికి వెళ్లి మృతదేహాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకుంటామని, తొందరలోనే కిష్టారం గ్రామానికి బీటీ రోడ్ మంజూరయ్యేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ ఏకాదశ దినకర్మ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాజరై లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# ప్రణాళిక ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు
- ఏటూరునాగారం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**ఏటూరునాగారం, అక్టోబర్ 11(జనంసాక్షి) :** గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరునాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరునాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏటూరునాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూరు నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరునాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరునాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారం లో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూరు నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరునాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 14న రాష్ట్రబంద్‌ను విజయవంతం చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 11(జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ అంశంలో హైకోర్టు స్టే ఇవ్వడంపై 14న రాష్ట్ర బంద్ కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ములుగు జిల్లాలో సంపూర్ణ మద్దతు తెలుపాలని ములుగు జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మల్లంపల్లి మండల అధ్యక్షుడు జింక వేణు అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడానికి యావత్ బీసీ సమాజం పూర్తిగా ఖండిస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంలో స్టే ఇవ్వడంపై నిరసనకు దిగాలని పిలుపునిచ్చారు. 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించాలన్నారు. కోర్టులు వ్యవస్థలు మిగతా వారంతా బీసీలకు వ్యతిరేకంగా ఉన్నారని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాల మద్దతు తీసుకొని బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలోనే నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం మొదటిసారి రిజర్వేషన్ల చరిత్రలో ఇది మరువలేనిది అన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్నారు. కొట్లాడి సాధించుకున్న రిజర్వేషన్లను కాల రాశారు. ఇక ఉపేక్షించేది లేదు. పోరాటానికి సిద్ధం కావాలని రిజర్వేషన్లు సాధించుకునేంత వరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం, పల్లెబోయిన సంతోష్, మురారి విజయ్, గంధం కార్తీక్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏట మధుకర్ ఆత్మహత్య ఉదంతంలో 13 మందిపై కేసు



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్య ఉదంతంలో 13 మందిపై కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. రుద్రభట్ల సంతోష్ కుమార్, గాలి మధు, చింతకింది కమల, చెన్నూరి సమ్మయ్య, సాబీర్ అలీ, మంత్రి రమేష్, జడగాల్ల శారద, అద్దెరపల్లి రాజేశ్వరి, మానేపల్లి ప్రమీల, జంపం మారక్క, కొండపల్లి లక్ష్మి, మానేపల్లి మల్లేష్, నాయిని శైలజలపై కేసు నమోదు చేసినట్టు వివరించారు. ఈనెల 2న నీల్వాయి కొత్తగూడెం కాలనీలో దసరా వేడుకల సందర్భంగా గాలి మధు, చింతకింది కమల, చెన్నూరి సమ్మయ్య డీజే సౌండ్ సిస్టమ్‌తో పెద్ద శబ్దం చేస్తూ వేడుకలు జరుపుతుండటంతో కాలనీ ప్రజలకు అసౌకర్యం కలిగింది. దీంతో ఏట మధుకర్ 100 నంబర్‌కు ఫోన్ చేసి ఈ అసౌకర్యంపై ఫిర్యాదు చేశాడు. కొంతసమయం తరువాత గాలి మధు, చింతకింది కమల, చెన్నూరి సమ్మయ్య, మంత్రి రమేష్, మానేపల్లి మల్లేష్ మరికొందరు ఎట మధుకర్ ఇంటికి వచ్చి ఆయనపై అసభ్య పదజాలంతో దూషణలు చేశారు. దీనికి ప్రతిగా కొండపల్లి లక్ష్మి నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఎటా మధుకర్‌పై పిర్యాదు చేయగా పోలీసులు అతనిపై ఎస్సి/ఎస్టీ అఘాయిత్యాల కేసు నమోదు చేశారు. మధుకర్ బీజేపీ మండల అధ్యక్షుడిగా పనిచేస్తూ, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా కూడా పోటీ చేశాడు. రాజకీయంగా ఎదుగుతున్న మధుకర్‌ను ఎదుర్కోలేక రుద్రభట్ల సంతోష్ కుమార్, అతని అనుచరులు ఉద్దేశపూర్వకంగా అబద్ధపు కేసు పెట్టేందుకు జడగాళ్ల శారద, అద్దెరపల్లి రాజేశ్వరి, మానేపల్లి ప్రమీల, జంపం మారక్క, కొండపల్లి లక్ష్మి, మానేపల్లి మల్లేష్, నాయిని శైలజల సహకారంతో కుట్ర పన్నారని ఏట మధుకర్ కుమారుడు ఏట రవికుమార్ ఫిర్యాదు చేశాడు. శుక్రవారం ఉదయం పోలీసులు ఎటా మధుకర్‌కు ఫోన్ చేసి విచారణ నిమిత్తం స్టేషన్‌కు రావాలని తెలిపారు. అయితే, తనపై తప్పుడు కేసు నమోదైందనే మనస్తాపంతో, తీవ్ర నిరాశకు లోనై, ఆ రోజు ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి, నీల్వాయి గ్రామ అటవీ ప్రాంతానికి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏట మధుకర్ కుమారుడు ఏట రవికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు పోలీసులు వివరించారు.

### ఆత్మహత్య నేపథ్యంలో ఎస్సై అటాచ్

ఎస్సై వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఎస్సైపై చర్యలు తీసుకునే వరకు శవాన్ని దింపేది లేదని కుటుంబ సభ్యులు, బీజేపీ శ్రేణులు పట్టుబట్టడంతో నీల్వాయి ఎస్సై కోటేశ్వర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ కు అటాచ్ చేశారు. ఎస్సై చర్యలు అనంతరం మధుకర్ కుటుంబ సభ్యులు, బీజేపీ శ్రేణులు శాంతించడంతో పోస్ట్‌మార్టం కోసం తరలించారు. భారీ బందోబస్తు మధ్య అంత్యక్రియలు జరిపించారు.

## రైతుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం చేయొద్దు

- యూరియాను సకాలంలో అందించాలి
- రైతులు కొనుగోలు చేసే పనిముట్లపై జీఎస్టీ ఎత్తివేయాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు
- జిల్లా కలెక్టరేట్ లో పిఎం ధన ధాన్య కృషి యోజన వీడియో విజువల్స్ కార్యక్రమం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని, వరి ధాన్యాన్ని ఎక్కువ పండించే తెలంగాణలో యూరియాను సకాలంలో అందించలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, మిషన్ పప్పు ధాన్యాల కార్యక్రమం ప్రారంభం సందర్భంగా విజువల్ వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పప్పు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకం కావడంతో పాటు, దేశ ఆహార భద్రతకు దోహదం చేస్తుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచే దిశగా ఈ యోజనను సమర్థవంతంగా అమలు చేయాలని అని పేర్కొన్నారు. అలాగే రైతులు ఆధునిక పద్ధతులు, మట్టి పరీక్షలు, నీటి సంరక్షణ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఏది ఏమైనా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ధాన్యం ఎక్కువగా పండించే తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా చెప్పిన మాట అమలు చేసేవిధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా రైతులకు కావాల్సిన సమయంలో ఎరువులు, పురుగుమందుల కొరత లేకుండా చూడాలని, వ్యవసాయానికి రైతులు కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై జీఎస్టీ ఎత్తివేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రకృతి కారణంగా నష్టపోయిన పంటలకు ఇన్సురెన్స్ కల్పించి, రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి బాబురావు, ఏడిఏ రమేష్, ఆయా మండలాలాల వ్యవసాయ శాఖాధికారులు, రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ లీడర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జా భూమి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టాలి



- సింగరేణి యాజమాన్యానికి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి

**బెల్లంపల్లి, అక్టోబర్ 11, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో పద్మశాలి భవన్ గోడను ఆనుకొని ఉన్న సౌత్ క్రాస్ కట్ గని భూమిని దేవుడి పేరుతో కబ్జా చేయుట సరైనది కాదని సిపిఐ, కాంగ్రెస్, టిడిపి బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, అన్ని పార్టీల అఖిలపక్షం నాయకులు అన్నారు. శనివారం వారు కబ్జా భూమి వద్దకు చేరు కొని అక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని పద్మశాలి భవన్ ట్రస్ట్ వారు భూమిలోకి రెండు గేట్లు ఓపెన్ చేసి భూకబ్జాకు పాల్పడుతున్నారని, సింగరేణి యాజమాన్యం ఇట్టి భూమిని కబ్జాకి గురి కాకుండా చూడవలసిందిగా కోరారు. ప్రజా ప్రయోజ నాలకు ఈభూమిని ఉపయోగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు డిమాండ్ చేశారు. సిపిఐ, ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ సింగరేణి, ప్రభుత్వ భూములు కబ్జా చేయుటకు రియల్ ఎస్టేట్ మాఫియా పూనుకోవడాన్ని ఖండిస్తూ, ఈ భూమిని ఎట్టి పరిస్థితుల్లో కబ్జా కాకుండా అఖిలపక్షంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. పరిస్థితిలో ఈ భూమి సింగరేణి యాజమాన్యం ఆధీనంలోకి కి తీసుకోవాలి లేదా వార్డులోని పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్, టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్ర మాణిక్యం, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, టిడిపి నాయకులు బి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ జనరల్ సెక్రెటరీ ఆడెపు మహేష్, అఖిలపక్ష నాయకులు గోలేటి రాయలింగు, శనిగరపు రాజేందర్, జంజిరాల మనోహర్, కుమ్మరి శంకర్, ప్రదీప్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

## ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

- 81 కోట్లతో కోర్టు భవనానికి శంకుస్థాపన
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్11 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించామని, కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కలెక్టర్ పరామర్శ



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 11 (జనం సాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ చిత్రపటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పరామర్శించి నివాళు లర్పించారు. శనివారం హన్మకొండ లోని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసంలో పూలమాలవేసి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీని ఆపేందుకే సంతకాల సేకరణ

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ అక్టోబర్ 11 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ చేపట్టిన ఓటు చోరీ కార్యక్రమాన్ని ఆపేందుకే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యకర్తలు, నాయకుల డిక్లరేషన్లు సంతకాల ద్వారా సేకరించనున్నట్లు తెలిపారు. బిజెపి ఓటు దొంగతనాన్ని ఎండగట్టేందుకే ఈ సంతకాల సేకరణ చేపట్టినట్లు ప్రజలను చైతన్య పరుస్తూ సంతకాలను సేకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 11(జనంసాక్షి):** గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరికి పాల్పడి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. ఓటు చోరిపై ప్రజాభిప్రాయ సేకరణలో బాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజల నుండి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లేని ఓట్లను సృష్టించి బీజేపీ పార్టీకి అనుకూలంగా ఓట్లను మార్చుకొని అధికారంలో వచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాల్సి అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థాగత ఎన్నికలలో ఓటు అనేది చోరికి పాల్పడకుండా ఎన్నిక సంఘం సరైన ప్రణాళికను సిద్ధం చేయాలని డిమాండ్ చేశారు. ఓటు అనే ఆయుధాన్ని ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఛైర్మెన్ జంగం కళ, వైస్ చైర్మెన్ సాగర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, గొపతి రాజయ్య, మహంకాళి శ్రీనివాస్, గోపు రాజం, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో కోయంబత్తూరుకు జాన్సన్ నాయక్




**ఖానాపూర్ టౌన్ అక్టోబర్11(జనం సాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి కోయంబత్తూరుకు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ బయలుదేరి వెళ్లారు. ప్రతిష్టాత్మక 10వ ఎఫ్ఎంఏఈ నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ కాంపిటీషన్ 2025 ప్రారంభోత్సవానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం కోయంబత్తూరులోని కుమారగురు ఇన్‌స్టిట్యూషన్స్ లో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ పోటీల్లో తెలంగాణ ప్రతినిధిగా కేటీఆర్ పాల్గొనడం గర్వకారణమని జాన్సన్ నాయక్ తెలిపారు. యువతలో ఆవిష్కరణా దృక్పథం, టెక్నాలజీ పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఈ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల వాయిదాతో పరిస్థితులను చక్కదిద్దుకునే పనిలో కాంగ్రెస్ నేతలు

- **అధికార పార్టీకి తలనొప్పిగా మారిన గ్రూపు రాజకీయాలు**

**పెనుబల్లి, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా రాజకీయ పార్టీలు మరింత సన్నద్ధత కావడానికి అవకాశం ఏర్పడింది, సాధారణంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి స్థానిక ఎన్నికలను ఎదుర్కోవడం నల్లేరు మీద నడకలా ఉంటుంది,కానీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రాజకీయ వాతావరణం అనుకూలంగా కనిపించడం లేదని చాలా మంది అభిప్రాయపడుతున్నారు, హైకోర్టు స్థానిక ఎన్నికలను కచ్చితంగా నిర్వహించాలని మార్గ నిర్దేశం చేయడంతో, తప్పని పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల పేరుతో పరిస్థితులను తమకు అనుకూలంగా మలుసుకొని ఎన్నికలకు సమాయత్తమైంది. రాజ్యాంగపరమైన ఆటంకాలతో బీసీ రిజర్వేషన్లకు అదే హైకోర్టు అడ్డంకిగా మారడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలోకి వెళ్లింది,ఎన్నికల వాయిదా వల్ల దొరికిన సమయాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవడానికి స్థానికంగా రాజకీయ నాయకులు కసరత్తులు మొదలుపెట్టారు. పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి గ్రూపు రాజకీయాలు తలనొప్పిగా



మారాయి,మరోపక్క అత్యధిక ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పేర్కొంటున్నారు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు తమ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి, మండలంలో బీజేపీ, వామపక్షాలు ఎన్నికలను ప్రభావితం చేసే స్థితిలో లేవు,కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గట్టి పోటీనిస్తుంది,పక్కా గృహాలు, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూరుస్తాయని అధికార పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు, మండల స్థాయిలో ఉన్న గ్రూపు రాజకీయాలను చక్కదిద్దకపోతే పరిస్థితులు అధికార పార్టీకి అననుకూలంగా మారే అవకాశం ఉంటదని రాజకీయాలను బయట నుంచి పరిశీలిస్తున్న వారినుంచి అభిప్రాయం వ్యక్తం అవుతుంది, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వివిధ గ్రామాల్లో చాలామంది కాంగ్రెస్,టీడీపీ పార్టీ నాయకులు అధికార పార్టీలో చేరారు,మొన్న సాధారణ ఎన్నికలకు ముందు అటువంటివారిలో కొద్దిమంది మాత్రమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు,అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రతిపక్ష పార్టీ నుంచి ఎటువంటి చేర్పులు జరగలేదు, దీంతో మండలంలో అనేక గ్రామాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులుగా బలమైన నాయకులు ఉన్నారు,కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన ఎంతో మంది గ్రామస్థాయి నాయకులు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారు,కాంట్రాక్టర్లుగా ఉన్న కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల అనంతరం అధికార పార్టీలోకి చేరేందుకు ప్రయత్నించినా గ్రామాల్లో ఉన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఎవరినీ చేర్చుకోలేదు,కొన్ని గ్రామాల్లో అనుభవం ఉన్న నాయకుల కొరత కూడా అధికార పార్టీకి ఎదురవుతుంది,స్థానిక ఎన్నికల్లో గెలవాలంటే గ్రామాల్లో ప్రజలతో సుదీర్ఘకాలం సంబంధాలు ఉన్న నాయకులు అవసరం ఎంతైనా ఉంటుంది,కొన్ని గ్రామాల్లో గ్రామ స్థాయి నాయకులు ప్రజలతో మమేకం కాలేక పోతున్నారు,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని నాయకుల్లో ఉన్న విభేదాలను రూపుమాపి ఏకతాటి మీదకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తే పార్టీ పుంజుకునే అవకాశం ఉందని అధికార పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## మునిగల నాగేశ్వరరావుకు న్యాయం చేయండి



**మణుగూరు, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** గుత్తేదారుల చేతిలో రక్షక భటులు కీలు బొమ్మలుగా మారారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు పేర్కొన్నారు. శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్లోనే సామాన్యులకు రక్షణ కరువైందని అన్నారు. వివరాల్లోకి వెళితే మణుగూరు మండలం కమలాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మునిగల నాగేశ్వరరావు వ్యవసాయ పనుల కోసం కమలాపురం వైపు ద్వి చక్ర వాహనంపై వెళుతుండగా ఇసుక లారీలు అతని మీదికి దూసుకు రావడంతో పక్కకు తప్పుకొని ప్రాణాలను దక్కించుకున్నాడు. ఇసుక లారీల వేగాన్ని నియంత్రించాలని సంబంధిత ఇసుక ర్యాంపు కాంట్రాక్టర్ గంటా రమేష్ కు ఫోన్ చేసి ఇసుక లారీల అతివేగం వల్ల తనకు తృటిలో ప్రమాదం జరిగిందని తెలుపగా.. ఇష్టానుసారమైన పదజాలంతో దూషిస్తూ నా సంగతి ఏమిటో నీకు చూపిస్తాననీ ఫోను కట్ చేశాడు. ఆ తరువాత సిఐ నాగేశ్వరరావు ను స్టేషన్ కు రమ్మని పిలిచాడు. ప్రజలలో పోలీసులపై నమ్మకం కోల్పోకముందే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ జెడ్పీ టీసీ పోశం నరసింహ రావు, కర్రి నాగేశ్వర రావు,కుంటా లక్ష్మణ్, యాదగిరి గౌడ్ నాయకులు కార్యకర్తలు ఆయన వెంటా ఉన్నారు.

## ఈనెల 14న మాడ్గులపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరం

- **మండల పశువైద్యాధికారి వినయ్ కుమార్**



**మాడ్గులపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** పశుసంవర్ధక శాఖ, ప్రాథమిక పశువైద్యశాల మాడ్గులపల్లి ఆధ్వర్యం లో ఈనెల14 న మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ప్రత్యేక ఉచితపశువైద్యశిబిరము నిర్వహించనున్నట్లు మండలపశువైద్యాధికారి రుద్రాక్షి వినయ్ కుమార్ తెలిపారు. ఉదయం7.30 నుండిమాడ్గులపల్లిపశువైద్యశాలలో ప్రత్యేక పశు వైద్యశిబిరం నిర్వహించి ప్రతి పశువును పరిశీలించి ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే అవసరమైన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. దూడలకు, పశువు లకు(ఆవులు, గేదెలు) నట్టలనివారణ మందులు ఇచ్చి ఆవులు గేదెలలో చూడి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలికంగా ఎదకు రాని పశువులను గుర్తించి ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి గర్భకోశ చికిత్స చేయడం జరుగుతుందన్నారు. చూడునిలవని పశువులను ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి చికిత్స అందించడంతోపాటు పశువులకు ఇతర ఏ విధమైన ఆరోగ్యసమస్యలు ఆవులలో, గేదెలలో ఉన్నట్లయితే పరీక్ష చేసి అవసరమైన చికిత్స చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. పశువైద్య కార్యాలయం ఆవరణలో ఉన్న ట్రేవిస్( పశువుల బోను)దగ్గరికి పశువులను తీసుకొని వచ్చి పశుపోషకులు, రైతులు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు.

## విద్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి

**తలకొండపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు దేవకి గార్డెన్లో శనివారం ప్రెషర్ డే,ను ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ మాధవరావు అధ్యక్షతన నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమానికి ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,ఎన్నారై ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాసరెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కళాశాలలో చదువుతున్న మొదటి బ్యాచ్ కాబట్టి కళాశాల చరిత్రలో నిలిచిపోయే విధంగా మీరు జీవితంలో గొప్ప విజయాలను సాధించాలని సూచించారు.నూతన ప్రభుత్వ కళాశాలకు ఉన్నతి అండ్ శిక్ష ఫౌండేషన్ ద్వారా ఇటీవల సుమారు రూ,5 లక్షలతో ఫర్నిచర్, విద్యార్థులకు డ్రస్సులు, ఫోటో ఐడి కార్డ్స్,నోట్ బుక్స్ అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల నిర్మాణానికి మా ఫౌండేషన్ ద్వారా సహకారాన్ని అందిస్తామని చెప్పారు.ప్రతి విద్యార్థి ప్రణాళికబద్ధంగా చదువుతూ కళాశాలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని పేర్కొన్నారు. అంతకముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చాంప్లా నాయక్,ఆమనగల్ సంఘ సేవకుడు పురంశెట్టి రాము,ఏఎంసీ డైరెక్ట్ అంజయ్య గుప్తా,తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, చీపునుంతల మాజీ సర్పంచ్ రఘుపతి,శ్రీరాములు,కళాశాల సిబ్బంది ఎన్ సి హెచ్ కృష్ణకాంత్,షణ్ముఖ రెడ్డి, సాయి రనిషా,విజయ్ కుమార్,సంతోష్ కుమార్, సంకు పరమేష్, ఎన్ వెంకన్న, ఆర్పద్మ, వి.గార్గేయి, బి.యాదయ్య, శ్రీనివాస్, విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బీజేపీ ఒంటరి పోరాటం

- **నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి**



**చౌటుప్పల్, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ఎవరితో ఎలాంటి పొత్తులు లేకుండా ఒంటరిగా పోటీ చేస్తుందని నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు. చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో హెూటల్ హైవే 9లో శుక్రవారం మున్సిపల్ ముఖ్య నాయకులు,బూత్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కదారి కల్పన, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, సీనియర్ నాయకులు ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, మాజీ సర్పంచ్ రమణగోని దీపిక, నాయకులు ఆలే చిరంజీవి, జిల్లా మాజీ కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, కడవేరు పాండు, కడారి ఐలయ్య యాదవ్, చికూరి ప్రభాకర్, తూర్పునూరి నరసింహ, చీకూరి వెంకటేశం, పర్నే శ్రీనివాస్ రెడ్డి, బండారు మహేందర్ రెడ్డి, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, ఊదరి రంగయ్య, ఉష్కాగుల నాగరాజు, వరగంటి భాను ప్రకాష్, బడుగు ధనుంజయ, గుండబోయిన వేణు, వంగాల రమాకాంత్, తోకల సాయికుమార్, బుడ్డ సురేష్, సభ్యులు బి. రాజశేఖర్ గౌడ్, మలిగే రవి, . దామోదర్ రెడ్డి, సురేష్, శ్రీనివాస్, భరత్, శేఖర్, సత్తిరెడ్డి, నరేష్, ఆనంద్, సంపత్, స్వామి, హరికృష్ణ, అనంతరెడ్డి, దుర్గయ్య, భాస్కర్, గణేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తులో నైపుణ్యం ప్రణాళికతో ముందుకు వెళ్లాలి

- **సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

**సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీస్ సిబ్బంది సంక్షేమం, ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండటం, రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై నిఘా, సాంకేతిక సద్వినియోగం, పోలీసు లక్ష్యాలు, ఉద్దేశ్యం అంశాలపై శనివారం డీఎస్పీలు, సీఐ స్థాయి అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ సమీక్ష నిర్వహించారు.ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసింగ్ నిర్వహించగలమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన పారదర్శకమైన పోలీస్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ అత్యాధునికమైన సాంకేతికత కలిగి ఉందని తెలిపారు.క్షేత్రస్థాయిలో పోలీసు విధులను ఇన్స్పెక్టర్లు, డిఎస్పీలు నిశిత పర్యవేక్షణ చేస్తేనే ఆధునిక పోలీసింగ్ విజయవంతంగా ముందుకు వెళుతుందని, సాంకేతికమైన సేవలను విస్తృతపరచవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతా చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు




నిర్వహించాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు,సీఐలు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అభివృద్దే లక్ష్యం

- **అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** ఖమ్మం నగరాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని 42వ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 43.35 లక్షలతో చేపట్టనున్న కొత్త వాటర్ లైన్ ఏర్పాటుకు, రూ. 50 లక్షలతో చేపట్టనున్న రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన దిశగా సూపర్ పాలన అందిస్తుందని అన్నారు. 42వ డివిజన్ ను అభివృద్ధి చేసేందుకు కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి, కాంగ్రెస్ నాయకుడు శేషగిరి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు. ఖమ్మం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరి, కాంగ్రెస్ నాయకుడు పాకాలపాటి శేషగిరి, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో రైతన్నలకు అపార నష్టం

- **నేలవాలిన వరి పొలాలు ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

**మాడ్గులపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ అకాల వర్షాల కారణంగా రైతులు వ్యాయా ప్రయోసల కోర్చి ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంట పొలాలు తీర కోత దశకు వచ్చే సమయంలో వర్షాల కారణంగా వీచిన ఈదురుగాలులతో నేలవాలయి. నేల వాలిన పంట పొలాలను చూసి రైతులు ఆందోళన చెందుతున్నారు. మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామ పరిసరాలలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తీవ్రంగావీచిన గాలికి దాదాపు 30 నుండి 40 ఎకరాలలో రైతులు సాగుచేసిన పంట పొలాలు నెలవాలి పోయాయి. వరి పంటలు నేల వాలాడం వల్ల రైతులకు దాదాపు 20 లక్షల పంట నష్టం చవిచూడాల్సి వస్తుందని భారత రాష్ట్ర సమితి మండల నాయకుడు, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం తవిటి సైదులు రైతులు తవిటి లక్ష్మణ్ నరహరి లింగయ్య వెంకన్న ఎం.సైదులుటి.సైదులు ,రాంబాబు ,నాగయ్య, లు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంటలు తీరా చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల కారణంగా వరి పంటలు నెలవాలి పోవడంతో ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నామన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించిపంట నష్టపరిహారం అందించి రైతులను



ఆదుకోవాలని కోరారు.

## భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని లక్ష్యాలను సాధించాలి

**సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొని ఎస్బీఐ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఎస్బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఏస్బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ సర్కిల్ నల్గొండ మాడ్యూల్ రీజినల్ కాన్ఫరెన్స్ కు ఆయన ముఖ్య అతిథిగా




హాజరై మాట్లాడారు. ఆఫీసర్స్ అందరూ ఐక్యతతో పని చేసి బ్యాంక్ అభివృద్ధితో పాటు కస్టమర్లకు విలువైన సేవలు అందించాలని అన్నారు.ఆఫీసర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.బ్యాంక్ నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తూ ఆర్థిక లావాదేవీలు, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆఫీసర్స్, మేనేజ్మెంట్ మధ్య సత్సంబంధాలు, పని విధానం,బెనిఫిట్స్, స్కిల్స్ డెవలప్మెంట్ గురించి వివరించారు. ఎస్బిఐఓఏ హైదరాబాద్ సర్కిల్ జనరల్ సెక్రటరీ, ప్రెసిడెంట్లు ఆంజనేయ ప్రసాద్, హట్కర్ శంకర్ మాట్లాడుతూ ఆఫీసర్లకు ఏ సమస్య వచ్చిన యూనియన్ తరపున అండగా ఉంటామని తెలిపారు.ఆఫీసర్లందరూ ఐక్యతతో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ హైదరాబాద్ సర్కిల్ జిఎం సతీష్ కుమార్, డీజీఎం అండ్ సిడిఓ పంకజ్ ప్రియదర్శి, డీజీఎం ఏవో నల్లగొండ బినోద్ కుమార్ సిన్హా, రీజనల్ మేనేజర్లు బోండా అనిల్ కుమార్, బి.రాజశేఖర్, కట్ట శివకృష్ణ బాబు, కార్యక్రమ నిర్వాహకులు నల్గొండ ఏవో డీజీఎస్ శ్రామిక్, రీజనల్ సెక్రటరీలు,యూనియన్ నాయకులు,ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర

- **టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**నిజామాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనం సాక్షి) :** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. నిజామాబాద్ నగరంలోని ఆర్అండ్ అతిథి గృహంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆశ్రయించి అప్పీల్ చేసే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయి బీజేపీ అని ఆరోపించారు. బనకచర్ల, బీసీ రిజర్వేషన్లపై బీజేపీ – బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు.



బనకచర్ల విషయంలో మంత్రి హరీష్ రావు మురికిని కడుక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బనక చర్ల జీవోలు వెలువడ్డాయని పేర్కొన్నారు. ఆంధ్రా హక్కులను కాపాడతానన్నది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్ తో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ చెట్టాపట్టాలేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారని, ప్రజల హక్కుల విషయంలో మాత్రం మౌనం వహించారని మండిపడ్డారు. బనక చర్లపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో వివరించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయమని పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఈ విషయంలో మూడు ఆర్డినెన్స్ లు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీల నోటి కాడ ముద్దను లాగే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. హైదరాబాద్ నుంచి ముంబై వయా నిజామాబాద్ రైల్వే లైన్ విషయమై సీఎం చర్చించానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిపారు. కామారెడ్డి బీసీ సభ తప్పకుండా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విపణి




# పేరులో చిన్న మార్పు పతనమైన బీర్ల కంపెనీ!

**న్యూఢిల్లీ:**విజయవంతంగా.. లాభాలను గడిస్తూ దూసుకెళ్తున్న కంపెనీ, బ్రాండ్ పేరులోని చిన్న పదాన్ని తొలగించడం వల్ల ఊహకందని నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. వినడానికి ఈ మాట కొంత వింతగా ఉన్నా..ఇది నిజమే. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఇక్కడ తెలుసుకుందాం. గత దశాబ్దంలో విజయవంతమైన స్టార్టప్ సంస్థల్లో బిరా 91 ఒకటి. ఇది ఒక ప్రసిద్ధ క్రాఫ్ట్ బీర్ బ్రాండ్. 2023 చివరలో ఈ కంపెనీ ఐపీఓ కోసం సిద్ధమైంది. అయితే లిస్టింగ్ నిబంధనలను పాటించడానికి.. బీ9 బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (బిరా 91 మాతృ సంస్థ) నుంచి ప్రైవేట్ అనే పదాన్ని తొలగించి.. బీ9 బెవరేజెస్ లిమిటెడ్‌గా పేరు మార్చుకుంది. దీని కోసం 2024 జనవరిలో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద పేరును మార్చుకుంది. ఈ చర్య కంపెనీ నష్టాల్లోకి కూరుకుపోయేలా చేసేసింది.కంపెనీ కొత్త పేరుతో తెరమీదకు రావడంతో.. అన్ని రాష్ట్రాల్లో బిరా 91 అమ్మకాలను చాలామంది నిషేధించారు. దీనికి కారణం కొత్త పేరు.. పాత కంపెనీదే అని నమ్మకపోవడం. అమ్మకం దారులు ప్రతి ఒక్క వేరియంట్‌కు కొత్త చట్టపరమైన ఆమోదాలు, లేబుల్ ఆమోదాలు, ఉత్పత్తి రిజిస్ట్రేషన్లు, కొత్త లైసెన్స్‌లను డిమాండ్ చేశారు. వీటిని జారీ చేయడంలో అధికారిక జాప్యం కోలుకోలేని దెబ్బ కొట్టింది.ఒకదాని తర్వాత ఒకటి సమస్యలకు దారితీసింది. దీంతో పంపిణీ మొత్తం ఆగిపోయింది. కోట్ల విలువైన ఉత్పత్తి.. గిడ్డంగుల్లోనే ఉండిపోయింది. మొత్తం మీద కంపెనీ రూ. 700 కోట్ల కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఉత్పత్తి కూడా చాలా వరకు తగ్గిపోయింది. ఇందులో పెట్టుబడిపెట్టడానికి వచ్చిన సంస్థలు కూడా వెనకడుగు వేశాయి.

# ఈటీఎఫ్‌లు రయ్..రయ్..

- ఒక్క నెలలోనేనాలుగింతలైన పెట్టుబడులు
- బంగారం ధరలు పెరగడమే కారణం




**అంతర్జాతీయంగా అనిశ్చితి పెరగడం, పసిడి ధర పరుగులు పెడుతుండటంతో పెట్టుబడిదారుల ఆసక్తి మారుతోంది. ఈక్విటీల నుంచి బంగారంలోకి పెట్టుబడులను మారుస్తున్నారు. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లోకి వచ్చిన నిధుల ప్రవాహం ఈ విషయాన్ని రుజువు చేస్తోంది.**

**న్యూఢిల్లీ:**ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఇది అత్యధికం. దీంతో మ్యూచువల్ ఫండ్ల నిర్వహణలో ఉన్న గోల్డ్ ఈటీఎఫ్‌ల ఆస్తుల విలువ (ఏయూఎం) రూ.90,000 కోట్లను మించింది. దీంతోపాటు వెండి ఈటీఎఫ్‌లకూ గిరాకీ పెరిగింది. పెట్టుబడిదారులు వైవిధ్యం కోసం విలువైన లోహాల వైపు మొగ్గు చూపుతున్నారనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తోంది. శుక్రవారం భారతీయ మ్యూచువల్‌ఫండ్ల సంఘం (యాంఫీ) ఈ వివరాలను వెల్లడించింది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి నిధుల ప్రవాహం సెప్టెంబరులో రూ.30,421 కోట్లుగా నమోదైంది. అంతర్జాతీయ అస్థిరత, మార్కెట్ అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించడంతో, వీటిల్లోకి నిధుల ప్రవాహం తగ్గింది. సెప్టెంబరులో మ్యూచువల్ ఫండ్ల ఆధ్వర్యంలోని ఏయూఎం రూ.75.61 లక్షల కోట్లకు చేరింది. ఆగస్టులో ఇది రూ.75.19 లక్షల కోట్లుగా ఉంది. మొత్తం పోర్ట్‌ఫోలియోల సంఖ్య 25.19 కోట్లకు చేరింది. గత నెలలో కొత్తగా 30.14 లక్షల ఫోలియోలు జతయ్యాయి. రిటెయిల్ ఫోలియోలు (ఈక్విటీ, హైబ్రిడ్, సొల్యూషన్ ఓరియంటెడ్ పథకాలు) 19.81 కోట్లకు పెరిగాయి. హైదరాబాద్ బులియన్ విపణిలో మేలిమి (24 క్యారట్ల) బంగారం 10 గ్రాముల ధర శుక్రవారం తొలిసారిగా రూ.1,25,000ను అధిగమించింది. రాత్రి 11.30 గంటలకు రూ.1,25,190 వద్ద స్థిరపడింది. కిలో వెండి ధర రూ.1,66,100 వద్ద ఉంది. క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్) ద్వారా గత నెలలో రూ.29,360.66 కోట్ల రికార్డు పెట్టుబడులు వచ్చాయి. మొత్తం సిప్ ఏయూఎం రూ.15.52 లక్షల కోట్లకు చేరింది. సిప్ ఖాతాల సంఖ్య 9.25 కోట్లకు పెరిగింది.ప్రజల వద్ద రూ.337 లక్షల కోట్ల బంగారం: 2025లో ఇప్పటివరకు పసిడి విలువ 62% పెరగడంతో, భారత్‌లో ప్రజల వద్ద ఉన్న బంగారం విలువ 3.8 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.337 లక్షల కోట్ల)కు చేరిందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది. దేశ జీడీపీలో ఇది 89 శాతానికి సమానమని పేర్కొంది.

**తనఖా రుణాలు రూ.15 లక్షల కోట్లకు!**

బంగారం ధర దాదాపు ఏడాదిన్నర కాలంలోనే రెట్టింపు అయింది. దీంతో ఆభరణాలను కొనుగోలు చేయలేని పరిస్థితి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఎదురవుతోంది. ఆభరణాల విక్రయాలు తగ్గినట్లు వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో బంగారం ఆభరణాల తనఖా వ్యాపారం మాత్రం అనూహ్యంగా పెరుగుతోంది. ఆభరణాలు తనఖా పెట్టుకుని, అప్పులు ఇచ్చే సంస్థల వ్యాపారం శరవేగంగా విస్తరిస్తోంది. పసిడి ధర బాగా పెరిగినందున, గతంతో పోల్చితే బంగారంపై అప్పుగా ఎక్కువ సొమ్ము లభిస్తోంది. అందుకే ఎంతో మంది తమ అవసరాలకు ఆభరణాలను తనఖా పెట్టి అప్పులు తీసుకుంటున్నారు. 10 గ్రాముల బరువు ఉన్న 22 క్యారెట్ల పసిడి ఆభరణాన్ని తనఖా పెడితే బ్యాంకులు రూ.70-75 వేల వరకు అప్పు ఇస్తున్నాయి. బ్యాంకింగేతర సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు ఇంకా అధికంగా రూ.80- 85 వేలు మంజూరు చేస్తున్నాయి. బంగారం ఆభరణాల తనఖా మార్కెట్లో బ్యాంకులు మళ్లీ క్రియాశీలకంగా మారుతున్నాయి. కొంతకాలంగా ఈ విపణిలో ఎన్‌బీఎఫ్‌సీలు తమ వాటా గణనీయంగా పెంచుకున్నాయి. బ్యాంకులు కార్పొరేట్, వ్యవసాయ, వ్యక్తిగత రుణాలపై దృష్టి సారిస్తూ ఆభరణాల రుణాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఎన్‌బీఎఫ్‌సీలకు కలిసొచ్చింది. ఇటీవల కాలంలో మళ్లీ బ్యాంకులు పసిడి ఆభరణాల తనఖా రుణాలు అధికంగా ఇస్తున్నాయి. ఆభరణాలు తనఖా పెట్టుకుని బ్యాంకులు జారీచేసిన రిటెయిల్/ వ్యక్తిగత రుణాలు ఈ ఏడాది మార్చి నాటికి 18 శాతానికి పెరిగాయి. ఏడాది క్రితం ఈ వాటా 11 శాతమే. ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చిన పసిడి రుణాలు ఈ ఏడాది మార్చికి రూ.2.4 లక్షల కోట్లకు చేరాయి. ఈ విభాగంలో ఏటా 41% వృద్ధి నమోదవుతోంది. పసిడి రుణాల మార్కెట్లో నాలుగు అగ్రగామి ఎన్‌బీఎఫ్‌సీలకు 81% వాటా ఉండటం ప్రత్యేకత. పసిడి ధరలు దూసుకెళ్తున్నట్లే, వాటి తనఖాపై తీసుకునే రుణాల మార్కెట్ పరిమాణమూ విస్తరిస్తోంది. ఈ ఏడాది మార్చిలో రూ.11.8 లక్షల కోట్లుగా ఉన్న పసిడి రుణాల మార్కెట్, 2026 ఏడాది మార్చి నాటికి రూ.15 లక్షల కోట్లకు చేరుకుంటుందని కన్సల్టింగ్ సేవల సంస్థ ఇక్రా తాజాగా అంచనా వేసింది. '2027 మార్చికి ఈ స్థాయికి చేరుకునే అవకాశం ఉంద'ని 2024 సెప్టెంబరులో సంస్థ అంచనా వేసింది. కానీ ఈ సంఖ్య అనూహ్యంగా పెరిగింది. 2027 మార్చి నాటికి ఈ విపణి విలువ రూ.18 లక్షల కోట్లకు చేరుకోవచ్చని తాజా అంచనాలు పేర్కొంటున్నాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.05 | ₹ 5.07 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,13,900 (22 క్యారెట్లు) | ₹ 1,24,260 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,87,000

# పసిడి బాటలోనే.. వెండి కూడా..


- ధరలు ఇంకా పైపైకి..

**న్యూఢిల్లీ:**ఇప్పటికే రికార్డు గరిష్టాలకు చేరిన వెండి ధరలు మరింత పెరగనున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. వచ్చే సంవత్సరంలో ఔన్స్‌కు 60 డాలర్ల వరకు పెరిగే అవకాశముంది.ఇది సంవత్సరానికి సుమారుగా 20% పెరుగుదలను సూచిస్తుందని ఎంకే వెల్త్ మేనేజ్‌మెంట్ తెలిపింది. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు చెందిన ఈ వెల్త్ అడ్వయిజరీ సలహా విభాగం ప్రకారం.. ప్రస్తుతం మార్కెట్‌లో 20 శాతం సరఫరా లోటు నెలకొన్న నేపథ్యంలో బలమైన పారిశ్రామిక డిమాండ్ వల్ల బుల్లిష్ దృక్పథం కొనసాగుతుందని అంచనా వేస్తోంది.వెండి పెట్టుబడిదారులు ఇప్పటికే 2025 క్యాలెండర్ సంవత్సరంలో 90% లాభాన్ని సాధించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో, వెండి ధరలు ఔన్స్‌కు 49 డాలర్ల వద్ద స్థిరంగా ఉన్నాయి. రాజకీయ, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న నేపథ్యంలో సురక్షితమైన ఆస్తులకు డిమాండ్ పెరిగిపోవడం వల్ల వెండి ధరలు రికార్డు గరిష్టస్థాయికి చేరాయి. కామెక్స్ వెండి ఇప్పటివరకు సుమారు 70% పెరిగింది. ఎంసీఎక్స్ వెండి సుమారు 71% పెరిగింది.

# రోహిత్ చేతికి టెస్లావై కారు

- ఎలాన్ మస్క్ రీపోస్ట్..

ప్రముఖ క్రికెటర్ రోహిత్ శర్మ.. ఇటీవల టెస్లా మోడల్ వై కారును కొనుగోలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.ఈ సందర్భంగా టెస్లా చేసిన ఒక ట్వీట్ ఎలాన్ మస్క్ దృష్టిని ఆకర్షించింది. "టెస్లా ప్రకటన చేయవలసిన అవసరం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో 45 మిలియన్ల మంది అనుచరులను కలిగి ఉన్న రోహిత్ శర్మ (భారత జాతీయ క్రికెట్ జట్టు కెప్టెన్) కొత్త టెస్లా మోడల్ వై కొనుగోలు చేశారు". అనే పోస్టు టెస్లా సహ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ దృష్టిని ఆకర్షించడంతో.. దానిని రీపోస్ట్ చేశారు. ఎక్కువమంది ఫాలోవర్స్ ఉండటం చేత ఈ కారు గురించి అందరికి తెలుస్తుందనే ఉద్దేశ్యంతో కంపెనీ ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. టెస్లా మోడల్ వై అనేది.. ప్రస్తుతం భారత మార్కెట్లో అందుబాటులో ఉన్న టెస్లా ఏకైక మోడల్. ఎంట్రీ లెవల్ మోడల్ వై రియర్-వీల్ డ్రైవ్ వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు (ఎక్స్-షోరూమ్), లాంగ్ రేంజ్ వెర్షన్ రూ. 67.89 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. రెండు మోడళ్ల డెలివరీలు 2025 మూడవ త్రైమాసికంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రెండు వెర్షన్‌లు దాదాపు 295 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే ఒకే ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందుతాయి. పర్ఫామెన్స్ విషయానికి వస్తే.. టెస్లా మోడల్ వై బేస్ %=ఔణ% మోడల్ 5.9 సెకన్లలో 0 నుంచి 100 కిమీ/గం వేగాన్ని అందుకుంటుంది, అయితే లాంగ్ రేంజ్ వెర్షన్ కొన్ని 5.6 సెకన్లలో ఈ వేగాన్ని చేరుకుంటుంది. అయితే వీటి టాప్ స్పీడ్ 201 కిమీ/గం.



# ట్రంప్‌కు 79.. అతని గుండెకు 65'..

- వైట్ హౌస్ ప్రకటన

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారని వైట్ హౌస్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ట్రంప్ గుర్తింపు పొందారు.ట్రంప్ గుండె వయస్సు అతని వయస్సు కన్నా 14 ఏళ్లు చిన్నదిగా ఉన్నదని వైట్‌హౌస్ వైద్య వర్గాలు పేర్కొన్నాయి.గత జనవరిలో వైట్ హౌస్‌లో తిరిగి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన 79 ఏళ్ల ట్రంప్ తన పరిపాలనలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు.'ట్రంప్ అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారు. అతని గుండె ఎంతో చక్కగా పనిచేస్తున్నదని ట్రంప్ వ్యక్తిగత వైద్యుడు సీన్ బార్బబెల్లా తెలిపారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు. ట్రంప్ తన అంతర్జాతీయ ప్రయాణానికి ముందుగా కోవిడ్-19 బూస్టర్ టీకాలు తీసుకోవడంతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మంచి రోగనిరోధక శక్తి పొందారని కరోలిన్ లీవిట్ తెలిపారు. ట్రంప్ గుండె పనితీరు అతనికన్నా 14 ఏళ్ల చిన్నవయసులో అంటే 65 ఏళ్ల వయసులో ఉన్న గుండె మాదిరిగా చురుకుగా పనిచేస్తున్నదన్నారు.ట్రంప్ ఆరోగ్యంపై ఏడాదిగా పలు వార్తలు వెలువ డుతున్నాయి. 2024 ఎన్నికల సమయంలో నాటి అధ్యక్షుడు జో బైడెన్ వయసు, ఆరోగ్యంపై అప్పటి ప్రత్యర్థి ట్రంప్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలోనే బైడెన్ అధ్యక్ష పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ సమయంలో ట్రంప్ తాను ఆరోగ్యంపరంగా ఫిట్‌గా ఉన్నానని ప్రకటించుకున్నారు. తాజాగా ట్రంప్ మేరీల్యాండ్‌లోని బెథెస్డాలోని వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరు నెలల తర్వాత ట్రంప్ చేయించుకున్న వైద్య పరీక్షల్లో కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉందని వెల్లడయ్యింది.గత జూలైలో అధ్యక్షుడు ట్రంప్ తన కాళ్ల దిగువ భాగంలో వాపు, కుడి చేతిలో గాయాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించింది.

# ఏడు యుద్ధాలను ముగించాను

## అందుకోసమైనా నోబెల్ వచ్చి ఉండాల్సింది.. ట్రంప్ నిట్టూర్పు..




**వాషింగ్టన్:**నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరీనా మచాడోకు ఆ గౌరవం దక్కిన సంగతి తెలిసిందే.అయితే ఆమెకు గతంలో తాను పలు సందర్భాల్లో సహాయం చేశానని ట్రంప్ అన్నారు. అలాగే, తన నాయకత్వంలో ఏడు యుద్ధాలను ముగించానని.. అందుకోసమైనా తనకు నోబెల్ రావాల్సిందని ట్రంప్ అభిప్రాయపడ్డారు. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి ఇవాళ నాకు ఫోన్ చేశారు. మీ గౌరవార్థమే నేను ఈ బహుమతిని అందుకున్నానని, మీరు దీనికి అన్నివిధాల అర్హులు అని ఆమె నాతో అన్నారు. అప్పుడు.. అలాగైతే నాకే ఇవ్వండి అని మాత్రం నేను అనలేదు. కానీ, ఆమె అలా అనేసి ఉండొచ్చు.. అంటూ సరదా వ్యాఖ్యలు చేయడంతో అక్కడ నవ్వులు పూశాయి.మరియా కొరీనా మచాడోకు గతంలో ఎన్నోసార్లు నా సాయం అందుకుంది. వెనిజులా సంక్షోభ సమయంలో ఎంతో సహాయం చేశా. ఏదైతేనేం లక్షల మందిని రక్షించా.. అందుకు సంతోషంగా ఉంది" అని ట్రంప్ వైట్‌హౌజ్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపితే నోబెల్ వస్తుందని చెప్పారు. కానీ అది పెద్ద వ్యవహారం. అయినా నేను ఏడు యుద్ధాలు ఆపాను. అందుకోసమైనా తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చి ఉండాల్సిందని ట్రంప్ పేర్కొన్నారు.ఇదిలా ఉంటే.. మచాడో తన నోబెల్ బహుమతిని వెనిజులా ప్రజలకు, ట్రంప్‌కు అంకితం ఇచ్చిన సంగతి తెలిసిందే. వెనిజులా ప్రజల బాధలకు, అలాగే మా ఉద్యమానికి ట్రంప్ ఇచ్చిన కీలక మద్దతుకు ఈ బహుమతిని అంకితం చేస్తున్నాను అంటూ ఎక్స్ ఖాతాలో ఆమె ఓ కృతజ్ఞత పోస్ట్ ఉంచారు. అయితే.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై వైట్ హౌస్ భగ్గుమందినోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ప్రాధాన్యంగా చూసింది అని విమర్శించింది. ఈ మేరకు వైట్ హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చెంగ్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ మానవతావాది. ఆయనకు మంచి హృదయం ఉంది. కానీ, నోబెల్ కమిటీ శాంతికంటే రాజకీయాలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తుందని ఇది నిరూపించింది. అయినా కూడా ట్రంప్ శాంతి ఒప్పందాలు చేయడం, యుద్ధాలను ముగించడం, ప్రాణాలను రక్షించడం ఆపబోరు అని పేర్కొన్నారు.

# మరో బెంగుళూరు..

- తదుపరి టెక్ హబ్‌గా మరో నగరం

బెంగళూరు:బెంగళూరు భారతదేశంలోని టెక్ రాజధానిగా ప్రసిద్ధి చెందిన ప్పటికీ కర్ణాటకలోని తీరప్రాంత నగరం మంగళూరు కొత్త టెక్, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది.ప్రముఖ పారిశ్రామికవేత్త మోహన్ దాస్ పాయ్, బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి వంటి ప్రముఖులు దీన్ని భవిష్యత్ ఆవిష్కరణల కేంద్రంగా ప్రచారం చేస్తున్నారు. అయితే మౌలిక సదుపాయాల్లో ముఖ్యంగా అంతర్జాతీయ విమానాశ్రయం మెరుగుపరచాల్సిన అవసరం ఉందని బెంగళూరు వైద్యుడు డాక్టర్ దీపక్ కృష్ణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. దాంతో ఎక్స్ వేదికగా వెలసిన పోస్ట్‌లు వైరల్‌గా మారాయి.ఆరిన్ క్యాపిటల్ సహ వ్యవస్థాపకుడు మోహన్ దాస్ పాయ్ పోస్ట్ ప్రకారం.. 'మంగళూరులో ఇప్పటికే 25,000 మంది టెక్ నిపుణులు ఉన్నారు. గొప్ప ప్రతిభ, మెరుగైన జీవన నాణ్యత, సరసమైన గృహాలు, ఉన్నత విద్యా సంస్థలు, అద్భుతమైన బీచ్ ఉంది' అని తెలిపారు. ఈ పోస్ట్‌కు ప్రముఖ నటుడు సునీల్ శెట్టి మద్దతు తెలియజేస్తూ..'మంగళూరు కేవలం టెక్ హాట్ స్పాట్ మాత్రమే కాదు. యువ పారిశ్రామికవేత్తలు, సమతుల్య జీవితం కోసం చూసే నిపుణులకు ఆదర్శ గమ్యస్థానం. ఇది ఆత్మీయమైన, ఆధ్యాత్మికమైన ప్రదేశం. ఇది ఆసియాలో ఆవిష్కరణలకు కొత్త గమ్యస్థానంగా మారుతుంది' అన్నారు.అయితే, బెంగళూరుకు చెందిన కార్డియాలజిస్ట్ డాక్టర్ దీపక్ కృష్ణమూర్తి స్పందిస్తూ..'మంగళూరు తదుపరి సిలికాన్ కోస్ట్ కావడానికి ముందు చుట్టూ కొండ ప్రాంతం కావడంతో ప్రమాదకరమైన రన్‌వే కాకుండా మెరుగైన అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం' అని అన్నారు. ఈ వ్యవహారంపై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు.కొందరు మంగళూరు విమానాశ్రయం ఇప్పటికే బెంగళూరు విమానాశ్రయం మాదిరిగా సౌకర్యవంతంగా, నగరానికి దగ్గరగా ఉందని చెప్పారు. అయితే, టెక్ హబ్‌గా మారిన తర్వాత ట్రాఫిక్ నిర్వహణ సాధ్యమా అని డాక్టర్ దీపక్ ప్రశ్నించారు. మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2.32 మిలియన్ల ప్రయాణికులను నిర్వహించించినట్లు నెటిజన్లు తెలిపారు. ఇది మునుపటి రికార్డును మించిపోయిందని, ప్రస్తుతం రన్‌వేను 150 మీటర్లు పొడిగించే పనులు జరుగుతున్నాయని చెప్పారు.



# ఫిబ్రవరి నాటికి సావరీన్ ఏఐ నమూనా

- ఎలక్ట్రానిక్స్, ఐటీ కార్యదర్శి ఎస్ కృష్ణన్ వెల్లడి

**న్యూఢిల్లీ:**భారతదేశపు సావరీన్ కృత్రిమ మేథ (ఏఐ) నమూనాపై కసరత్తు జరుగుతోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ తెలిపారు.ఫిబ్రవరిలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమిట్ నాటికి దీన్ని ఆవిష్కరించే అవకాశం ఉందని ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025లో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి ఫౌండేషనల్ మోడల్ సిద్ధం కాగలదని కృష్ణన్ వివరించారు.వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు రెండు రోజులపాటు జరగనుంది. ఏ దేశమైనా పూర్తిగా సొంత మౌలిక సదుపాయాలు, సిబ్బంది, వనరులతో రూపొందించే ఏఐ మోడల్‌ను సావరీన్ ఏఐ మోడల్‌గా వ్యవహరిస్తారు. కృత్రిమ మేథ ప్రభావాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని, అందరూ పాలుపంచుకునేందుకు వీలుండే ప్లాట్‌ఫాంలను రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కృష్ణన్ చెప్పారు.ఏఐలోకి ఆలస్యంగా అడుగుపెట్టినప్పటికీ, 38,000 జీపీయూలతో (గ్రాఫిక్స్ ప్రాసెసింగ్) కంప్యూట్ మౌలిక సదుపాయాలను భారత్ వేగంగా పెంచుకుందని ఆయన పేర్కొన్నారు.

### అడవి పందుల సమస్య ఉందా?..

# అయితే వాటిని చంపి తినండి

పి.ప్రసాద్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పంట పొలాలలో అడవి పందుల సమస్యను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు ఆయనను కోరారు. ఈ సమస్యకు అడవి పందులను చంపి తినడమే పరిష్కారమని.. మరేమార్గం లేదని ఆయన వారికి సూచించారు. అయితే కేంద్ర ప్రభుత్వం వాటిని చంపడానికి అనుమతివ్వదన్నారు. పంట నష్టాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అడవి పందులను చంపి వాటిని తినేందుకు కేంద్రం ప్రజలకు అనుమతులివ్వాలని అన్నారు. ఈ విధంగా చేస్తేనే అడవి పందుల సమస్యను వేగంగా పరిష్కరించి, పంటలను కాపాడుకోగలమని కేరళ వ్యవసాయ మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వాటిని చంపకుండా ఉండాలని చెప్పేందుకు అడవి పందులేమీ అంతరించిపోతున్న జాతి కూడా కాదని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.


## అన్నంతపని చేసిన ట్రంప్

ప్రకటించారు. బీజింగ్ అసాధారణ రీతిలో దూకుడుగా వ్యవహరించినందుకు ప్రతీకారంగా అదనపు సుంకాలు విధిస్తామన్నారు. వీటికి తోడు అదనంగా అమెరికా ఎగుమతి నియంత్రణలు నవంబర్ ఒకటి నుంచి అమల్లోకి వస్తాయని ట్రంప్ పేర్కొన్నారు.అమెరికా- చైనా మధ్య ఉధృతంగా మారిన వాణిజ్య యుద్ధం తిరిగి రాజుకోవడంతో స్టాక్ మార్కెట్లు పడిపోయాయి. ఫెంటానిల్ వాణిజ్యంలో బీజింగ్ సహాయం చేస్తోందని ట్రంప్ ఆరోపించారు. అనంతరం చైనా వస్తువులపై అదనపు సుంకాలు విధించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ నెట్‌వర్క్‌లో చైనాను సుంకాల హెచ్చింపుతో బెదిరించారు. ప్రపంచాన్ని తన బందీగా ఉంచడానికి చైనాను అనుమతించకూడదని ట్రంప్ రాశారు. చైనా వైఖరిని శత్రుత్వ ధోరణిగా అభివర్ణించారు.

# అట్టుడుకుతున్న పాకిస్తాన్

- మిలిటెంట్ గ్రూప్ మిలియన్ మార్చ్ ఉద్రిక్తం

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌ను బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ, ఐఎస్ఐఎస్-ఖోరాసన్, తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్ర సంస్థలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్న నేపథ్యంలో..తాజాగా మరో మిలిటెంట్ గ్రూపు తెహ్రీక్-ఎ-లబ్బైక్ పాకిస్థాన్ చేపట్టిన 'లబ్బైక్ యా అక్సా మిలియన్ మార్చ్' తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.పాలస్తీనాకు మద్దతుగా, ఇజ్రాయెల్ వ్యతిరేకంగా రావల్పిండిలో టీఎల్‌పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఈ ఆందోళన కారణంగా పాకిస్తాన్‌లోని పలు ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ స్తంభించింది. రవాణా రాకపోకలు నిలిచిపోయాయి. జనజీవనం స్థంభించిపోయింది.ఈ క్రమంలో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు సున్నిత ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. టీఎల్‌పీ నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ప్రతి చర్యగా టీఎల్‌పీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారు. పోలీసు వాహనాల్ని ధ్వంసం చేశారు. వారిని అదుపులోకి తెచ్చేందుకు భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. 65 మంది కార్యకర్తలను అరెస్ట్ చేశారు. వారిపై శాంతి భంగం, ప్రభుత్వ ఆస్తుల నష్టం, ప్రజల రవాణాకు అడ్డంకులు కలిగించడం వంటి అభియోగాలు నమోదు చేశారు.ఈ ఘటనపై పాక్ పంజాబ్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దేశంలో శాంతి భద్రతలను కాపాడటం తమ ప్రాధాన్యత అని అధికార ప్రతినిధులు పేర్కొన్నారు. మరోవైపు, నాయకులు తమ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన వారిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# నాటకీయ పరిణామం.. తిరిగి ప్రధానిగా లెకోర్ను

**పారిస్:** ఫ్రాన్స్‌లో ప్రధానుల మార్పిడి తరచూ చోటుచేసుకుంటోంది. ఈ ఏడాదిలో నలుగురు ప్రధాన మంత్రులు మారడాన్ని చూస్తే అక్కడి పరిస్థితి ఇట్టే అర్థం అవుతుంది.30 రోజుల క్రితం సెబాస్టియన్ లెకోర్ను (39) ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే నాలుగు రోజుల క్రితం కేబినెట్ ఏర్పాటు అనంతరం లెకోర్ను ప్రధాని పదవికి రాజీనామా చేశారు. మద్దతు దారులు బెదిరింపుల మధ్య తాను ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఇంతలోనే ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తనకు అత్యంత సన్నిహితుడైన సెబాస్టియన్ లెకోర్నుకు మద్ద తు పలుకుతూ, తిరిగి ఆయనను ప్రధానిగా నియమిం చారు. అలాగే ప్రభుత్వ ఏర్పాటు చేసే బాధ్యతను కూడా ఆయనకే అప్పగించారు.సెబాస్టియన్ లెకోర్ను రాజీనామా అనంతరం ప్రతిపక్షాలు నూతన ప్రధాని కోసం ఎదురు చూశాయి. అయితే దీనికి భిన్నంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు నిర్ణయం తీసుకోవడం వారిని నిరాశ పరిచింది. దేశంలోని రాజకీయ సంక్షోభాన్ని చక్కదిద్దాలని భావించిన మాక్రాన్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. అయితే లెకోర్నును తిరిగి నియమించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# కోటగిరిలో... రైతన్నల కన్నెర్ర

- కాంటాల్లో తరుగు దోపిడీ
- వరి బోనస్‌పై లేని క్లారిటీ



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 11 (జనం సాక్షి) :** రైతులను కాంటాల్లో చేస్తున్న తరుగు దోపిడీని నిలిపివేయాలని, యాసంగి బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో రైతులు శనివారం రోడ్డెక్కి కన్నెర్ర చేశారు. వరిధాన్యం క్వింటాలుకు రూ. 500 బోనస్ వస్తుందన్న ఆశతో గత యాసంగి సీజలో పండించిన సన్నాలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోటగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన బోనస్ డబ్బులు ఇవ్వకుండా ఖరీఫ్ సీజన్ కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే యాసంగి పంట బోనస్ ఇచ్చి ఖరీఫ్ సీజన్ బోనస్ పై క్లారిటీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ భీష్మించుకొని కూర్చున్నారు. రైతులు రోడ్డెక్కి ధర్నా చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న కోటగిరి తహసీల్దార్ గంగాధర్ కాంబ్లె, రుద్రూర్ ఎస్సై సాయన్న ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలలో క్వింటాలుకు మూడు కిలోల చొప్పున తరుగు రూపంలో దోపిడీ చేస్తున్నారని రైతులు తహసీల్దార్ గంగాధర్ కు వివరించగా ఈ విషయం తన దృష్టికి రాలేదని వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం తహసీల్దార్ గంగాధర్ కు రైతులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు వల్లేపల్లి శ్రీనివాస్, తేళ్ల రవికుమార్, ఎముల నవీన్, మొరే కిషన్, మామిడి శ్రీనివాస్, గౌతమ్, కాపు గాండ్ల శ్రీను, పత్తి సాయిలు, పి. సతీష్, గాండ్ల వీరేషం, మామిడి సాయిలు, గంగప్రసాద్ గౌడ్, రాజు, మామిడి నవీన్, సుద్దులం విజయ్, సుదం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించండి

- సీఎండీని కలిసిన గుర్తింపు సంఘం నాయకులు




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంస్థ సి అండ్ ఎండి బలరాం నాయక్, డైరెక్టర్-పా గౌతం పోట్రును కలవడం జరిగిందని సింగరేణి గుర్తింపు సంఘం (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో సంస్థ అధికారులను కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మాట్లాడడం జరిగిందని, ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్‌కు సంబంధించిన మెడికల్ ఫిట్ ఐన కార్మికుల పిల్లలకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తామని తెలిపారని,అదేవిధంగా మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.మారుపేర్ల సమస్య మీద సానుకూలంగా స్పందించారని, ట్రాన్స్‌ఫర్‌ల గురించి అడుగగా మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌లు ఐతే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారని వారు తెలిపారు.అదేవిధంగా మిగతా ట్రాన్స్‌ఫర్‌ల విషయంలో మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ప్రకారం ట్రాన్స్‌ఫర్లు చేస్తామని అన్నారని, క్లర్కులకు సంబంధించిన రిక్రూట్మెంట్ పరీక్ష పెట్టి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.అదేవిధంగా మైనింగ్ స్టాప్, ట్రేడ్స్ మెన్స్ మెడికల్ అన్ ఫిట్ ఐతే సర్ఫేస్‌లో సూటబుల్ జాబు ఇస్తామని, తొందరలో దీనిపై సర్క్యులర్ రిలీజ్ చేస్తామని తెలిపారని వారు పేర్కొన్నారు.డిస్మిస్ ఐన కార్మికులకు ఒక అవకాశంగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.కార్మికుల సమస్యలపైన సానుకూలంగా స్పందించారని,త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని సి అండ్ ఎండి, డైరెక్టర్-పా హామీ ఇచ్చారని వారు తెలిపారు.



## ఇకపై యధావిధిగా ప్రజావాణి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# రామగుండం ఎయిర్‌పోర్ట్ కల నిజం కానుంది

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా రూ.40.53 లక్షలు మంజూరు చేసి, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎయిర్పోర్ట్ అపార్టీ ఆఫ్ ఇండియా) కు ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ ఫీజు చెల్లించిందనీ తెలిపారు.రామగుండం ఎయిర్‌పోర్ట్ స్థాపన దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (టిఆర్అండ్‌బి) ఈ ఆదేశాలు జారీ చేసింది. పెద్దపల్లి జిల్లా అనంతరగాంవ్ మండలంలో 591 ఎకరాల భూమి పై గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదనపై ఈ స్టడీ జరగనుంది. వంశీకృష్ణ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మనం కోరుకున్న రామగుండం ఎయిర్‌పోర్ట్ కల ఇప్పుడు సాకారం అవుతోంది. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, సింగరేణి సిబ్బందికి, విద్యార్థులకు, వ్యాపార వర్గాలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది. హైదరాబాద్‌కి గంటల కొద్దీ ప్రయాణం చేసే అవసరం లేకుండా ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఇది మన ప్రాంతానికి నూతన ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను తెస్తుందని అన్నారు.అలాగే ఆయన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ.. అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. ప్రీ-ఫిజిబిలిటీ స్టడీ పూర్తయిన తరువాత, సెంటర్ ఫిజిబిలిటీ స్టడీ చేపడుతుంది. రామగుండంలో ఎయిర్‌పోర్ట్ స్థాపన వరకు నా పోరాటం ఆగదు అని గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆయన కాకా ఆత్మను స్మరించుకుంటూ, పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదం, మద్దతుతో ఈ కలను నిజం చేసే వరకు తాను అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.

# బాబాయిపై కొడుకు హత్యాయత్నం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామగల్ల శ్యామ్
- ఆస్తి కోసం బాబాయిపై దాడి చేసిన రామగల్ల ప్రసాద్

**మొయినాబాద్ అక్టోబర్ 11 జనం సాక్షి :** ఆస్తి, కుటుంబ కలహాల వలన బాబాయిపై దాడి చేసిన అన్న కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాబాయి ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన రామగల్ల శ్యామ్ వయస్సు (35) వృత్తి కూలీ, తన భార్య అనిత తెలిపిన వివరాల ప్రకారం.. సురంగల్ గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ వద్ద వారికి 250 గజాల పెద్దలు సంపాదించిందన ఆ ఫ్లాట్‌పై తన భర్త శ్యామ్ అతని సోదరులు నందం, శ్రీకాంత్‌లకు సమాన హక్కు ఉందని తెలిపారు. గత కొన్ని రోజులుగా తన భర్త సోదరుడు రామగల్ల నందం కుమారుడు రామగల్ల ప్రసాద్ మొత్తం భూమి తమదేనని దానిలో ఎవరికీ హక్కు లేదు అంటూ ఆమె భర్తతో గత కొన్ని రోజులుగా తరచూ గొడవ పడుతున్నారని ఫిర్యాదురాలు తెలిపారు. తన బావ నందం తన భార్య సావిత్రి కుమారుడు ప్రసాద్‌లతో కలిసి శనివారం ఉదయం భూమిలో ప్రికాస్ట్‌తో గోడ నిర్మిస్తున్న విషయం తెలుసుకున్న శ్యామ్ అక్కడికి వెళ్లి ప్రికాస్ట్ గోడను నిర్మించకుండా వారిని అడ్డుకోవడంతో పక్కనే ఉన్న తన సోదరుని కుమారుడు రామగల్ల ప్రసాద్ ఆవేశంతో తన బాబాయి శ్యామ్‌పై కత్తితో దాడి చేశాడు. శ్యామ్ మెడ, ఛాతీ, కుడి చేతిపై కత్తి పోట్లు పడ్డాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో తన భర్తపైన దాడి జరిగిన విషయం తెలుసుకున్న ఫిర్యాదురాలు అనిత ఘటన స్థలానికి చేరుకుని సమీపంలో గల భాస్కర్ ఆసుపత్రికి తరలించారు. తన భర్త ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తన భర్తను చంపడానికి తన బావ రామగల్ల నందం, భార్య సావిత్రి, కుమారుడు ప్రసాద్‌లు ప్రయత్నించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 10 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని, గోరంటాల కొత్తపెల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు, డీఎస్ఓ చంద్ర ప్రకాష్, బీసీఓ రామకృష్ణ, సిఓ రాజిరెడ్డి, వైస్ చైర్మన్, రామాంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్, కొమ్మిశెట్టి విజయ తిరుపతి, లక్ష్మణ్ వంగసురేందర్, డైరెక్టర్, వంగ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు

# జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

### పార్టీ శ్రేణులకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య పిలుపు

**పెద్దపల్లి, అక్టోబర్ 11(జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ హోదాలో బహుజన్ సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు నిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆయన వెంట బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్,పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య ఉన్నారు.

# అభివృద్ధి పనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం

- నియోజకవర్గంలో పెరిగిపోతున్న పోలీసుల దౌర్జన్యం
- నియోజకవర్గంలో పెట్రేగిపోయిన ఇసుక, మొరం మాఫియా
- బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్



**బోధన్, అక్టోబర్ 11 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గంలో గతంలో టిఆర్ఎస్ పార్టీ తెచ్చిన నిధులతోనే అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పనులు కూడా జరగలేదని అయితే ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సవాల్ విసిరారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి కుంటు పడిందని అయితే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభివృద్ధి పనులు చేయడంతో పాటు బోధన్ నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అమలు చేసే పథకాలలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఈ విషయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జోక్యం చేసుకొని పేద ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే బీఆర్ఎస్ నాయకులపై లేనిపోనీ కేసులు నమోదు చేసి తప్పుడు కేసులు పెట్టడం సిగ్గుచేటని పోలీసులు దౌర్జన్యం చేసే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలో ఇసుక, మొరం మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతుందని అయితే ఈ విషయంలో ఎమ్మెల్యే సైతం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఈ విషయాన్ని ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు కాంగ్రెస్ బాకీ కార్డు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఈ విషయంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వారికి ఆర్థిక సహాయం సైతం అందించి ఆదుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి షకీల్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్, దేరడి శ్రీరామ్, భవానీపేట్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పదేళ్లు ప్రజలకు డోఖా చేసి బాకీ కార్డులు పంచుతారా?

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

- 10 సంవత్సరాల బీఆర్ఎస్ డోఖా పాలన, 2 సం. రాల కాంగ్రెస్ ప్రజా పాలనపై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్డుల పంపిణీ

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనంసాక్షి):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చుతే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డులు పంచుతారా అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు.10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏఏ హామీలు నెరవేర్చలేదో అవన్నీ కార్డులో పొందు పరిచారు. 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరచి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను డోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలని డోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల వైఖరి మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, ఆమెర్, దండి రవీందర్, తంగెళ్ల కిరణ్, ఆస్తాపురం రమేష్, నెల్లి నరేష్, మేరాజ్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, జూపాక సుదర్శన్, కీర్తి కుమార్, కొట్టే ప్రభాకర్, మహమ్మద్ భారీ, బషీర్, ఖలీల్, తోట అంజయ్య పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా వరల్డ్ ఎక్స్‌పో 2025

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనంసాక్షి):** విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించాలనుకునే వారికి సామాజిక అవగాహన చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో వినూత్నంగా నిర్వహించిన టువంటి అల్ఫోర్స్ వరల్డ్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభించడానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు సామాజిక అవగా హన పెంపొందించడం లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలిక తీయడానికై ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు పరచడమే కాకుండా విశేషంగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని వారు చెప్పారు. చాలా మందికి ప్రపంచంలోని దేశాల గురించి అవగాహన ఉండకపోవడం చాలా విచారకరమని, వారు కేవలం పరిమిత సంఖ్యలో మాత్రమే వివిధ దేశాల గురించి చెప్పగలుగుతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని దేశాలలో అమలుపరుస్తున్నటువంటి వివిధ విధానాలు, విద్యా విధానాలు, రాజకీయ పద్ధతులు, బోధనా పద్ధతులు ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల గురించి చాలా చక్కగా వర్ణించడం జరిగినదని వారు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మన ప్రపంచం - మన అద్భుతం - మన జీవితం నాటిక చాలా ఆసక్తిపరచింది. ప్రాంగణంలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరిం చారు. మన భారతదేశం, అమెరి కా, రష్యా జపాన్, దుబాయ్, పారిస్, లండన్, చైనా, తదితర దేశాల గురించి ఆలోచింప చేసే విధంగా చెప్పారు. పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా చక్కటి కార్యక్రమాలు రూపొందిస్తున్న యజమాన్యానికి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతని స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**నాగిరెడ్డిపేట, (జనంసాక్షి):** మండలంలోని వాడి గ్రామానికి చెందిన బాసారం నాగరాజు (26) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం, నాగరాజు గత ఎనిమిది నెలల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా రాత్రి వేళ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ విషయమై నాగరాజు భార్య బాసారం జయలక్ష్మి గత మే 29న స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జయలక్ష్మి తన భర్త తిరిగి వస్తాడనే ఆశతో రెండు నెలల పాటు ఎదురు చూసినా, అతను ఇంటికి రాకపోవడం తో మరోసారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన నాగరాజు తెలుపు రంగు చర్మం, ఐదు అడుగుల రెండు అంగుళాల ఎత్తు కలిగి ఉంటాడు. అతను ఇంటి నుంచి వెళ్లిపోయే సమయంలో తెలుపు రంగు షర్టు, నీలం రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. నాగరాజు ఆచూకీ తెలిసిన వారు కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712686161కు సమాచారం అందించాలని ఎస్సై భార్గవ్ గౌడ్ కోరారు.





# భీమన్న ఆలయంలో భక్తులకు దర్శనం

### రాజన్న ఆలయం నుండి స్వామివారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధిలో భాగంగా శనివారం రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయ అధికారులు,అర్చకులు, పట్టణ భక్తుల సమక్షంలో తీసుకెళ్లారు.వేములవాడ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పల్లకి సేవలో పాల్గొన్నారు. శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో ఆర్జిత సేవలతో పాటు కోడె మొక్కు నిత్య కళ్యాణంను ప్రారంభం చేశారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న భక్తుల కోసం సౌకర్యార్థం రాజన్న గుడిని అభివృద్ధి చేస్తున్నామన్నారు.సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాజన్న ఆలయ అభివృద్ధికి తొలి విడతలో రూ 76 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా బీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనాలు ఏర్పాటు చేశామన్నారు. వేములవాడ పట్టణం,రాజన్న ఆలయ అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈనెల 19,20 న శృంగేరి పీఠాధిపతి వేములవాడ కు రానున్నారు. వారి సూచనలు సలహా మేరకే రాజన్న ఆలయ అభివృద్ధి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ, భాజపా, కాంగ్రెస్ నాయకులు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

- కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి.సుగుణాకర్ రావు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 11 (జనంసాక్షి):** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్ లో శనివారం రోజు నిర్వహించిన పత్రికా సమావేశంలో పి. సుగుణాకర్ రావు మాట్లాడుతూ... 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామని ఇట్టి కిసాన్ గ్రామీణ మేల తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడినదని తెలిపారు. ఈసారి కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్ , నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటించయున్నాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ... రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్, ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.



# వైద్యవృత్తిలో మానవతా దృక్పథం అవసరం

- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి
- ఘనంగా అపోలో మెడికల్ కాలేజీ స్నాతకోత్సవం

**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** వైద్య వృత్తి చేపట్టే వారు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి కోరారు. అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో అండర్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2019, పోస్ట్‌గ్రాడ్యుయేట్ బ్యాచ్ 2021 విద్యార్థుల కోసం స్నాతకోత్సవం వేడుకను జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఉన్న భవనం వెంకట్రాం ఆడిటోరియంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఐఐటీ హైదరాబాద్‌లో చేత గత ఆరేళ్లలో 320 స్టార్ట్-అప్స్ ఏర్పడాయన్నారు. అవి కలిపి రూ.1500 కోట్ల ఆదాయాన్ని సృష్టించాయన్నారు. ఈ ఏడాది కొత్త లక్ష్యం పెట్టామన్నారు. అది మిషన్ 365 అని, దీని ఉద్దేశం డిసెంబర్ 31 నాటికి 365 పేటెంట్లను చూడాలన్నదని చెప్పారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఆరోగ్య సంరక్షణను ఏ విధంగా చూడబోతున్నామో, ఆ విషయంపై మీరు మార్గదర్శకులుగా ఉన్నారన్నారు. గత ఐదేళ్లలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ వేడుకకు విశిష్ట అతిథిగా కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పీవీ నందకుమార్ రెడ్డి విచ్చేశారు. ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్ డిగ్రీలను ప్రదానం చేశారు. డీన్ డాక్టర్ కే మనోహర్, సీఓఓ అపర్ణా రెడ్డి పాల్గొన్నారు.

# రీజెన్సీ ప్రీమియర్ లీగ్‌లో ఐఐహెచ్‌ఎంసీఏ విజేత

**విజేత జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి అందజేత**



**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మక క్రికెట్ టోర్నమెంట్ 'ఆర్‌పీఎల్ – రీజెన్సీ ప్రీమియర్ లీగ్ 5.0'ను నాగోల్ దగ్గర బండ్లగూడలో ఉన్న బీఎస్ఆర్ గ్రౌండ్స్‌లో విజయవంతంగా నిర్వహించారు. మూడు రోజులు జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఐఐహెచ్‌ఎంసీఏ జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టుకు రూ.25,000 నగదు బహుమతి, ట్రోఫీ ప్రదానం చేశారు. ప్రతి మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' గుర్తింపుతో జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రతి ఆటగాడి క్రీడాస్ఫూర్తిని గుర్తిస్తూ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. రన్నరప్ జట్టుగా నిలిచిన వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కు ట్రోఫీ ప్రదానం చేశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వై భాస్కర్ (ఐఐహెచ్‌ఎమ్ జట్టు), మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ఎస్ విజయ్ (టీమ్ వెస్టిన్) నిలిచారు. ఈ బహుమతులతో పాటు విజేతలకు, రన్నరప్‌లకు నోవోటెల్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్, నోవోటెల్ హెచ్‌ఐసీసీ, మెర్క్యూర్ కేపీసీపీ హోటల్స్ తరఫున ప్రత్యేక మీల్ ఓచర్లు అందజేశారు. ఈ సందర్భంగా రీజెన్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ పీ రమేశ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి రీజెన్సీ ప్రీమియర్ లీగ్ ద్వారా అందరిని ఒక వేదికపైకి తీసుకు వస్తున్నామన్నారు. క్రికెట్ భారతదేశపు ఆత్మగా అభివర్ణించారు. ఇది ఒక సాంస్కృతిక మతంగా చెప్పవచ్చన్నారు. ఈ ఆట హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల మధ్య స్నేహభావం, క్రీడాస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించే వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రీజెన్సీ పూర్వ విద్యార్థి, యూనీ ప్లానెట్ సీఈఓ లక్ష్మీకాంత్, రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, ప్లేస్‌మెంట్స్ కేవీ ఉమాబాల తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రిని కలిసిన టీఎస్ఈఏఈఏ ప్రతినిధులు

- పదోన్నతులపై హర్షం వ్యక్తం చేసిన ప్రతినిధులు

**హైదరాబాద్, (జనంసాక్షి) :** ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో ఏఈల నుంచి ఏడీలుగా పదోన్నతులు ప్రకటించడంపై తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం సాయంత్రం ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి కృతజతలు తెలిపారు. పదోన్నతుల కోసం దాదాపే దశాబ్దంన్నర కాలం నుంచి ఎదురు చూస్తున్నామని ఈ సందర్భంగా వారు ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ పదోన్నతులు తమకు ఎంతో ఉత్సాహాన్ని, సంతోషాన్ని నింపాయని చెప్పారు. అలాగే జెన్‌కో, డిస్కమ్‌లలో అర్హత కలిగిన ఇంజనీర్లకు పదోన్నతులు ఇవ్వాలని ఉప ముఖ్య మంత్రిని వారు అభ్యర్థించారు. గత ఏడు సంవత్సరాలుగా ట్రాన్స్‌కోలో కొత్తగా అసిస్టెంట్ ఇంజినీర్ల నియామకాలు జరగలేదని వారు ఉపముఖ్యమంత్రికి తెలిపారు. ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞాపనలపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, ట్రాన్స్కో అధ్యక్షుడు యాదగిరి, సభ్యులు గోపి పాల్గొన్నారు.

# సినీ పెద్దలు స్పందించాలి

- నటుడు శ్రీకాంత్ అయ్యాంగార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బల్మూరి వెంకట్



**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫిర్యాదు చేశాడు. సైబర్ క్రైమ్ ఏసీపీ శివ మూర్తిని కలిసి జాతిపిత మహాత్మా గాంధీ జీపై సోషల్ మీడియాలో సినీ నటుడు చేసిన అనుచిత వాఖ్యలపై చర్యలు తెవాకోవాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. సినీ నటుడు కొద్ది రోజులుగా గాంధీ జీని ఉద్దేశించి అసభ్య పోస్టులు పెడుతున్నాడు. దేశానికి స్వాతంత్ర సాధనలో గాంధీ జీ ది ప్రత్యేక పాత్ర ఉంది. శ్రీకాంత్ అయ్యాంగార్ అదొక హీరో ఇజం అనుకుంటున్నాడు. మా అసోసియేషన్ నుండి నటుడు శ్రీకాంత్ ను తొలగించాలని వారిని కలిసి కోరుతాను అని తెలిపారు. తోటి నటుడు ఇలాంటి అసభ్యకర పోస్టులు చేస్తుంటే.. స్పందించాల్సిన అవసరం సినీ పెద్దలపై ఉందని గుర్తు చేశారు. చిరంజీవి, నాగార్జున, మంచు విష్ణు, అల్లు అర్జున్ స్పందించాలని కోరారు. మీ సినిమాల్లో ఇలాంటి వ్యక్తులకు అవకాశం ఇవ్వకుండా వెలెయ్యాలన్నారు. గాంధీ జీ పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే ఎవ్వరు స్పందించలేదు. తెలంగాణా పోలీసులు శ్రీకాంత్ అయ్యాంగార్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సినిమాటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దిల్ రాజు దృష్టి కి కూడా తీసుకెళ్తానని తెలిపారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరుతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు.

# హరీష్‌రావును గల్ఫ్ కార్మికులు చెప్పుతో కొట్టే పరిస్థితి ఏర్పడింది

- ఆర్థిక మంత్రిగా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదు : అనిల్ ఈరవత్రి

**హైదరాబాద్, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న గల్ఫ్ సంక్షేమ కార్యక్రమాలపై అబద్దాలు ఆడుతున్న హరీష్ రావును గల్ఫ్ కార్మికులు చెప్పుతో కొట్టే పరిస్థితి ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండువేల మంది తెలంగాణ కార్మికులు గల్ఫ్ దేశాలలో చనిపోతే వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వలేదని, గల్ఫ్ కార్మికుల పాలిట కేసీఆర్ ఒక నరరూప రాక్షసుడని, కేటీఆర్, కవిత, హరీష్ చిన్న రాక్షసులని అనిల్ అన్నారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి కేటాయించలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతున్నాడని ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ ప్రశ్నించారు. బొగ్గుబాయి – బొంబాయి – దుబాయి అనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో... వలస కార్మికులను రెచ్చగొట్టి వాడుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని వదిలేసి, నట్టేట ముంచిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని కమిటీ సభ్యులు చెన్నమనేని శ్రీనివాస రావు అన్నారు.

గల్ఫ్ కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిన కేసీఆర్, కేటీఆర్, కవిత తో పాటు ఆర్థిక మంత్రులుగా పనిచేసిన ఈటెల రాజేందర్, తన్నీరు హరీష్ రావులు



మాట తప్పారని కమిటీ సభ్యులు నంగి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ అయిదుగురూ 'గల్ఫ్ ద్రోహులు' గా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు గల్ఫ్ కార్మికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గల్ఫ్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని, ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించాలని సూచించారు. బీఆర్ఎస్ హయాంలోని రెండు వేల మంది గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల చొప్పున వంద కోట్ల రూపాయలను బీఆర్ఎస్ పార్టీ నిధుల నుండి చెల్లించి పాపానికి ప్రాయచిత్తం చేసుకోవాలని హితవు పలికారు.

గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు, ఫిర్యాదుల స్వీకరణకు 'ప్రవాసీ ప్రజావాణి' ఏర్పాటు, గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు, సమగ్ర ఎన్నారై పాలసీ రూపకల్పన కొరకు ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేసిన రేవంత్ సర్కార్ 'గల్ఫ్ భరోసా' సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక హరీష్ రావు తప్పుడు వాదనను తెరమీదికి తెస్తున్నారని వారన్నారు.




## "డాక్టర్ శిల్ప ఐవిఎఫ్ ఫెర్టిలిటీ" హాస్పిటల్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి

**ఘట్కేసర్, అక్టోబర్, 11 (జనం సాక్షి):** మేడ్చల్ నియోజకవర్గం, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో "డాక్టర్ శిల్ప ఐవిఎఫ్, ఫెర్టిలిటీ" హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టిఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తలు లేని.. సామాజిక తనిఖీ

*ఒక్కరితోనే తనిఖీ నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ బృందాలు*

- ఆరు కోట్లపై చిలుకు లెక్కలకు, అన్నీ బొక్కలే
- తూతూ మంత్రంగా సాగుతున్న ఉపాధి లెక్కలు
- గత సంవత్సరం భారీగా బయటపడిన అవినీతి
- చర్యలు మాని పక్కకు పడేసిన సామాజిక తనిఖీ నివేదికలు
- అవినీతి వెలికితీతలో అక్కరకు రాని ఆడిట్ లెక్కలు

**మర్రిగూడ, అక్టోబర్ 11 (జనంసాక్షి) :**
నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండలంలో గత ఆర్థిక సంవత్సరానికి గాను, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా, ఆరు కోట్ల పై చిలుకు పనులు చేశారు. ఆ చిట్టాపద్దుల లెక్కలు చూడటానికి సామాజిక తనిఖీ బృందాలు, ఆయా గ్రామాలలో తనిఖీ నిర్వహిస్తున్నారు. కానీ గ్రామ స్థాయిలో వివిఎస్‌ఏ లు లేకుండానే తనిఖీ చెయ్యడం విడ్డూరం. అవినీతిమయమైన మర్రిగూడ ఉపాధి హామిలో తవ్వినా కొద్ది అవినీతి బయటపడుతుంది. బినామీ పేర్లు, అక్కరకు రాని పనులు, మెటీరియల్ పనులలో ఈసి నిర్లక్ష్యం రోల్ కాల్ సరిగ్గా లేకపోవడం గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీల పాత్ర లేకపోవడంతో అవినీతి చేసే వారికి ఇవన్నీ ఆసరాగా మారాయి. కుటుంబ సభ్యుల పేరున వేతనాలు రావటం, పనులు చెయ్యకుండా హైదరాబాద్‌లో ఉండే వారి పేర్లు కూడా, మస్టర్ లలో దర్శనం ఇస్తాయని అనేక ఆరోపణలు మండల వ్యాప్తంగా వినపడుతున్నాయి.



ఇప్పటికే తనిఖీ మొదలు కావడం ఆ తనిఖీల్లో సామాజిక కార్యకర్తలు లేకపోవడంతో అవినీతిపరులకు ఇదే ఆసరాగా మారింది. తూతూ మంత్రంగా తనిఖీ చేస్తారా...లేక అవినీతిని బయటేస్తారా అనేది చూడాల్సి ఉంది. మండలంలో సిబ్బంది అధికారుల మధ్య ఉన్న, మనస్పర్థలతో ఒకరిపై ఒకరు చాడీలు చెప్పుకుంటూ, పుకార్లు లేపుకుంటున్నారు. మండలంలో ఇంతకు ముందు ఇంచార్జ్ ఏపివో గా ఉన్న అధికారిపై అనేక ఆరోపణలు విన్నపడుతున్నాయి. మెటీరియల్ పనులు జరగకుండానే బిల్లులు లేపినట్లు దుమారం రేగుతుంది.. జాబ్ కార్డు కోసం ఎస్టిమేషన్ ల కోసం డబ్బులు వసూలు చేసే స్థాయికి మర్రిగూడ ఉపాధి హామీ ఎదిగిపోయిందంటూ అనేక విమర్శలు వినపడుతున్నాయి.

# ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన ప్రారంభం



**నల్గొండ, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వర్చువల్ ద్వారా ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) మరియు పప్పు ధాన్యాల మిషన్‌ను ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి ఉష, వివిధ మండలాల నుంచి సుమారు 200 మంది రైతులు, కేవీకే సెంటర్ శాస్త్రవేత్తలు, డివిజనల్ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి ఉష మాట్లాడుతూ, పీఎండీడీకేవై రైతులు ఆర్థికంగా ఎదిగేలా చేయడానికి రూపొందించిన పథకమని, ఇది ఆరేళ్లపాటు కొనసాగుతుందని తెలిపారు.

వ్యవసాయ రంగం తక్కువ ఉత్పాదకత, అసమర్థ నీటిపారుదల, పరిమిత రుణ లభ్యత, పంటకోత తర్వాత మౌలిక సదుపాయాల కొరత వంటి సవాళ్లను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల్లో ఈ సమస్యలు స్పష్టంగా కనిపిస్తాయని ఆమె వివరించారు. ఈ అంతరాలను పూడ్చేందుకు 2025 కేంద్ర బడ్జెట్‌లో 100 ఆకాంక్షాత్మక వ్యవసాయ జిల్లాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం విజయం నుంచి స్ఫూర్తి పొంది, రాష్ట్రాల సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామీణాభివృద్ధి, సహకారం, ఆహార ప్రాసెసింగ్, పశుసంవర్ధకం, మత్స్య, ఐసీఏఆర్, నీతి ఆయోగ్, నాబార్డ్, రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల తో సమన్వయంతో ఈ పథకం అమలవుతుందని వివరించారు.

మహారాజా ఫార్మర్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ నుంచి హరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత దేశమైన భారత్‌లో రైతులు స్వావలంబన సాధించాలంటే వారి బాధ్యతను గుర్తెరగాలని సూచించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి, రైతులు స్వావలంబన కోసం వ్యవసాయంతో పాటు పశు పోషణ, మత్స్య సంపదపైనా దృష్టి సారించాలని సూచించారు. మరో శాస్త్రవేత్త విజయ్ కుమార్, పంటల ఉత్పాదకత పెంచడానికి యాంత్రీకరణ అవసరమని, రైతులు దీనిని గుర్తించాలని పేర్కొన్నారు. చిత్తాపూర్ గ్రామ రైతు అన్నపూర్ణ తన ప్రకృతి వ్యవసాయ అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉష, సుమారు 200 మంది రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు, డివిజనల్ ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కనుమరుగు?

**ప్రజలకు విస్తృత ప్రచారం కరువు**




**ఆర్మూర్, అక్టోబర్ 11 (జనంసాక్షి):**
శాఖల వారీగా నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సమాచార హక్కు చట్టం – 2005 ప్రవేశపెట్టిన పనితీరులో మాత్రం అంతంత మాత్రమే ఉంది.సమాచార హక్కు చట్టం 20 వసంతాలు పూర్తి చేసుకుంటున్న విస్తృత ప్రచారం లేక కనుమరుగవుతోంది.ఆరంభంలో ఆయుధంగా పనిచేసిన సహ చట్టం అధికారులకు శాపంగా మారుతుందనే యోచనతో ఒక శాతం మేరకు ప్రజలకు చేరుతుంది.సహ చట్టం 2005 సెక్షన్ 4(1)బి లో స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17 పొందుపరిచిన అంశాలు ఉన్న అధికారులు వీటిని పట్టించుకోవడం లేదు.అన్ని అంశాలను విధిగా పొందుపరిస్తే అప్పీలు దారులకు ఖచ్చితమైన సమాచారం ఆన్ లైన్ లోనే దొరుకుతుంది.

అన్ని శాఖల్లో సమాచారం అప్పిలు దారులకు దొరికినట్లయితే సహచట్టం దరఖాస్తు దారుల సంఖ్య తగ్గుతుంది.సమాచార హక్కు చట్టం మరింత బలోపేతం కావాలంటే సహ చట్టం కమిటీలను జిల్లా,డివిజన్ స్థాయిలోని అధికారులను చైర్మన్ లుగా నియామకం చేపట్టి, సహచట్టం ప్రతినిధులను భాగస్వాములుగా చేసినట్లయితే సమాచార అప్పీలు దారులకు ఖచ్చితమైన న్యాయం జరుగుతుంది.జిల్లా కలెక్టర్, స్థాయి అధికారులు (పిఐఓ) 4(1)బి అమలు దిశగా అడుగులు వేస్తేనే ఆయా శాఖల్లో అవినీతి నిర్మూలనకు బాటలు వేయవచ్చని కొందరి వాదన.

సమాచార హక్కు దరఖాస్తుదారులకు అధికారులు పూర్తి సమాచారం ఇవ్వడం లేదు.లోపాలను సరిదిద్ది మూడు నెలలకు ఒకసారి జిల్లాస్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి చట్టం అమలును పటిష్టం చేయాలి.



**సహ చట్టం రక్షణ వేదిక ప్రతినిధి**
**- తూర్పు మహేందర్ గౌడ్**

పిఐఓలకు సమాచార హక్కు చట్టం సెక్షన్ల పైన పూర్తి అవగాహన కల్పించి సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.



**సహ చట్టం ప్రతినిధి**
**గోపాల్**

# లింగంపల్లి సమగ్ర అభివృద్దే తన అంతిమ ధ్యేయం

**పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత అభివృద్దే తన ముఖ్య ఉద్దేశ్యమని, నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమానికై నిజాయితీగా కట్టుబడి ఉన్నానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధి పటేల్ చెరువు అలుగునుండి గంగారం చెరువు వరకు నాలా విస్తరణ పనులలో భాగంగా 18 కోట్ల 92 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను, ఆర్సీసీ బెడ్, సైడ్ వాల్ నిర్మాణం పనులను మరియు నాలా విస్తరణ నిర్మాణ పనులను ఎస్ఎన్డిపి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఎన్డిపి ఫేజ్-2 లో మొత్తం 79 కోట్ల 58 లక్షల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో నాళాల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇది ఎంతో హర్షించదగిన విషయం అన్నారు. ఇందులో భాగంగానే 18.92 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు నూతనంగా చేపట్టబోయే నాలా విస్తరణ పనులు, ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులను మరియు సైడ్ వాల్స్ నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. సుదీర్ గంగా కొనసాగుతున్న సమస్యకు ప్రస్తుతం శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం లభించనుందని, ఈ విషయంలో నాలా పరిసర ప్రాంతాల ప్రజలంతా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని, అందుకే ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులనైనా ఓర్చుకొని ముందుకు సాగుతానని పిఏసి చైర్మన్ అరికెపూడి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న కోట్ల రూపాయల నిధులతో నూతనంగా రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నామని



తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ పరిధిలోని ఆయా కాలనీల అభివృద్దే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అరికపూడి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఇందుకోసం పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిచేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. నాళాల అభివృద్ధి పనులు సహా ఇతర అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, ఎక్కడా రాజీ పడకూడదని సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన మెరుగైన రవాణా సౌకర్యంకొరకు శాయశక్తులా కృషి చేస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి విభాగం డిఈ ధీరజ్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్**

**మొయినాబాద్ అక్టోబర్ 11 జనం సాక్షి :** కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగోల్ల అశోక్ యాదవ్ పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ మున్సిపల్ వార్డులో శనివారం ఆయన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ...కాంగ్రెస్ హయాంలోని పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని చెప్పారు. నిరుపేదలైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు బైకని కుమార్ యాదవ్, ఇందరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్స్ బైకని లహరి, కుమ్మరి అండాలు, ఉమర్, ఎండి.అలీ, సదానందం గౌడ్, మున్సిపల్ అధికారులు సంధ్యారాణి, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
12 అక్టోబర్ 2025

# జూనియర్ అసిస్టెంట్లకు తీపికబురు

- సర్వీసు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్
- జేఏసీ వినతిపై స్పందించిన సీసీఎల్ఏ
- సర్వీసు క్రమబద్ధీకరణపై కలెక్టర్లకు మార్గదర్శకాలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** జూనియర్ అసిస్టెంట్లకు సర్వీసు క్రమబద్ధీకరణకు లైన్ క్లియర్ అయ్యింది. వారి సర్వీసు క్రమబద్ధీకరణపై సీసీఎల్ఏ ఉన్నాతాధికారులు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ల నియామకం జరిగి 2025 ఆగస్టు 9 నాటికి రెండు సంవత్సరాలు పూర్తయినది. కానీ వారి సర్వీసు క్రమబద్ధీకరణపై స్పష్టత లేదు. ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్ల సర్వీసు ను క్రమబద్ధీకరించాలని టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ప్రతినిధులు సీసీఎల్ఏ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. అలాగే జిల్లాల కలెక్టర్లు కూడా సీసీఎల్ఏ కమిషనర్‌ను కోరారు. వీటిపై స్పందించిన సీసీఎల్ఏ కమిషనర్ జూనియర్ అసిస్టెంట్ల క్రమబద్ధీకరణపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బదిలీ ద్వారా నియామకం అయిన జూనియర్ అసిస్టెంట్లు కేడర్ కు తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 రూల్ నెం.16 (C) (ii) వర్తిస్తుందని తెలియజేశారు. బదిలీ ద్వారా నియామకం కాబడిన ఉద్యోగులకు ఒక సంవత్సరం ప్రొబేషన్‌లో ఉంటుందని కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాలలో స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి, డీసీఏ జనరల్ సెక్రటరీ కెతావత్ రామకృష్ణ, టీజీటీఏ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ అధ్యక్ష, కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.బిక్షం సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్‌కుమార్‌కు, సీసీఎల్ఏ సెక్రటరీ మంద మకరందుకు, సీసీఎల్ఏ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పూరణ్ కుమార్ ఐపీఎస్ ఆత్మహత్య విచారకరం

- బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉన్నతాధికారుల కుల వివక్ష, మానసిక వేధింపులను భరించలేక హైదరాబాద్ నగరానికి చెందిన పురణ్ కుమార్ ఐపీఎస్ చండీగఢ్‌లో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడడం విచారకరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హర్యానా డిజిపి శత్రుజిత్ కపూర్ సహా ఎనిమిది మంది సీనియర్ అధికారుల కుల ఆధారిత వివక్ష, బహిరంగ అవమానాలు, మానసిక వేధింపులు, దౌర్జన్యాలను భరించలేక తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు పూరణ్ కుమార్ ఐపీఎస్ తన సూసైడ్ నోట్లో స్పష్టంగా పేర్కొన్నారు. సూసైడ్ నోట్ ఆధారంగా బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని పూరణ్ కుమార్ భార్య అమ్నీత్ ఐఏఎస్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు సైతం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. సూసైడ్ నోట్ ను పరిగణలోకి తీసుకొని బాధ్యులైన ఉన్నతాధికారు లందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో కోరారు. స్వాతంత్రం సాధించి 78 సంవత్సరాలు గడిచిన దేశంలో అతున్నత సర్వీసులు అయిన ఐపీఎస్ లో ఇంకా కుల వివక్ష, ఆత్మహత్య వంటి సంఘటనలు చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని డిప్యూటీ సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై కుల వివక్ష, అణిచివేతలు, అక్రమ నిర్బంధం, ఆత్మహత్యలు వంటి సంఘటనలను బిజెపి ప్రభుత్వము ప్రోత్సహిస్తుంది ఈ తరహా సంఘటనలు బిజెపి ప్రభుత్వ హయాంలోనే పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయని జాతీయ క్రైమ్ బ్యూరో రికార్డులు సైతం స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. హర్యానాలో ఉన్నది సైతం బిజెపి ప్రభుత్వమే వెంటనే స్పందించి ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు డిమాండ్ చేశారు.

# పూరన్ ఆత్మహత్యలో దర్యాప్తు ముమ్మరం

**చండీఘుడ్, అక్టోబర్11 (జనంసాక్షి) :** హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఐపిఎస్ అధికారి ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాపై అధికారులు వేటు వేశారు. పూరన్ ఆత్మహత్యకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో హరియాణా పోలీస్ డైరెక్టర్ శత్రుజీత్ సింగ్ కపూర్‌తో పాటు రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్ణియాల పేర్లను చేర్చాలంటూ ఆయన భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఎస్పీని పదవి నుంచి తొలగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అమ్నీత్ కుమార్‌కు లేఖ రాశారు. ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తనను షాక్‌కు గురిచేసిందని.. ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటానికి కోట్లాది మంది భారతీయులు అండగా ఉన్నారంటూ ఆమె రాసుకొచ్చారు. 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మంగళవారం చండీగఢ్‌లోని తన నివాసంలో ఆయన రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీస్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు ఈ కేసులో నిందితులుగా ఉండటంతో తాను ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అమ్నీత్ కుమార్ ఆరోపించారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేయగా.. అది అసంతృప్తిగా ఉందని, నిందితులందరి పేర్లు చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆ.. ఆటో డ్రైవర్ కోటీశ్వరుడు!

- సోషల్ మీడియా పోస్ట్‌తో షాక్



**బెంగుళూరు, అక్టోబర్ 11 (జనంసాక్షి) :** సాధారణ ఆటో డ్రైవర్ కోట్లకు పడగలెత్తిన విషయం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆటోలో ప్రయాణి స్తున్న ఓ ప్యాసింజర్‌కు వినూత్న అనుభవం ఎదురైంది. కార్పొరేట్ మేనేజర్ కంటే ఎక్కువగా ఆటో డ్రైవర్ డబ్బులు సంపాది స్తున్నాడని తెలిసి ఒక్కసారిగా అవాక్కయ్యాడు. కర్ణాటక రాజధాని బెంగుళూరుకు చెందిన ఆకాష్ ఆనందానీ అనే వ్యక్తి ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పోస్ట్ చూసి షాక్ తింటున్న యూజర్లు షేర్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఆఫీస్ పనికోసం వెళ్తున్న ఆకాష్ ఆనందానీ, ఆటోలో బయల్దేరాడు. ఆటోవాలా పక్కన కూర్చొని ఆటో నడుపుతుండగా అతని చేతికున్న యాపిల్ వాచ్, ఎయిర్ పోడ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యాడు. ఆటో డ్రైవర్‌కు యాపిల్ వాచ్ ఏంటని.. పూర్తి విషయాలు తెలుసుకుందామని అతనిని అడిగాడు. ఆటోడ్రైవర్ సమాధానాలు విని ఆ ప్యాసింజర్ ఒక్కసారిగా అవాక్కయ్యాడు. తనకు రూ.4-5 కోట్ల విలువచేసే రెండు ఇళ్లు ఉన్నాయని, వాటిని అద్దెకు ఇస్తే నెలకు రూ.2-3 లక్షల ఆదాయం వస్తుందని ఆటోవాలా చెప్పుకొచ్చాడు. అంతేకాదు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కంపెనీలో భారీ పెట్టుబడి సైతం పెట్టినట్లు చెప్పాడు. వారం మొత్తం తాను ఆటో నడపనని.. కేవలం వారాంతంలో మాత్రమే తాను ఆటో నడుపుతానని చెప్పుకొచ్చారు. ఆటో డ్రైవర్ చెప్పిన విషయాలకు నివ్వెరపోయిన ఆ ప్యాసింజర్.. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్ అయింది.

# రిజర్వేషన్ల విషయంలో రాజీ పడబోం

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ (జనంసాక్షి) :** రిజర్వేషన్ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బనకచర్ల, బీసీ రిజర్వేషన్లు, బీజేపీ – బిఆర్ఎస్ ద్వంద్వ వైఖరిపై తీవ్రంగా స్పందించారు. బనక చర్ల విషయంలో మంత్రి హరీష్ రావు మైల కడుక్కునే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బనక చర్ల జీవోలు వెలువడ్డాయని తెలిపారు. రాయలసీమను రత్నాల సీమను చేస్తానన్నది కేసీఆర్ కాదా? జీవోలపై ఆంధ్రా హక్కులను కాపాడతానన్నది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. జగన్‌తో కేసీఆర్ చెట్టాపట్టాలు వేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారని, ప్రజల హక్కుల విషయంలో మాత్రం మౌనం వహించారని ప్రశ్నించారు. బనకచర్ల విషయంలో ఒక చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని, బనకచర్లపై మంత్రులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో వివరించే ప్రయత్నం చేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను కట్టుబడి అమలు చేస్తామని, హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్ళి అప్పీల్ చేసే యోచనలో ఉన్నామని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయి బీజేపీ అని తెలిపారు. కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. బీజేపీ – బిఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని తెలిపారు. మూడు చట్టాలు, ఒక ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, బీసీల నోటి కాడ ముద్దను లాగే ప్రయత్నం బీజేపీ, బిఆర్ఎస్ చేస్తున్నాయని తెలిపారు. ఢిల్లీ బీసీ రిజర్వేషన్ ధర్నాకు బీజేపీ నేతలు ఎందుకు మొఖం చాటేశారని ప్రశ్నించారు. హైదరాబాద్ నుంచి ముంబై వయా నిజామాబాద్ రైల్వే లైన్ తో విషయమై సీఎం చర్చించానని, జిల్లా అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళతామని, డీసీసీ ల నియామకం నిష్పాక్షికంగా జరుగుతుందని తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో వేలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారని, అయితే వారిని ప్రైవేట్ ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రైవేట్ రిక్రూట్మెంట్ ఏజెన్సీలు ఈ పీ ఎఫ్, ఈ ఎస్ ఐ వంటి సౌకర్యాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వకపోవడంతోపాటు దాదాపు 20శాతం వరకు వేతనాల్లో కోత విధిస్తున్నారని, పైగా ఆ వేతనాలు కూడా ప్రతి నెల ఆలస్యం చేస్తున్నారని చిన్నారెడ్డి సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వ పరంగా నూతనంగా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని చిన్నారెడ్డి ఆ లేఖలో వివరించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం 2023 కంపెనీస్ యాక్ట్ 8 ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేషన్ ను ఏర్పాటు చేయనున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని చిన్నారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# రాష్ట్రంలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద నెలకొల్పండి

- కేంద్రానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణకు జాతీయ స్థాయి ఆయుర్వేద ఇనిస్టిట్యూట్‌ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి దేశంలో 10 ఆల్ ఇండియా ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌ను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ఆయుష్, ఆరోగ్యశాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌కి మంత్రి దామోదర్ రాజనర్సింహ లేఖ రాశారు. తెలంగాణ అడవుల్లో అద్భుతమైన ఆయుర్వేద సంపద ఉన్నదని, మెడిసినల్ వాల్యూస్ ఉన్న మూలికలు, మొక్కల జాతులు ఉన్నాయని మంత్రి లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవలే సుమారు 800 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని తెలిపారు. ఆయుష్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో వందల సంవత్సరాలుగా ఆయుష్ వైద్య విధానాలకు మంచి ప్రాచుర్యం ఉన్నదని, ఇక్కడి ప్రజలు ఆయుష్ వైద్య సేవలను కూడా వినియోగించుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటు చేయబోయే ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌లో ఒకటి తెలంగాణకు కేటాయించాలని, అవసరమైన భూమి, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వివరించారు. ఈ మేరకు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రి ప్రతాప్‌రావు జాదవ్‌ను కలిసి లేఖను అందజేశారు.

# అవన్నీ వట్టి పుకార్లే: డీకే శివకుమార్

### కర్ణాటక మంత్రివర్గ విస్తరణపై వస్తున్న వార్తలన్నీ వదంతులేనని స్పష్టీకరణ



**బెంగళూరు (జనంసాక్షి) :** కర్ణాటకలో మంత్రివర్గ విస్తరణ లేదా మార్పులపై గత కొద్ది రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. అవన్నీ నిరాధారమైన వదంతులేనని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనేదీ లేదని ఆయన శనివారం స్పష్టం చేశారు. బెంగళూరులోని లాల్‌బాగ్ బొటానికల్ గార్డెన్‌లో జరిగిన 'బెంగళూరు వాక్' కార్యక్రమంలో ప్రజలతో ముచ్చటించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం కేబినెట్ విస్తరణ జరగడం లేదు. దీనిపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ప్రచురిస్తున్నాయి. ఇలాంటి ప్రతిపాదన ఏదైనా ఉంటే ముఖ్యమంత్రి గానీ, నేను గానీ సూచించాలి. మేమిద్దరం అలాంటిదేమీ చెప్పనప్పుడు, అదంతా తప్పుడు ప్రచారమే అవుతుంది. ఏదైనా ఉంటే అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకుంటుంది" అని శివకుమార్ స్పష్టం చేశారు.

### ఒకవైపు ఖండన.. మరోవైపు సీఎం విందు

డీకే శివకుమార్ మంత్రివర్గ విస్తరణ వార్తలను ఖండిస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అక్టోబర్ 13న కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా విందు సమావేశం ఏర్పాటు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. బీహార్ ఎన్నికల తర్వాత కేబినెట్ పునర్వ్యవస్థీకరణ ఉంటుందని సీఎం సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. దీనికి తోడు, వాల్మీకి జయంతి వేడుకల్లో మాట్లాడిన సిద్ధరామయ్య, తదుపరి పునర్వ్యవస్థీకరణలో వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నేతకు తప్పకుండా మంత్రి పదవి ఇస్తామని హామీ ఇవ్వడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరుస్తోంది. అయితే, రాబోయే మున్సిపల్, జిల్లా, తాలూకా పంచాయతీ ఎన్నికలపై చర్చించేందుకే సీఎం విందు సమావేశం ఏర్పాటు చేశారని శివకుమార్ అంటున్నారు.

# గంజాయి ధ్వంసంతో తండావాసులు దాడి



**సంగారెడ్డి, అక్టోబరు 11 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లాలోని చల్లగిద్దా తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని పోలీసులపై తండా వాసులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. చల్లగిద్దా తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు ఇవాళ ఉదయం తండాకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి చేనులో గంజాయి మొక్కలు కనిపించగా, వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై తండా వాసులు దాడికి దిగారు. రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతటితో ఆగకుండా పోలీసుల సెల్‌ఫోన్లను తండా వాసులు లాక్కున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ పోలీసు బలగాలతో చల్లగిద్దా తండాకు చేరుకున్నారు.

# ఐదేళ్ల తర్వాత చైనాకు నేరుగా విమానాలు

**న్యూఢిల్లీ (జనంసాక్షి) :** భారత్, చైనా మధ్య సుమారు ఐదేళ్ల విరామం తర్వాత విమానయాన సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో ఈ దిశగా మరో కీలక ముందడుగు వేసింది. ఢిల్లీ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌ నగరానికి నవంబర్ 10 నుంచి రోజువారీ డైరెక్ట్ విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు శనివారం ప్రకటించింది. ఇండిగో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ మార్గంలో ఎయిర్‌బస్ ఏ320 విమానాన్ని నడపనున్నారు. ఢిల్లీలో రాత్రి 9:45 గంటలకు బయలుదేరే విమానం, మరుసటి రోజు ఉదయం 4:40 గంటలకు గ్వాంగ్‌జౌ చేరుకుంటుంది. తిరిగి గ్వాంగ్‌జౌలో ఉదయం 5:50 గంటలకు బయలుదేరి, అదే రోజు ఉదయం 10:10 గంటలకు ఢిల్లీకి చేరుకుం టుంది. ఈ సర్వీసులకు సంబంధిం చిన టికెట్ల బుకింగ్ ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ప్రారంభమైనట్లు సంస్థ తెలిపింది. ఇటీవలే కోల్‌కతా నుంచి గ్వాంగ్‌జౌకు కూడా ఇండిగో విమాన సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కొత్త సర్వీసులపై ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా మాట్లాడుతూ, "కోల్‌కతా తర్వాత ఇప్పుడు ఢిల్లీ నుంచి కూడా చైనాకు కనెక్టివిటీని పెంచుతు న్నందుకు సంతోషంగా ఉంది. ఈ సర్వీసుల పునరుద్ధరణ వల్ల ఇరు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక సహకారం మరింత పెరుగు తుంది. వాణిజ్యం, పెట్టుబ డులు, పర్యాటకం, విద్యా రంగాల్లో అవకా శాలు మెరుగు పడతాయని మేము విశ్వసిస్తున్నాం" అని వివరించారు. 2020 నుంచి ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష ప్యాసింజర్ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇటీవలే భారత విదేశాంగ శాఖ ఇరు దేశాల మధ్య విమాన సేవలను పునః ప్రారంభించడానికి అంగీకారం కుదిరిందని ప్రకటించిన నేపథ్యంలో ఇండిగో ఈ నిర్ణయం తీసుకుంది. విమాన సేవలు మళ్లీ ప్రారంభం కావ డం వల్ల ఇరు దేశాల వ్యాపార వర్గాలకు ప్రయాణం సులభతరం అవుతుందని, పర్యాటక రంగం కూడా పుంజుకుం టుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అర్ట్టై ఉపయోగించండి

- వాట్సాప్ లేకుంటే ఏం?
- పిటిషనర్‌కు సుప్రీం సలహా



**న్యూఢిల్లీ, అక్టోబరు11 (జనంసాక్షి) :** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అర్ట్టై పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్ట్టై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10-12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్ట్టై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు. దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్ట్టైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్ట్టై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370